ప్రభాతనవ

SINGIDI | తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

బుధవారం 12 ఆగస్టు 2026 | సంపుటి: 1 సంచిక: 56 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar


## నీట్‌ను రద్దు చేయండి

### తమిళనాడు అసెంబ్లీ తీర్మానం



వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడానికి జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ ప్రవేశ పరీక్షను తొలినుంచీ తమిళనాడు వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో నీట్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.

చెన్నై,ఆగస్ట్11 (సింగిడి)

2

## సగర్వంగా హర్ ఘర్ తిరంగా

### ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ పోస్ట్



భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీమంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు.

- న్యూఢిల్లీ (సింగిడి)

2

# ప్రజల పక్షమే పాత్రికేయులు నిలవాలి

## సమాజ మార్పునకు జర్నలిజమే బలమైన ఆయుధం

### 'నినాదం' అక్షర యజ్ఞం అభినందనీయం: మంత్రి శ్రీధర్‌బాబు

### నిజాన్ని నిర్భయంగా రాస్తే గుర్తింపు తప్పదు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

### ఘనంగా నినాదం తెలుగు దినపత్రిక 23వ వార్షికోత్సవ వేడుక





**సమాజ హితాన్ని కోరుతూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తెస్తూ బాధ్యతాయుతంగా పనిచేసే జర్నలిజం ద్వారానే సమాజంలో ఆశించిన మార్పు సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజల పక్షాన నిలుస్తూ 23 ఏళ్లుగా 'నినాదం' తెలుగు దినపత్రిక కొనసాగిస్తున్నది నిజమైన అక్షర యజ్ఞమని ఆయన అభినందించారు.**

**హైదరాబాద్ బ్యూరో – సింగిడి**




హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన 'నినాదం 23వ వార్షికోత్సవ వేడుక'కు శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రత్యేక అతిథిగా, ప్రజాగాయని విమలక్క ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలోని అన్ని రంగాల్లోనూ ప్రజాహితం కోరే దృక్పథం తగ్గిపోతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో సమాజాన్ని సరైన దిశలో నడిపించడంలో జర్నలిజం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడమే జర్నలిస్టుల ప్రధాన బాధ్యతగా ఉండాలని సూచించారు.

23 ఏళ్లుగా ఒక ప్రింట్ పత్రికను నిరంతరాయంగా కొనసాగించడం సాధారణ విషయం కాదని, దీని వెనుక ఎంతో శ్రమ, నిబద్ధత ఉన్నాయని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. గ్రామస్థాయి వరకు 'నినాదం' కనిపించడం ఆ పత్రికకు ఉన్న నిలకడ, ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్, సీఈవో పూసల మోహన్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**ఏఐని అందిపుచ్చుకోవాలి**

సోషల్ మీడియాతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సమాజంపై వేగంగా ప్రభావం చూపుతున్నాయని శ్రీధర్‌బాబు అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు కూడా తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. 'నినాదం' జర్నలిస్టులు ఏఐ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అవసరమైతే వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసేందుకు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు.

బ్లాక్ అండ్ వైట్ దినపత్రికగా నాడు తానే ప్రారంభించిన 'నినాదం' 23వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

**నిజానికి గుర్తింపు తప్పదు: అడ్లూరి**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ..మిగతా 2లో



2

## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

### పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి

### మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్–2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ – చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ పక్రియ ప్రారంభించాలని సూచించారు. **హైదరాబాద్,ఆగస్ట్11 (సింగిడి)**

## ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

యంగ్ ఇండియా స్కూల్స్ లక్ష్యం ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ వెల్లడి

2

## గ్లోబల్ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు

### అంతర్జాతీయ దృష్టి ఆకర్శించేలా సమ్మిట్

### అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

2

హైదరాబాద్,ఆగస్ట్11 (సింగిడి): తెలంగాణలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించేలా డిసెంబర్‌లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

## జెనోమ్ వ్యాలీలో యామ్జెన్ పరిశోధన కేంద్రం

### మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఎంఓయూ



గ్లోబల్ దిగ్గజ బయోటెక్నాలజీ సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది.

హైదరాబాద్, ఆగస్ట్ 11 (సింగిడి)

2

## 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

### ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

2

రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు

1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్దిదారుడికి నెలకు 6 కిలోల సన్నబియ్యం

2025 జనవరి 26 నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు

ఏర్పాట్లలో ఎక్కడా లోటు ఉండొద్దు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




## పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

### లోక్ సభలో విపక్ష ఎంపిల ఆందోళన


సభను వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా.. పార్లమెంట్ ఆవరణలో అధికార, విపక్ష ఎంపిల పరస్పర నినాదాలు




2

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి దశలో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. లోకసేభలో మంగళవారం మళ్లీ గందరగోళం చెలరేగింది. చర్చలో పాల్గొనాలని, సభను సజావుగా నడిపేలా సహకరించాలని విపక్ష సభ్యులకు పదేపదే స్పీకర్ ఓం బిర్లా విన్నవించారు. అయితే విపక్ష సభ్యులు పోడియంలోకి దూసుకుని వచ్చి తమ ఆందోళనలను కొనసాగించారు.

న్యూఢిల్లీ, ఆగస్ట్11 (సింగిడి)



2

## కేరళ ఇక నుంచి కేరళంగా మార్పు

### లోక్ సభలో మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం

## జనగణమన తరహాలో వందేమాతరం

### చట్టపరమైన రక్షణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందేమాతరం'కు కూడా ఇకపై చట్టపరమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. 1971 నాటి బిల్లులోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందేమాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు.

- న్యూఢిల్లీ,ఆగస్ట్11 (సింగిడి)

2

## రేవంత్ షెల్ కంపెనీల బాగోతం

### త్వరలోనే బండారం బయటపెడతాం

### సిఎం సోదరులంతా పెద్దపెద్ద కంపెనీ ఓనర్లు: కెటిఆర్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానులవుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు. సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక కంపెనీ ఛైర్మన్ అని లింకడిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు.

హైదరాబాద్, ఆగస్ట్11 (సింగిడి)

2

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు

### 15 శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ

### ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలి

### అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

2



**అమరావతి,ఆగస్ట్11 (సింగిడి):** సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ రాష్ట్రం 15శాతం వృద్ధిరేటు సాధించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించి, ప్రజలపై ధరల భారం పడకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## జార్ఖండ్ పేపర్ లీకులకు జవాబివ్వండి

### ఏం చర్యలు తీసుకున్నారో చెప్పండి

### చర్చకు భయపడుతున్న రాహుల్

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



జార్ఖండ్‌లో పర్వీస్ కమిషన్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీఛార్జి చేశారన్నారు.

విశాఖపట్నం,ఆగస్ట్11 (సింగిడి)

2

## మండలస్థాయి ప్రజావాణి నిర్వహణ

### జీవో విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనుంది.

- హైదరాబాద్,ఆగస్ట్11 (సింగిడి)

2

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
12 ఆగస్టు 2026

# జెనోమ్ వ్యాలీలో యామ్జెన్ పరిశోధన కేంద్రం

**హైదరాబాద్,ఆగస్ట్11 (సింగిడి):**
గ్లోబల్ దిగ్గజ బయోటెక్నాలజి సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది. అంతకు ముందు శ్రీధర్ బాబుతో భేటీ అయిన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. సమావేశానంతరం యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, తెలంగాణా ప్రభుత్వ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జెనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశోధన కేంద్రంలో స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. యామ్జెన్ ఇటీవల 3 వేల మంది ఉద్యోగులతో అతి పెద్ద జిసిసి ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఔషధ రంగ దిగ్గజ కంపెనీలు తెలంగాణా పట్ల అపార విశ్వాసం కనబర్చడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌవరమని ఆయన అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం ఒక ముఖ్యమైన వేదికగా మారడం పట్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు. ఉద్యోగ అవకాశాల్లో ఇక్కడి యువతకు ప్రాధాన్యతనిచ్చి నియామకాలు జరపాలని యామ్జెన్ యాజమాన్యానికి ఆయన సూచించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి చెందిన ఎకో సిస్టమ్ కారణంగా తెలంగాణ ప్రపంచ లైఫ్ సైన్సెస్ సంస్థలకు కీలక గమ్య స్థానంగా ఎదుగుతోందని ఆయన అన్నారు. దాదాపు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, ఇన్ఫ్లమేషన్, శ్వాసకోశ వ్యాధులు, అరుదైన వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు వినూత్న చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. ఎంఓయు కార్యక్రమంలో పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్, యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, ఇడి శ్రీను కొసరాజు, అనుమిత తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ షెల్ కంపెనీల బాగోతం

సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు.మంగళవారంతెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అనుముల కొండల్‌రెడ్డి టెస్రాక్ట సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్రాక్ట కంపెనీలో ఒక్క ఎంప్లాయి కూడా లేరని.. లక్ష రూపాయలతో ఆ కంపెనీ పెట్టడం ఎలా సాధ్యమని నిలదీశారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. రూ.2వేల కోట్ల విలువ చేసే స్థలాన్ని రూ.7 వేల కోట్లకు కేటాయించారని ప్రస్తావించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు. శ్రీధర్‌బాబుకి తన శాఖలో ఏం జరుగుతుందో తెలియదా. లేక సీఎం వత్తిడికి తలొగ్గరా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం సీఎం భార్యకు మూడెకరాలు కేటాయించడంపై కేసు నమోదైందని తెలిపారు. ముడా స్కాంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. అనుముల కొండల రెడ్డి టెస్రాక్ట సంస్థకి చైర్మన్‌గా ఆయనే పేర్కొన్నారు. కొండల్‌రెడ్డికి సంబంధం లేకుంటే యూఎస్ కౌన్సిల్ మీటింగ్‌కి ఎలా వెళ్లారని నిలదీశారు. ఈ భూ కేటాయింపులను వదలబోమని వార్నింగ్ ఇచ్చారు. తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికారిక సమావేశాలకు వెళ్తారని ప్రశ్నించారు. ప్రజలకు పట్టాలు ఏ హోదాలో ఇస్తారని నిలదీశారు. రాష్ట్ర గవర్నర్‌నీ కలిసి ఈ విషయంపై విచారణ జరపాలని కోరతామని అన్నారు. 74 లక్షల ఓట్లు తొలగిస్తారనేది ఆందోళనకరమైన విషయమని చెప్పుకొచ్చారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల తర్వాత పార్టీ నేతలు న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అర్హుల ఓట్లు కోల్పోకుండా చూస్తామని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే జీఆర్ఎంబి మీటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెళ్తుందా లేదా స్పష్టం చేయాలన్నారు. జలసౌదాలో జరిగే జీఆర్ఎంబీ అజెండా మార్చుకుంటే జలసౌధను ముట్టడిస్తామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టకి జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర చెప్పినా బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వరుణ యాగం చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం చేయాల్సిన పని చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

మరోవైపు లోకసేభలో చర్చలు జరుగుతుండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించడంతో స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్థవంతమైన చర్చలు జరపాలని హితవు పలికారు. దీంతో స్పీకర్ తొలుత సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రతిపక్షాల నినాదాల మధ్య సభ నేటికి వాయిదా పడింది. మంగళవారం పార్లమెంట్ ద్వారం వద్ద విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. ఢిల్లీలో విద్యార్థుల నిరసనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోమవారం హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆందోళనపై జరిగే చర్చకు హోం మంత్రి అమిత్ షా సమాధానమిస్తారని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వ సమాధానాన్ని శాంతియుతంగా వినవలసి ఉంటుందని రిజిజు అన్నారు. కాగా, జార్ఖండ్‌లో ఉద్యోగార్థులపై పోలీసుల చర్య, అయోధ్య రామమందిర విరాళాల అపహరణకు నిరసనగా అధికార, విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద ఎన్డీయే, విపక్ష ఎంపీలు పోటాపోటీగా నినాదాలు చేశారు. జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలపై చర్చ నుంచి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పారిపోతున్నారని ఎన్డీయే ఎంపీలు ఆరోపించారు . ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా జవాబుదారీతనం వహించాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. కాగా, విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సభను బుధవారానికి వాయిదా వేశారు. అధికార, విపక్షాల నిరసనలతో పార్లమెంట్ ప్రాంగణంలో కొంతసేపు గందరగోళం నెలకొంది. ఇరువర్గాల పోటాపోటీ నిరసనలతో పార్లమెంట్ ఆవరణలో గందరగోళం నెలకొంది. వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి పార్లమెంట్‌లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. సమావేశాలు తుదిదశకు చేరుకుంటుండటంతో.. అధికార విపక్షాల మధ్య రాజకీయ పంతం మరింత పెరిగింది. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, పోలీసు చర్యపై విపక్షాలు కోరినట్లుగా... హోంమంత్రి అమిత్‌షా సభలో సమాధానం ఇవ్వటానికి సిద్ధమని కేంద్రం సోమవారం ప్రకటించగా... ఊరికే ప్రసంగాలు కాదు... మేం అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మెలిక పెట్టారు.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు

ప్రణాళిక విభాగం సమర్పించిన 2026 జులై ఆర్థిక నివేదికను పరిశీలించిన ఆయన, ప్రతి ప్రభుత్వశాఖ అత్యున్నత లక్ష్యాలను చేరుకునేలా వనరుల సమర్థ నిర్వహణ చేపట్టాలని సూచించారు. నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై జిల్లా, నియోజక వర్గం, మండలాల వారీగా కంటింజెన్సీ ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు. నివేదిక ప్రకారం.. 2025-26 రెండో త్రైమాసికంలో 10.7 శాతం, వాస్తవ వృద్ధిరేటులో 9.9 శాతంతో గత రెండేళ్లుగా జాతీయ సగటు కంటే మెరుగైన ప్రగతిని నమోదు చేసింది. రంగాల వారీగా వ్యవసాయంలో 13.5 శాతం, పారిశ్రామికంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైంది. సాంకేతికత అనుసంధానంతో జీఎస్టీ వసూళ్లు 21శాతం పెరిగి రూ.13,282 కోట్లకు, సాధారణ ఎగుమతులు రూ.16,322 కోట్లకు చేరాయి. వీటితో పాటు ఎస్‌టీపీఐ ఎగుమతులు 32.2శాతం, వాణిజ్య వాహనాల నమోదు 51.6శాతం మేర పెరగ్గా, రూ.2.88 లక్షల కోట్ల మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల గ్రౌండింగ్‌లో 75.4 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడైంది. ఎల్‌నినో సంక్షోభంలోనూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సానుకూల వృద్ధిని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజల పక్షమే పాత్రికేయులు నిలవాలి

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ సమాజంలో మార్పు తీసుకురాగల బలం, ధైర్యం జర్నలిస్టులకు ఉన్నాయని అన్నారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకొచ్చే జర్నలిస్టులకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జర్నలిస్టులు తమ కలానికి మరింత పదును పెట్టాలని పిలుపునిచ్చారు.

**జర్నలిస్టులు కలం వీరులు: విమలక్క**
ప్రజా గాయని విమలక్క మాట్లాడుతూ జర్నలిస్టులను 'కలం వీరులు.. కలం శ్రామికులు'గా అభివర్ణించారు. సమాజంలోని అన్యాయాలను ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా నిలిచే జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. జర్నలిస్టులపై తాను రచించిన పాటలను వేదికపై ఆలపించి కార్యక్రమంలో ఉత్తేజం నింపారు.
సీనియర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఎల్‌వీ రమణ, తెలంగాణ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్స్ యూనియన్ నేత రమణ మాట్లాడుతూ ప్రజాహితం లేని జర్నలిజానికి అర్థం లేదన్నారు. ప్రజల కోసం ఆలోచించకుండా వార్తలను కేవలం వ్యాపార కోణంలో చూసేవారు జర్నలిస్టులు కాలేరని పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజల వైపే నిలవాలని, పాలకుల పక్షాన కాదని స్పష్టం చేశారు. రాజకీయ రంగం తీవ్రంగా కలుషితమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రశ్నించే గొంతుకగా జర్నలిస్టుల బాధ్యత మరింత పెరిగిందన్నారు.






**'నినాదం'లో స్వేచ్ఛే మా బలం**
ఈ సందర్భంగా నినాదం బ్యూరోలు, స్టాఫర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా ప్రజల వైపు నుంచి వార్తలు రాసే స్వేచ్ఛ 'నినాదం'లో ఉందని పేర్కొన్నారు. ఆ స్వేచ్ఛే తాము ఈ పత్రికతో కొనసాగడానికి ప్రధాన కారణమని, జర్నలిస్టులుగా ఉన్నంతకాలం 'నినాదం'తోనే ప్రయాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్, సీఈవో పూసల మోహన్ మాట్లాడుతూ వివిధ పత్రికల్లో జర్నలిస్టులుగా పనిచేసిన సమయంలో తాము ఎదుర్కొన్న కష్టాలు, వివక్షే 'నినాదం' ఆవిర్భావానికి ఒక కారణమని వివరించారు. జర్నలిస్టులు ఎలాంటి వివక్షకు గురికాకుండా, స్వేచ్ఛగా ప్రజల పక్షాన వార్తలు రాయాలన్న లక్ష్యంతోనే 'నినాదం'ను ప్రారంభించినట్లు తెలిపారు. పత్రిక ప్రయాణం కొనసాగినంతకాలం ఆ మూల సిద్ధాంతంలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. ఈ వేడుకలో నినాదం జీఎం రామశర్మ, జీఎం హెచ్‌ఆర్ సునీతారెడ్డి, చీఫ్ బ్యూరో దుస్స శివప్రసాద్, రంగారెడ్డి బ్యూరో మల్లేశం సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బ్యూరోలు, ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు

వ్యాపార రంగంలోని వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్‌లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ఏడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్టానికి వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజరు జాజు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి ప్రపంచస్థాయి విద్య

### యంగ్ ఇండియా స్కూల్స్ లక్ష్యం

### ఎక్స వేదికగా సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్11 (సింగిడి):**
తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నా యని సీఎం వెల్లడించారు. 'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయి' అంటూ ఎక్సలో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.



## మండలస్థాయి ప్రజావాణి నిర్వహణ

ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్-4 ద్వారా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజావాణిపై ఎంపీడీవోలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది. ఆగస్టు 13వ తేదీన ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారికి శిక్షణ ఇవ్వనుంది. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఈ శిక్షణ కార్యక్రమం జరగనుంది. మండల నోడల్ అధికారులైన ఎంపీడీవోలు తప్పనిసరిగా ఈ శిక్షణకు హాజరు కావాలని తెలంగాణ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

## జార్ఖండ్ పేపర్ లీకులకు జవాబివ్వండి

జెఎంఎం, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ ప్రశ్నపత్రం లీక అయినట్లు తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అని చెప్పుకొచ్చారు. జార్ఖండ్‌లో ఎస్ఎస్‌సీ పేపర్ లీక వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్‌కు రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీకపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందుకు రావాలన్నారు. వైసీపీ దిక్కుతోచని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. డీఎస్సీ పూర్తి పారదర్శకంగా జరిగిందని.. ఏం చేయాలో తెలియక వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. క్రీడా కోటాలో ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షుడు అన్నారు. వైసీపీ చేస్తున్న నిరసనలను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసినట్లు, తమ జీవితాలను నాశనం చేయొద్దని ఉద్యోగులు కూడా ఆందోళన చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని.. విశాఖలో అత్యధిక స్థానాల్లో కూటమి ప్రభుత్వం గెలుస్తుందని పీవీఎన్ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు.

## కేరళ ఇకనుంచి కేరళంగా మార్పు

**న్యూఢిల్లీ,ఆగస్ట్11 (సింగిడి):**
కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోకసేభ మంగళవారం ఆమోదం తెలిపింది. విపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే బిల్లును సభలో ప్రవేశపెట్టి మూజువాణి ఓటుతో ఆమోదించారు. రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని కోరుతూ కేరళ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చింది. అయితే, బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ బిల్లుపై ప్రక్రియను కొనసాగించిన సభ.. చివరకు మూజువాణి ఓటుతో ఆమోదించింది. తదుపరి ప్రక్రియలో భాగంగా బిల్లును రాజ్యసభకు పంపనున్నారు. రాష్ట్ర అధికారిక పేరును మలయాళంలో 'కేరళం'గా ఉపయోగిస్తున్న నేపథ్యంలో అదే పేరును రాజ్యాంగపరంగానూ అమలు చేయాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకొచ్చిన సవరణ బిల్లుకు లోకసేభ ఆమోదం లభించింది. కాగా, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీస్ చర్యలకు గాను పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి.

# సగర్వంగా హర్ ఘర్ తిరంగా

దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# నీట్‌ను రద్దుచేయండి

ఆరోగ్యశాఖ మంత్రి కె.అరుణ్‌రాజ్ మంగళవారం ఈ తీర్మానాన్ని తీసుకువచ్చారు. దీనికి ప్రధాన విపక్షాలైన డీఎంకే, ఏఐఏడీఎంకే మద్దతు తెలిపాయి. టీవీకేకు మిత్రపక్షాల నుంచి ఎలాగూ మద్దతు ఉంది. ఒక్క భాజపా మాత్రం సభ నుంచి వాకౌట్ చేసింది. తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా ఆరోగ్య మంత్రి అరుణ్‌రాజ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నీట్‌ను రద్దు చేయాలి. ఈ ప్రవేశ పరీక్షవల్ల విద్యార్థుల దృష్టి కోచింగ్ సెంటర్ల వైపు మళ్లింది. ఫీజులు భారీగా వసూలు చేసే కోచింగ్ సెంటర్లు పెరిగిపోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని, సామాజికంగా-ఆర్థికంగా వెనకబడిన విద్యార్థుల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాష్ట్రాల హక్కులకు ఈ పరీక్ష వ్యతిరేకం అనే విషయాన్ని తమిళనాడులోని ప్రతి ప్రభుత్వం వాదిస్తోన్న విషయాన్ని గుర్తుచేశారు. 12వ తరగతి మార్కుల ఆధారంగా వైద్య కోర్సుల్లో ప్రవేశం ఉండాలని విజయ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. గతంలో డీఎంకే ఇదే ప్రతిపాదన చేసిన సంగతి తెలిసిందే. నీట్ పేపర్ లీక అంశాన్ని కూడా తమిళనాడు ప్రభుత్వం తీర్మానంలో ప్రస్తావించింది. విద్యార్థుల ఆత్మహత్యలకు ఈ పరీక్ష ఒత్తిడి కారణమని పేర్కొంది. నీట్ రద్దుతోనే వాటికి ముగింపు వస్తుందని అభిప్రాయపడింది.

### జనగణమన తరహాలో

# వందేమాతరం

### చట్టపరమైన రక్షణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**న్యూఢిల్లీ,ఆగస్ట్11 (సింగిడి):**
భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందేమాతరం'కు కూడా ఇకపై చట్టపరమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. 1971 నాటి బిల్లులోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందేమాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. జాతీయ గీతాన్ని అడ్డుకోవడం లేదా దాని గౌరవాన్ని భంగపరిచేలా వ్యవహరించడంపై చట్టపరమైన చర్యలకు అవకాశం ఉంటుంది. అయితే అదే స్థాయిలో వందేమాతరానికి ఇప్పటివరకు ప్రత్యేక రక్షణ లేదు. తాజా సవరణ వందేమాతరానికి కూడా చట్ట పరమైన రక్షణ కల్పించింది. చట్టం ప్రకారం 'వందేమాతరం' గానం జరుగుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా ఆ గానం చేస్తున్న సమూహానికి అంతరాయం కలిగించడం శిక్షార్హమైన నేరం. దీనికి మూడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించే సవరణ బిల్లును పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. రాష్ట్రపతి ముర్ము సంతకం చేయడంతో బిల్లు ఇప్పుడు అధికారిక చట్టంగా అమల్లోకి వచ్చింది.

# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

**హైదరాబాద్,ఆగస్ట్11 (సింగిడి):**
తెలంగాణలో ఆహార భద్రతకు ఇక 'స్మార్ట్' రూపం రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 3.43 కోట్ల మంది లబ్దిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తోనూ మాట్లాడి ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు. ప్రస్తుతం 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్దిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్దిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్దిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని చెప్పారు. 2025 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి, వాటి ద్వారా 61,08,544 మంది లబ్దిదారులకు ఆహార భద్రత కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఆగస్టు 2026 నాటికి రాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1.06 కోట్లకు చేరిందన్నారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే నిదర్శనమన్నారు. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేల కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. సంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లబ్దిదారుల తరలింపు, సీటింగ్, భద్రత, కార్డుల పంపిణీతో పాటు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పకడ్బందీగా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన మినిట్-టు-మినిట్ షెడ్యూల్ సిద్ధం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. మాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వాస్తవ లబ్దిదారులను గుర్తించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని చెప్పారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీలో లబ్దిదారుల గుర్తింపును ధ్రువీకరించి, పూర్తి పారదర్శకతతో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపాలని, అవసరమైన వ్యయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. తెలంగాణలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్నాం. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్దిదారుడి చెంతకు తీసుకెళ్లడమే స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం
12-8-2026



# రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు

- పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రి కరెంటు కష్టాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సీరియస్
- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే

**పటాన్చెరు, ఆగస్టు 11(సింగిడి):** పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విద్యుత్ సమస్యలు తలెత్తి రోగులు ఇబ్బందులు పడుతున్న ఘటనపై పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని వసతులను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీనివాస్, వైద్యులు, ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సభ్యులతో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు జనరేటర్ పనిచేయకపోవడం వల్ల రోగులు, వారి సహాయకులు ఎదుర్కొన్న ఇబ్బం దులపై ఆయన అధికారులను ఆరా తీశారు. "ఆసుపత్రిలో విద్యుత్ సమస్య తలెత్తినా, జనరేటర్ పనిచేయకపోయినా ఈ విషయం నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదు?" అంటూ అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో



అత్యవసర వైద్య సేవలు అందించే సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడటం, ప్రత్యామ్నాయంగా ఉండా ల్సిన జనరేటర్ కూడా పనిచేయకపోవడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి మొత్తం విద్యుత్ వైరింగ్‌ను మార్చేందుకు సుమారు రూ. 4 లక్షలు అవసరమవుతాయని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఫోన్ చేసి ఆసుపత్రి వైరింగ్ పనుల కోసం అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభించి, ఆసుపత్రిలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కరోనా మహమ్మారి సమయంలో సీఎస్ఆర్ నిధులతో ఆసుపత్రికి జనరేటర్ ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అత్యవసర సమయాల్లో రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందించేందుకు జనరేటర్‌ను పూర్తిస్థాయిలో అందు బాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా పటా న్చెరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన పనులు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై చర్చించేందుకు త్వరలోనే ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం, నాణ్యమైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, సమస్యలను తన దృష్టికి తీసుకువ స్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## లక్ష మందితో సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి సీఎం బహిరంగ సభ ఏర్పాట్లపై సెక్రటేరియట్‌లో సమీక్ష**



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 11 (సింగిడి):** ఈనెల 15న సంగారెడ్డిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లపై సచివాలయంలోని తన ఛాంబర్‌లో నీటిపారుదల, పౌర సరఫరా శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు. ఈ సందర్భంగా సభకు భారీ జన సమీకరణ, వేదిక ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డికి చేరుకుంటారని, సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డి లో ఉంటారని నేతలు వెల్లడించారు. సీఎం సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని, జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్, జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుండి నియోజకవర్గానికి ఒకరు చొప్పున, మొత్తం పది మంది లబ్ధిదారులకు సీఎం రేవంత్ రెడ్డి సభా వేదికపైనే స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని మంత్రి తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సూచించారు. సుమారు లక్ష మంది జనంతో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## గీతన్నల చైతన్యరాష్ట్ర బస్సుయాత్రను జయప్రదం చేయండి

- కల్లు గీతా కార్మికసంగం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 11(సింగిడి):** కల్లుగీత కార్మికసంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం మంగళవారం ప్రజాసంఘాల భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లికల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లాప్రధానకార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు రెండో తేదీన మహబూబాబాద్ లో ప్రారంభమైన అమరవీరుల యాధిలో గీతన్నల చైతన్య రాష్ట్ర బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు తిరుగుతూ13వ తేదీగురువారము , సంగారెడ్డి జిల్లాకు వస్తుంది. నర్సాపూర్ నుండి ఉదయం ఎనిమిది గంటలకు హత్నూర మండలం దౌల్తాబాద్ కు వచ్చి అక్కడనుండి సంగారెడ్డికి 10 గంటలకుచేరుకుంటుంది . బస్సు యాత్ర సందర్భంగా సంగారెడ్డిలో పాత బస్టాండ్ హనుమాన్ విగ్రహం నుండి భారీ బైక్ ర్యాలీతో బస్సుయాత్రకు స్వాగతం పలికి అక్కడనుండి పాపన్న గౌడ్ విగ్రహం బైక్ ర్యాలీనిర్వహించి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అక్కడనుండి బైపాస్ రోడ్డు పైన ఎక్సైజ్కార్యాలయం పక్కన ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల భవనంలో బహిరంగసభనిర్వహించడం జరుగుతుందని ఇందులో జిల్లాలోని కల్లుగీత కార్మికులు గౌడ సోదరులు వృత్తిశ్రేయోభి లాషులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు, రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కల్లు గీత వృత్తి సంక్షేమం కోసం బడ్జెట్లో 5000 కోట్లుకేటాయిం చాలని, కోరుతూ కల్లుగీత కార్మికులందరూ వన మహోత్సవంలో ఈత తాటి చెట్ల పెంపకాలుచేపట్టాలని గీత కార్మికులను, చైతన్యం చేయడం కోసం జరుగుతుందని వారు తెలిపారు. . ఈ యాత్ర ఈనెల 18 వరకు కొనసాగి హైదరాబాద్ ట్యాంక్ బాండ్ వద్ద ముగుస్తుందని వారు అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశం గౌడ్ యాద గౌడ్. కృష్ణగౌడ్ రామా గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ వెజిటబుల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ మార్కెట్ సమీపంలోని నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ఆషాడ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం షాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు కూన రాఘవేందర్ గౌడ్, కమిటీ సభ్యులు గుమ్మడి వెంకటేష్, షేక్ అజ్జు, రవి, నాని, మరియు జగన్, విజయ్, ప్రభాకర్ రెడ్డి ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- ఇందిరమ్మ ఇళ్ళ మంజురు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే

**వికారాబాద్, ఆగస్టు 11(సింగిడి):** ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో అర్హులకు మంజూరైనా ఇళ్ళ మంజూరీ పత్రాలను మంగళవారం చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య నవాబు పేట మండల కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి భద్రత కల్పించడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. అర్హులకు ఇల్లు మంజూరైన నేపథ్యంలో ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కాలె యాదయ్య లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి వో అనురాధ, ఏ ఎం సీ చైర్మన్ గీతాసింగ్, సీనియర్ నాయకులు చిట్టెపు మల్ రెడ్డి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు బలవంత్ రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

- బిజెపి ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11(సింగిడి):** గత కొన్ని సంవత్సరాలుగా మల్లం పేట గ్రామ ప్రజలు ఎదుర్కొం టున్న రోడ్డు, ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ ప్రజలతో కలిసి బిజెపి నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. గత పదేళ్ళ గా అధికారాన్ని చేతిలో పెట్టుకొని బీఆర్ఎస్, ప్రస్తుత మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రజలను వంచించి మోసం చేస్తూ ప్రజలకు తీరని అన్యాయం చేస్తు ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని బిజెపి నాయకులు పేర్కొన్నారు. మల్లంపేట్ లో గత మూడు నాలుగు సంవత్సరాల నుండి ట్రాఫిక్ విపరీతంగా పెరగడం, దాన్ని 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదన చేయడం దాన్ని మల్లి 30 ఫీట్ల రోడ్డు వేసి అందులో డివైడర్ ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వెంటనే ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు, హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ రోడ్లు ఓపెన్ చేస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని దీనిపై ద్రుష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అప్పటి వరకు ప్రస్తుతం మధ్యలో పెట్టిన డివైడర్ల వలన యు టర్న్ కాజిపల్లి చౌరస్తా నుండి రావాల్సి వస్తుంది. మల్లంపేట్ బస్ స్టాప్ అవతల బాచుపల్లి నుండి వచ్చే వాహనాలు కాజిపల్లి రోడ్డు వైపు దారి మల్లించి బౌరంపేట్, రింగ్ రోడ్డు నుండి వచ్చే వాహనాలు వన్వే చేసి మధ్యలో డివైడర్లు తొలగిస్తే ప్రధాన సమస్య కొంత స్పష్టి చెప్ప వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. 100 ఫీట్ల రోడ్లో ఎవరివైతే ఇండ్లు కోల్పోతున్నారో ఆ ఇంటి యజమానులే గతంలో ఔటర్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయారు స్థానికులైన వారు నాడు రింగ్ రోడ్ లో భూములు పోయి ప్రస్తుతం ఉన్న ఇల్లు కూడా పోయి రోడ్డున పడే పరిస్థితి వస్తుంది . కావున అదే మల్లంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఈ రోడ్లో ఎవరివైతే ఇండ్లు కోల్పోతున్నారు వారికి ఆ ప్రభుత్వ భూములలో స్థలం కేటాయించాలని అధికారులకు అధికార పార్టీకి విజ్ఞప్తి ఆ యొక్క ప్రభుత్వ భూములు కొంతమంది దళారులు చిన్నచిన్న ప్లాట్లు చేసి పేదలకు అమ్ముకొని సొమ్ములు దండుకుంటున్న కబ్జారాయుళ్లు అలాంటి వారి నుండి ఆ భూమిని రక్షించి ఇలాంటి రోడ్డుకు నష్టపోయిన వారికి కేటాయిస్తే ప్రధానమైన ప్రజా సమస్య తీరుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గౌరవం పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పిసరి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎంబర్ ఆంజనేయులు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, ఆర్ నర్సింహా చారి, దళిత మూర్చ నాయకులు ఎస్ నర్సింగ్ రావు, తలారి రాము, డివిజన్ ప్రధాన కార్యదర్శి దమ్మగారి సీతారాంరెడ్డి, లక్ష్మారెడ్డి, గణేష్, యువ మోర్చా నాయకులు సారా నవీన్, కొండ శ్రీకాంత్, సందీప్, కే గణేష్ గౌడ్, బీజేపీ నిర్వహించిన కార్యమానికి మద్దతుగా గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆవుసుల యాదయ్య, ఆవుసుల అంజయ్య, ఎండీ ఉస్మాన్, వడ్ల నర్సింహా తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యపై స్పందించిన బీజేపీ నాయకుడు



**వికారాబాద్, ఆగస్టు 11(సింగిడి):** జిల్లా కేంద్రం ఎల్లమ్మ తోట కాలనీలో మురుగు నీటి సమస్యకు ఉందని తెలిసిన వెంటనే స్థానిక బీజేపీ నాయకుడు వడ్ల నందు స్పంధించి తక్షణమే సమస్య ను పరిష్కారం చేయించడం విశేషం. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లమ్మ తోట కాలనీలో రోడ్డుపై మురుగు నీరు పారుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మంగళవారం సమాచారం అందిన వెంటనే బీజేపీ వికారాబాద్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు స్వయంగా కాలనీని సందర్శించారు. ఈ నేపథ్యంలో అక్కడ పరిస్థితిని పరిశీలించిన అనంతరం వెంటనే సకింగ్ మెషిన్ ఏర్పాటు చేసి డ్రైనేజీని శుభ్రం చేయించి, రోడ్డుపై పారుతున్న మురుగు నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించిన వడ్ల నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లమ్మ తోట కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని వడ్ల నందు పేర్కొన్నారు.

## పరిశోధన ప్రచురణ నైతికతపై గీతం ప్రొఫెసర్ మార్గదర్శనం



**పటాన్చెరు, ఆగస్టు 11(సింగిడి):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సీఎస్ఈ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ కొల్హాపూర్ (మహారాష్ట్ర)లోని డి వై పాటిల్ వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం పరిశోధన ప్రచురణ నైతికత అనే అంశం నిర్వహించిన ఒకరోజు అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్.డీ.పీ)లో ముఖ్య వక్తగా పాల్గొని, ఉపన్యసించారు. న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్టీఈ) సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె సదస్యులకు మార్గదర్శనం చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. నైతిక పరిశోధన, విద్వత్ ప్రచురణల ప్రాముఖ్యతపై డాక్టర్ పర్వేకర్ దృష్టి సారించినట్టు తెలిపారు. పరిశోధన సమగ్రత, ప్రచురణ నైతికత, సాహిత్య చోరీ నివారణ, పీర్ రివ్యూ, బాధ్యతాయుతమైన పరిశోధన ప్రవర్తన, నాణ్యమైన పరిశోధనను ప్రచురించడానికి ఉత్తమ పద్ధతులు వంటి కీలక అంశాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించినట్టు పేర్కొన్నారు. అధ్యాపక సభ్యులు, పరిశోధనా పండితులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, విద్యా పరిశోధనలో ఉన్నత నైతిక ప్రమాణాలను పాటించడంపై వారు వక్తతో చురుకుగా సంభాషించినట్టు తెలిపారు. ఈ ముఖాముఖి కార్యక్రమం, శాస్త్రీయ ప్రచురణలలో సమగ్రత, పారదర్శకత, జవాబుదారీతనం ప్రాముఖ్యతను నొక్కిచెప్పిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంగ్రామ్ పాటిల్, నిర్వాహక కమిటీతో పాటు అందులో పాల్గొన్న వారందరికీ డాక్టర్ పర్వేకర్ ధన్యవాదాలు తెలియజేసిందన్నారు. ఇటువంటి ఎఫ్.డీ.పీ.లు నైతిక పరిశోధన పద్ధతులను బలోపేతం చేస్తాయని, జ్ఞాన వినిమయాన్ని ప్రోత్సహిస్తాయని, సహకార అభ్యాసం ద్వారా విద్యా నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని ఆమె అభిప్రాయపడినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఉపసర్పంచ్ల ఫోరం నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీగా ఉప్పుతల్ల మహేష్



**మిర్యాలగూడ, ఆగస్టు 11 (సింగిడి ):** ఉపసర్పంచ్ల ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షుడు గాదె రాజశేఖర్ రెడ్డి గారి ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షులు గౌరవ బొట్ల కార్తీక్ మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామం ఉపసర్పంచ్ ఉప్పుతల్ల మహేష్ ను ఏకగ్రీవంగా నల్లగొండ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగింది.

## బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

**ఆగస్టు మొదటి వారం నుంచే కాలువల ద్వారా రైతులకు సాగునీరు**

**నిరంజన్‌రెడ్డితో రండి.. ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధం**

**రేవల్లి, ఆగస్టు 11 (సింగిడి):** బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు సూచించారు. వాకిటి శ్రీధర్ ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వాస్తవాలు లేని ఆరోపణలు చేశారని విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించిన తర్వాత ఏమి మాట్లాడాలో తెలియక తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురించి మాట్లాడే ముందు గతంలో బీఆర్ఎస్ నాయకులు నిరంజన్‌రెడ్డి, హరీశ్‌రావు సభాముఖంగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే ఆ వీడియోలను కూడా ప్రజల ముందుకు తీసుకువస్తామని తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయానికి నీరు వచ్చిందని, ఆ నీరు సముద్రంలో కలిసిపోకుండా ప్రభుత్వం జూలై 25వ తేదీ నుంచే కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని నింపిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం ఆగస్టు మొదటి వారం నుంచి కాలువల ద్వారా రైతులకు సాగునీటి విడుదల ప్రారంభించిందన్నారు. ఈ వాస్తవాలు తెలిసినా 'మా వల్లే నీళ్లు వచ్చాయి' అంటూ తప్పుడు ప్రచారం చేయడం రాజకీయ అవకాశవాదమని విమర్శించారు. వనపర్తి జిల్లా రైతులు చైతన్యవంతులని, ఎవరు పనిచేశారో.. ఎవరు కేవలం ప్రచారం చేసుకుంటున్నారో వారికి బాగా తెలుసన్నారు. ఎమ్మెల్యేపైనా, ప్రభుత్వంపైనా నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నిజంగా ధైర్యం ఉంటే బీఆర్ఎస్ నాయకుడు నిరంజన్‌రెడ్డితో రావాలని, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కూడా వస్తారని, ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. నిజం ఎవరి వైపు ఉందో ప్రజలే తీర్పు చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పందెం సుఖేందర్‌రెడ్డి, ఏదుల సర్పంచ్ పరశురాం యాదవ్, చిర్కపల్లి సర్పంచ్ రవి, గోపాల్‌పేట్ మార్కెట్ యార్డు డైరెక్టర్ సురేందర్, ఏదుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జమి మల్లేష్ యాదవ్, ఎన్ఎస్‌యూఐ గోపాల్‌పేట్ మండల అధ్యక్షుడు జానకిరామ్ యాదవ్, పేదల గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కరరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామచందర్, శేఖర్‌రావు, వార్డు సభ్యుడు రాముడు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు శేఖర్‌రావు, నిరంజన్‌రావు, ప్రకాష్, చిర్కపల్లి అజయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం 12-8-2026

# ఎడిటోరియల్


## ఎవరి కోసం వీరి ఆందోళనలు?

పార్లమెంట్ సమావేశాలు ఆందోళనలో కొనసాగడం లేదు. విపక్షాలు వెల్‌లోకి దూసుకుని రావడం.. ప్లకార్డులు ప్రదర్శించడం.. వాయిదా పడడం షరామామూలుగా మారింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ ఆందోళనలతో ప్రజలను అవమానపరుస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించకుండా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్న చందంగా అమిత్ షా క్షమాపణలు చెప్పలని అనడమో లేదా, ప్రధాని క్షమాపణలు చెప్పాల్సిందేనన్న డిమాండ్‌తో ఆందోళన చేస్తున్నారు. మంగళవారం కూడా లోక్‌సభ ప్రారంభం కాగానే ఇదే తరహా డ్రామా నడిచింది. పార్లమెంట్‌కు ఎన్నికైనవారు తాము ప్రజలకు జవాబుదారీ అన్నది మరిచి పోతున్నారు. నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా విద్యార్థులు గత నెలలో చేపట్టిన చలో పార్లమెంటు ర్యాలీపై పోలీసుల బలప్రయోగంతో ఢిల్లీ రణరంగమైన ఉదంతాన్ని ఆసారా చేసుకుని అదేపనిగా పార్లమెంటులో గందరగోళం చేస్తున్నారు. సభ వాయిదా పడగానే బయటకు వచ్చి ఆందోళన చేస్తున్నారు. తాజాగా మంగళవారం అధికార ఎన్‌డిఎ ఎంపిలు కూడా విపక్షాల తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. వారు కూడా విపక్షాల తీరుపై ప్లకార్డులు ప్రదర్శించారు. ఇలా పోటాపోటీగా సభలో చర్చలు సాగాలి. కానీ సభను స్తంభింపచేయడమే పనిగా పెట్టుకుంటే ప్రజలు ఏం కావాలి. జార్ఖండ్‌లో కూడా ఢిల్లీ జంతర్‌మంతర్ ఘటననే రిపీట్ అయ్యింది. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. జంతర్‌మంతర్ ఘటన మరువకముందే.. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో సోమవారం అలాంటి పరిణామం చోటుచేసుకుంది. ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలను నిరసిస్తూ అసెంబ్లీని ముట్టడించేందుకు ఝార్ఖండ్ విద్యార్థులు, ఉద్యోగార్థులు చేపట్టిన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వారిని నిలువరించేందుకు పోలీసులు జల ఫిరంగులను ప్రయోగించారు. లాఠీఛార్జి కూడా చేశారు. దీంతో అనేక మంది గాయపడ్డారు. వారిలో పలువురు విద్యార్థినులూ ఉన్నారు. కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న ఝార్ఖండ్ ముక్తిమోర్చా (జేఎంఎం) నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాల్లో అక్రమాలపై విద్యార్థులు, ఉద్యోగార్థులు 17 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. కానీ వారిని ఏనాడు రాహుల్, ప్రియాంకలు వెళ్లి పరామర్శించలేదు. ఇండియా కూటమి నేతలు ఎవ్వరూ జార్ఖండ్ గురించి మాట్లాడం లేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ రాంచీలో అసెంబ్లీని ముట్టడించేందుకు వారు సోమవారం వేలాదిగా తరలివచ్చారు. పటిష్ఠ భద్రతా ఏర్పాట్లను దాటుకుంటూ.. శాసనసభకు దాదాపు 200 మీటర్ల దూరం వరకు దూసుకొచ్చారు. వారిని నియంత్రించేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలు, జలఫిరంగులు ప్రయోగించారు. లాఠీఛార్జి చేశారు. ఉద్యోగ పరీక్షల్లో అవకతవకలకు వ్యతిరేకంగా 9 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జేఎల్‌కేఎం నేత దేవేంద్రనాథ్ మహతో.. అంబులెన్సులో ఉండి అసెంబ్లీ ముట్టడి ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన ఝార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ చిత్రపటాన్ని చేతిలో పట్టుకొని కనిపించారు. తమ గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంతో ప్రస్తుతం చర్చలు జరపబోమని మహతో స్పష్టం చేశారు. ర్యాలీ అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆసుపత్రిలో చేర్పించారు. ఉద్రిక్తతల కారణంగా అసెంబ్లీ మధ్యాహ్నామే వాయిదా పడింది. నిజంగానే సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో హేమంత్ సోరెన్ ప్రకటన చేయాలి. ప్రకటన చేసేలా ఇండియా కూటమి నేతలు రాయబారం నడపాలి. ఢిల్లీ జంతర్‌మంతర్ ఎలాగో ఇక్కడా అలాగే పోలీసులు వ్యవహరించారు. శాంతిభద్రతలు మాకేంటని వారు మిన్నకుంటే అసెంబ్లీ వైపు ఆందోళనకారులు దూసుకుని వచ్చేవారు. లాఠీఛార్జ్ చేయవద్దని లేదా చేయాలని పోలీసులకు ఎవ్వరూ చెప్పరు. తమ విధులను నిర్వహించే పోలీసులను తప్పు పట్టడానికి లేదు. ఇకపోతే ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలకు సంబంధించి.. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ) మాజీ ఛైర్‌పర్సన్ ఎల్ ఖియాంగ్తేను రాష్ట్ర సీఐడీ సోమవారం అరెస్టు చేసింది. ఈయన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. జేపీఎస్సీ ఛైర్‌పర్సన్‌గా నిరుడు ఫిబ్రవరిలో నియమితులయ్యారు. గత నెల 22న ఆ పదవికి రాజీనామా చేశారు. జేపీఎస్సీలోని మొత్తం ముగ్గురు సభ్యులూ అజీతా భట్టాచార్య, ఎనీమా హన్సదా, జమాల్ అహ్మద్ తమ పదవులకు ఆదివారమే రాజీనామా చేశారు. ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేఎస్‌ఎస్‌సీ) సీజీఎల్ పరీక్షలో అవకతవకలకు సంబంధించి సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా రంగంలోకి దిగింది. ఈ వ్యవహారంలో నగదు అక్రమ చలామణి చట్టం (పీఎంఎల్‌ఏ) కింద దర్యాప్తు ప్రారంభించింది. ఉద్యోగ పరీక్షల్లో అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే డిమాండ్‌తో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ నివాసం ఎదుట భాజపా నేతలు సోమవారం ధర్నా చేశారు. ఢిల్లీలో ఆందోళనలను సమర్థించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ... ఝార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనను ఎందుకు పట్టించుకోవటం లేదని భాజపా నిలదీసింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగానికి నిరసనగా మంగళవారం రాష్ట్ర బంద్ పాటించాలని పిలుపునిచ్చింది. మొత్తానికి ఢిల్లీ, రాంచీ ఆందోళనలను పట్టించుకోవాలి. యువత జీవితాలను దెబ్బతీస్తున్న లీక్ వీరులను ఉరితీయాలి. గల్ఫ్ దేశాల్లో ఉన్న ఉరితీత శిక్షలు మనదగ్గరా అమలు చేస్తే తప్ప వ్యవస్థ చక్కబడదు. ఇదంతా ఒక ఎత్తయితే సమస్యలను చర్చించాల్సిన పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి సభను నడవకుండా చేయడం ద్వారా విపక్షాలు ప్రజలను అవమానిస్తున్నాయి. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

## విశేష ఫల దాయిని

# చుక్కల అమావాస్య

ఆషాఢమాసంలోని చివరి రోజైన చుక్కల అమావాస్య రోజున పితృదేవతలను తల్చుకున్నా, గౌరీవ్రతం చేసినా, దీపపూజ నిర్వహించినా గొప్ప ఫలితం దక్కుతుందని నమ్మకం. హిందూ పంచాంగంలో జనవరిలో వచ్చే మకర సంక్రాంతికి ఎంత ప్రాముఖ్యత ఉందో, జులై మాసంలో వచ్చే కర్కాటక సంక్రాంతికి కూడా అంతే ప్రాధాన్యత ఉంది. మకర సంక్రాంతి సమయంలో ఉత్తరాయణం మొదలైతే, కర్కాటక సంక్రాంతికి దక్షిణాయనం మొదలవుతుంది. దక్షిణాయన కాలంలో పితృదేవతలు మనకు సమీపంలోనే ఉంటారని చెబుతారు. అందుకనే దక్షిణాయంలో వచ్చే తొలి అమావాస్య రోజున వారికి ఆహ్వానం పలుకుతూ



తర్పణాలను విడిస్తే మంచిదని సూచిస్తారు. అదే చుక్కల అమావాస్య. ఇక ఆషాఢ మాసంలో చేసే జప తపాలకు, దాన ధర్మాలకు విశేషమైన ఫలితం లభిస్తుందని పెద్దల మాట. కాబట్టి ఈ రోజున పెద్దలని తల్చుకుంటూ పితృ కర్మలు నిర్వహించినా, వారి పేరున దాన ధర్మాలు చేసినా పెద్దల ఆత్మ శాంతిస్తుందని విశ్వాసం. ఆషాఢ అమావాస్య రోజున గౌరీ పూజ చేయడం కూడా మంచిది. ఆషాఢ అమావాస్య మర్నాటి నుంచి శ్రావణ మాసం మొదలవుతుంది. శ్రావణ మాసం అంటే పెళ్లి ముహూర్తాలు మొదలయ్యే కాలం. కాబట్టి ఈ శ్రావణంలో అయినా మంచి పెళ్లి సంబంధం కుదరాలని కోరుకుంటూ, మాసానికి ముందు రోజున కన్నెపిల్లలు గౌరీదేవిని పూజిస్తారు. ఇందుకోసం పసుపు ముద్దని గౌరీదేవిగా భావించి, ఆమెను కొలుచు కుంటారు. బియ్యపు పిండితో చేసిన కుడుములను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ రోజు గౌరీపూజ చేసుకుని ఆమె రక్షను ధరించిన అవివాహితులకు త్వరలోనే వివాహం జరుగుతుందని నమ్ముతారు.

ఈ అమావాస్య రోజున అవివాహితలే కాదు... కొత్త కోడళ్లు, వివాహితులు కూడా 'చుక్కల అమావాస్య' పేరుతో ఒక నోముని నోచుకుంటారు. ఇందుకోసం గౌరీపూజని చేసి, సందెవేళ వరకు నిష్టగా ఉపవాసాన్ని ఆచరిస్తారు. అమ్మవారి ముందు నిర్ణీత చుక్కలు పెట్టి వాటి మీద దారపు పోగులను ఉంచుతారు. ఆ దారపు పోగులను ఒక దండగా అల్లి మరునాడు ధరిస్తారు. స్తోమత ఉన్నవారు నోము సందర్భంగా బంగారపు చుక్కలను కూడా దానం చేసేవారట.

అషాఢమాసంతో సూర్యుడు దక్షిణాయనానికి మరలుతాడు. రాత్రివేళలు పెరుగుతాయి, చలి మొదలవుతుంది. చలి, చీకటి అనేవి అజ్ఞానానికి, బద్ధకానికీ, అనారోగ్యానికీ చిహ్నాలు. వాటిని పారద్రోలి వెలుగుని, వేడిని ఇచ్చేవి దీపాలు. అందుకు సూచనగా దీపపూజని చేస్తారు. లక్ష్మీప్రదమైన శ్రావణమాస ప్రారంభానికి ముందు వచ్చే అమావాస్య కనుక ఈ రోజు అధికసంఖ్యలో దీపాలను పెట్టి లక్ష్మీదేవిని పూజించడం మంగళ ప్రదమని ధర్మశాస్త్ర వచనం. ఇలా దీప ప్రజ్వలనము చేయడం వలన పితృదేవతలు సంతోషించి వారి ఆశీస్సులు మనకు అందిస్తారని విశ్వాసం. ఆషాడ అమావాస్యను మహారాష్ట్రలో 'గటారి అమావాస్య' అని కూడా అంటారు. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి భారతదేశ ఉత్తర పరిస్థితులలో హరియాలీ అమావాస్య ఆనందం చాలా గొప్పది. ఇది వివిధ ప్రాంతాలలో ప్రసిద్ధి చెందింది, ఆషాఢ అమావాస్యను కర్ణాటకలో 'భీమన అమావాస్య', ఆంధ్ర ప్రదేశ్‌లో 'చుక్కల అమావాస్య', ఒరిస్సాలో 'చిటలగి అమావాస్య', గుజరాత్ రాష్ట్రంలో 'హరియాలి అమావాస్య'గా కూడా జరుపుకుంటారు. వివాహిత మహిళలు సంతోషకరమైన వైవాహిక జీవితం కోసం గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. మంచి జీవిత భాగస్వాముల కోసం కొన్ని చోట్ల అవివాహిత మహిళల వ్రతాచరణ ఉంది.

దక్షిణాయనం ఖగోళానికి సంబంధించిన పండుగ కాబట్టి, ఆకాశంలో చుక్కలను సూచిస్తూ ఈ నోము మొదలై ఉండవచ్చని భావిస్తారు. తమ మాంగళ్యం కల'కాలం' ఉండాలన్నదే ముత్తయిదువుల కోరిక.

-రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494

## చేతిరాత మన గీతను

# మార్చగలదు తెలుసా !

కుదురుగా, అందంగా చేతిరాత రాయడం ఓ అద్భుత కళ. విలక్షణమైన చేతిరాత ఒక కళాత్మక వ్యక్తీకరణగా, అందమైన అక్షరాల పొందికను వివరించే విజ్ఞానాన్ని "కాలిగ్రఫీ" లేదా "చేతిరాత కళ" లేదా "అక్షర రూపకల్పన" అని పిలుస్తున్నాం. చేతిరాత ఒక ప్రత్యేక నైపుణ్యం. చేతిరాతతో మెళుకువలను తెలుసుకుంటూ, మెరుగుపరుచుకోవడం నిరంతరంగా కొనసాగే ప్రయత్నం. నేటి డిజిటల్ యుగంలో లుక్ కల్చర్ పెరిగి రైటింగ్ కల్చర్ తగ్గుతోంది. చేతిరాత పట్ల అవగాహన పెంచడానికి కార్యశాలలు, ఆన్‌లైన్ కార్యక్రమాలు, కొత్త రాత శైలజలను నేర్చుకోవడం, అందమైన రాత కోసం సాధన చేయడం కొనసాగాలి. సాధారణంగా మంచి చేతిరాతతో పునాది పాఠశాల స్థాయిలోనే జరుగుతుంది. కుదురుగా అక్షరాలు రాయడానికి పాఠశాల స్థాయిలో డబుల్ రోల్ నోట్ బుక్స్‌లో రాయడం నేర్పిస్తారు.

**ప్రపంచ కాలిగ్రఫీ దినోత్సవం :**
కాలిగ్రఫీ నైపుణ్యం పట్ల ప్రాధాన్యాన్ని అవగాహన పరచడం, చేతిరాతను మెరుగుపరుచుకోవడం, అందమైన చేతిరాత పట్ల ఆసక్తిని కనబరచడం లాంటి ముఖ్యమైన అంశాలను చర్చించే వేదికగా ప్రతి ఏటా ఆగష్టు 2వ బుధవారం రోజు, అనగా 12 ఆగష్టున "ప్రపంచ కాలిగ్రఫీ దినోత్సవం (వరల్డ్ కాలిగ్రఫీ డే)" పాటించడం ఒక ఆచారంగా వస్తున్నది. 2017లో 'మ్యాన్యుస్క్రు పెన్ కంపెనీ ప్రారంభించిన ప్రపంచ కాలిగ్రఫీ రోజు, ముఖ్యంగా విద్యాలయాల్లో అందమైన చేతిరాత పోటీలను నిర్వహించడం జరుగుతుంది. చేతిరాత ప్రక్రియలో నైపుణ్యాన్ని, సృజనాత్మకతను ప్రశంసించడం ఒక మంచి సాంప్రదాయం. అక్షరాలకు సొగసులు అద్దడం, చూపరులను బుట్టలో వేసుకోవడం, విలక్షణ ఆకర్షణను జోడించడం అందరి వల్ల కాదు. అది ఒక ప్రత్యేక నైపుణ్యం అని గుర్తించాలి.

**కాలిగ్రఫీ ప్రయోజనాలు ఎన్నో.. :**
కాలిగ్రఫీ అంటే కేవలం అందంగా రాయడం మాత్రమే కాదు. దీని వల్ల ఏకాగ్రత, మనసుకు ప్రశాంతత, జ్ఞాపకశక్తి, మెదడు చురుకుదనం, సృజనశీలత, క్రమశిక్షణ పెరగడం జరుగుతుంది. అందమైన లిపి చదివితే తేలికగా అర్థం అవుతుంది. కుదురుగా రాయడం వల్ల మనకు మంచి గుర్తింపు వస్తుంది. చేతిరాతను బట్టి మన వ్యక్తిత్వాన్ని సహితం అంచనా వేస్తారు. అందమైన చేతిరాతతో పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందవచ్చు. మనం సరైన సమాధానం రాసినప్పటికీ చెడు చేతిరాత వల్ల రావలసినన్ని మార్కులు రాకపోవచ్చు. మన చేతిరాత కూడా మన విద్యాభ్యాసంలో కీలక పాత్రను పోషిస్తున్నది. మంచి చేతిరాత ఉన్న విద్యార్థుల పేపర్లను ఉపాధ్యాయుడు ఆసక్తిగా చదివి మంచి మార్కులు లేదా గ్రేడ్స్ వేస్తారు. చేతిరాతను మెరుగుపరచడానికి చిన్నతనంలోనే ప్రత్యేక శిక్షణను ఇప్పించాలి. అక్షరాలు సరైన పరిమాణంలో అందంగా రాయడం, పదానికి పదానికి మధ్య గ్యాప్ వదలడం, మార్జిన్ ఇవ్వడం, ఒకే లైన్‌లో రాయడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

**చేతిరాతను మెరుగుపరుచుకునే చిట్కాలు:**
అందంగా చేతిరాత రాయడంలో మనం కూర్చునే విధానం కూడా ప్రభావితం చేస్తుంది. వెన్నెముక నిటారుగా ఉండేలా కూర్చొని, కాళ్లు నేలకు ఆనించి రాయడం వల్ల చేతిపై ఒత్తిడి తగ్గి అక్షరాలు కుదురుగా రాయడానికి ఉపకరిస్తుంది. తప్పుగా కూర్చుంటే చేతి నొప్పి కలిగి రాతపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పెన్ను పట్టుకునే విధానం కూడా కాలిగ్రఫీలో ముఖ్యం అని గమనించాలి. చూపుడు వేలు, బొటన వేలు మధ్య పెన్నును పట్టుకోవాలి. పెన్నులను గట్టిగా పట్టుకోవద్దు. మనం రాసే అక్షరాల సైజ కూడా చేతిరాతను నిర్ణయిస్తుంది. పేజీకి నాలుగు వైపులా మార్జిన్ తీసుకోవడం, మరో చిన్నగా లేదా మరో పెద్దగా అక్షరాలు రాయవద్దు. ప్రతి పేజీలో 15 వరుసలు మాత్రమే రాయడం ఉత్తమ మార్గం. అభ్యాసం వల్ల చేతిరాత సులభంగా మెరుగుపడుతుంది.


వేసవి సెలవుల్లో చేతిరాత మెరుగుపరుచుకోవడానికి అధిక సమయం కేటాయించి ప్రత్యేక శిక్షణ, అభ్యాసం పొందాలి. (చేతి)రాత, కూతను (మాట తీరు) బట్టే మన ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలుసుకుందాం. చేతిరాత మన జీవితాన్ని మార్చి వేస్తుంది.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## తెలంగాణ తొలి శతావధాని

# శిరశినగల్ కృష్ణమాచార్యులు

## నేడు శిరశినగల్ కృష్ణమాచార్యులు జయంతి



తెలంగాణ గర్వించదగిన కవి శిరశినగల్ కృష్ణమాచార్యులు. అభినవ కాళిదాసు, నైజాం రాష్ట్రాద్య శతావధాని, పండిత రత్న, ఉభయవేదాంత విద్వాన్, ఉభయ వేదాంతా చార్య , కోరుట్ల కృష్ణమా చార్యులు తదితర బిరు దాంకితులు.

కృష్ణమాచార్యులు నిజామా బాద్ జిల్లా లోని మోర్తాడ్ గ్రామంలో 1905, ఆగస్టు 12 వ తేదీ క్రోధి నామ సంవత్సర, శ్రావణ శుక్ల విదియ నాడు రంగమ్మ, వేంకటా చార్య పుణ్య దంపతులకు జన్మించారు. బాల్యంలో పితా మహులైన సింగారాచార్యుల, తండ్రి గారైన వేంకటాచార్యుల వద్ద విద్యను అభ్యసించారు. తరువాత మాతామహులైన గోవిందా చార్యుల వద్ద 1914 నుండి 1921 వరకు ఏడు సంవత్స రాలు కావ్య, నాటక, అలంకార, సాహిత్య గ్రంథాలు, తిరు మంత్రార్థము, శ్రీ వచన భూషణ వ్యాఖ్యానము మొదలైన గ్రంథాలు అధ్యయనం చేశారు. ఆనంతరం వల్లంకొండలో కనకా పురం శ్రీనివాసాచార్యుల వద్ద తర్క ప్రకరణాలు, మోర్తాడులో కందో ఝుల వెంకన్న వద్ద సిద్ధాంత భాగము, పితా పురంలో గుడిమెళ్ళ రంగాచార్య వద్ద వేదాంత మును అభ్యసించారు.

ఆయన 1926 నుండి కోరుట్ల లోని ఉభయవేదాంత సంస్కృత పాఠశాలలో ఉపాధ్యాయులుగా ప్రవేశించి, ధర్మపురి, కరీంనగర్ సంస్కృత పాఠశాలలలో విధులు నిర్వర్తించి, కోరుట్లలో ప్రధానోపాధ్యాయులుగా పదవీవిరమణ చేశారు. పలువురు విద్యార్థులకు సంస్కృత సాహిత్యం నేర్పించారు.

సంస్కృతాంధ్రాలలో 40కి పైగా గ్రంథాలను రచించారు. వీటిలో కావ్యాలు, శతకాలు, సుప్ర భాతాలు, స్తుతిగీతాలు, హరికథలు మొదలైనవి ఉన్నాయి కళాశాల అభ్యు దయం, రామానుజ చరితం, చిత్ర ప్రబంధం రత్నమాల (ఖండ కావ్యం) మనస్సందేశ కావ్యము, సంపత్కుమార సంభవ కావ్యము, గాంధీ తాత నీతిశతకము, గీతాచార్య మతప్రభావ శతకము, వెదిర వేంకటేశ్వరస్వామి సుప్రభాతము, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సుప్రభాతము, వేణుగోపాల స్వామి సుప్రభాతము, నంబులాద్రి నృసింహస్వామి సుప్రభాతము, పద్మావతీ పరిణయము (హరికథ) రుక్మిణీ కళ్యాణము (హరికథ) ముకుందమాల యామునా చార్యులవారి స్తోత్ర రత్నగీత ములు విశిష్టాద్వైతమత సంగ్రహము వేదార్థ సంగ్రహము (అనువాదం) గురువంశ కావ్యనిధి, స్వీయ కవితాను జీవనం ఆత్మకథ తదితర రచనలు చేశారు.

ఆయన కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి తదితర పట్టణాలలో అష్టావ ధానాలు, శతావ ధానాలు చేశారు. తెలంగాణా ప్రాంతంలో మొట్టమొదటి అవధానిగా కీర్తి గడించారు. నైజాం రాష్ట్రాద్య శతావధాని, పండితరత్న, ఉభయ వేదాంత విద్వాన్, ఉభయ వేదాంతా చార్య మొదలైన బిరుదులు పొందారు.

తిరుమల తిరుపతి దేవస్థానం వారు, ఢిల్లీలో జియ్యర్ స్వామి, మొదటి ప్రపంచ తెలుగు మహా సభలలో ముఖ్య మంత్రి జలగం వెంగళరావు ఘనంగా సత్కరించారు. శతావధాని కృష్ణమా చార్యుల రచనలపై పలువురు కాకతీయ, ఉస్మానియా యూని వర్సిటీల్లో పి హెచ్‌డిలు చేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండి పెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
బుధవారం 12-8-2026

# ప్రశాంతనగరాన్ని పరేషాన్ చేస్తే చూస్తూ ఊరుకోం

- ఆనాడు బీఆర్ఎస్ కబ్జాలు... ఈనాడు బీజేపీ దాడులు
- సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

**కరీంనగర్, ఆగస్టు 11(సింగిడి):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను గతంలో బీఆర్ఎస్‌కు అప్పగిస్తే కొందరు కార్పొరేటర్లు భూకబ్జాలకు పాల్పడ్డారని, ప్రస్తుతం బీజేపీకి అధికారం అప్పగిస్తే కొందరు దాడులకు పాల్పడుతున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మంగళవారం ముఖరంపురలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నాయకులు అనేక హామీలు ఇచ్చి ప్రజల నుంచి ఓట్లు పొందారని,




ప్రస్తుతం కొందరు బీజేపీ కార్పొరేటర్లు దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. కబ్జాలు, దాడులకు పాల్పడే వారు ఏ పార్టీకి చెందిన వారైనా కాంగ్రెస్ ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంపై బీజేపీ కార్పొరేటర్లు దాడికి పాల్పడ్డారని ఆరోపించిన నరేందర్‌రెడ్డి, ఢిల్లీలో విద్యార్థులు, యువకులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై కూడా దాడి జరిగిందన్నారు. తాజాగా కిసాన్‌నగర్‌లో బీజేపీ కార్పొరేటర్‌కు సంబంధించిన వ్యక్తులు కత్తులు, బీరు సీసాలతో దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ నగరంలో జరుగుతున్న దాడులపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిసాన్‌నగర్ ఘటనలో పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్ట్ చేశారని, ప్రజలు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ తాజ్, కార్పొరేటర్లు వారాల నర్సింగం, పర్వతం మల్లేశం, కాంతాల జగన్‌రెడ్డి, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, లయిక్, దండి రవీందర్, కుర్ర పోచయ్య, ముక్క భాస్కర్, జీడి రమేష్, ఎండీ చాంద్, షబానా మహమ్మద్, తోట అంజయ్య, గుడిపాటి రమణారెడ్డి, బషీర్, భారీ, బత్తుల రాజ్‌కుమార్, ఖలీల్, మేకల నర్సయ్య, జాఫర్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యుల పరస్పర సహకారంతోనే సంఘాల అభివృద్ధి



- గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి కృషి చేస్తా
- జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్

**కరీంనగర్, ఆగస్టు 11(సింగిడి):** సభ్యుల పరస్పర సహకారంతోనే సహకార సంఘాలు బలోపేతం అవుతాయని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లాయూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ అన్నారు. మొగ్దుంపూర్ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంఘం అధ్యక్షుడు బండి మల్లయ్య యాదవ్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్, వైస్ చైర్మన్ చిగుర్ల శ్రీనివాస్ కురుమ, డైరెక్టర్లు కాల్వ సురేష్ యాదవ్, జిల్లెల్ల పరశురాములు యాదవ్, సందవేని ప్రసాద్ యాదవ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేశం యాదవ్ మాట్లాడుతూ, సంఘాల బలోపేతానికి సభ్యుల సహకారం ఎంతో అవసరమన్నారు. యాదవ, కురుమ సోదరులు, సహకార సంఘాల సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గతంలో జిల్లా యూనియన్ నుంచి రుణాలు పొందిన సభ్యులపై వడ్డీ భారాన్ని తగ్గించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘాల అభివృద్ధిలో భాగంగా జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో త్వరలోనే ఔషధ దుకాణం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో సహకార సంఘం మహాసభ నిర్వహించి సభ్యులందరినీ కలుసుకుంటానన్నారు. సభ్యులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని మల్లేశం యాదవ్ తెలిపారు.

## ఎరువుల దుకాణంలో విక్రయాలపై నిషేధం



- వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు

**మహాముత్తారం, ఆగస్టు 11(సింగిడి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం మీనాజీపేటలో జయదేవ్ ఆగ్రో ట్రేడర్స్ ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాన్ని మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఏఓ అనూష ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో పలు అవకతవకలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. దుకాణంలోని రికార్డులు, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లను అధికారులు పరిశీలించారు. బిల్ బుక్స్‌పై మండల వ్యవసాయ అధికారి ధ్రువీకరణ లేకుండానే విత్తనాలు, పురుగుమందుల విక్రయాలు జరిపినట్లు గుర్తించారు. విక్రయాలకు సంబంధించిన ఇన్వాయిస్‌లు సక్రమంగా లేకపోవడంతో పాటు స్టాక్ రిజిస్టర్లు కూడా సక్రమంగా నిర్వహించలేదని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జయదేవ్ ఆగ్రో ట్రేడర్స్‌లో విత్తనాలు, పురుగుమందుల క్రయవిక్రయాలను 21 రోజుల పాటు నిలిపివేస్తూ మండల వ్యవసాయ అధికారి జి. అనూష దుకాణం ప్రొప్రైటర్ బొచ్చు సాయికి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఎలాంటి కొనుగోళ్లు, అమ్మకాలు నిర్వహించరాదని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా దుకాణానికి సంబంధించిన లైసెన్స్, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే మరిన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్. ప్రవళిక, ఆర్. శశివర్ధన్, ఏ. శివకృష్ణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## రాజీ.. మధ్యవర్తిత్వమే ఉత్తమ పరిష్కారం

### కేసుల పరిష్కారంలో సమయం, ఖర్చు ఆదా చేసుకోవచ్చు

### సోమనపల్లి కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌లో న్యాయ అవగాహన సదస్సు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 11(సింగిడి):** కేసుల పరిష్కారంలో రాజీ, మధ్యవర్తిత్వం ఉత్తమ మార్గాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామంలోని కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌లో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమస్యలు తలెత్తినప్పుడు కోర్టులను ఆశ్రయించే ముందు, ఇప్పటికే నమోదైన కేసుల్లోనూ ఇరుపక్షాల సమ్మతితో రాజీ, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమమన్నారు. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. అక్షయ, సూపరింటెండెంట్ రఘురామ్ మాట్లాడుతూ.. ప్రజలు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అంకుశపురం, టేకుమట్ల, చిట్యాల గ్రామాల్లోనూ న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై అమూల్య, అంకుశపురం సర్పంచ్ తోట సాగర్, స్థానిక నాయకులు పోతనవేణి ఐలయ్య, బొల్లపెల్లి శ్రీనివాస్, థౌటం నవీన్, మారాపెల్లి మల్లేష్, ఎలుకటి రాజయ్య, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది దేవేందర్, కే. మహిత, రమ్య, అలేఖ్య, కే. వెంకటేష్, ఎం. రాజ్‌కుమార్, గౌతమి, మీడియేటర్ అంబాల ఆనందం, పారా లీగల్ వాలంటీర్లు రమేష్, తిరుపతి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత గొడవలను బీజేపీకి నిందిచడం సరికాదు

**కిసాన్‌నగర్ ఘటనపై ఎమ్మెల్యే గంగుల వ్యాఖ్యలను ఖండించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు**

**కరీంనగర్, ఆగస్టు 11(సింగిడి):** వ్యక్తిగత గొడవలు, తగాదాలను సాకుగా చేసుకుని భారతీయ జనతా పార్టీపై నిందలు వేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కిసాన్‌నగర్‌లో జరిగిన ఘటనను బీజేపీకి ఆపాదిస్తూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సునీల్‌రావు మాట్లాడారు. గతంలో బీజేపీ కార్పొరేటర్ సోమిడి వేణుపై దాడి జరిగినప్పుడు, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ ఘటనను వ్యక్తిగత దాడిగానే భావించామని, దానిని బీఆర్ఎస్ పార్టీకి ఆపాదించలేదని గుర్తుచేశారు. అదే విధంగా కిసాన్‌నగర్‌లో జరిగిన వ్యక్తిగత గొడవకు బీజేపీని బాధ్యురాలిగా చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన గంగుల కమలాకర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడైనా గొడవలు జరిగినప్పుడు వాటిని సద్దుమణిగించే ప్రయత్నం చేయాలే తప్ప, రాజకీయ ప్రయోజనాల కోసం ఒక పార్టీపై నిందలు వేయడం సరికాదన్నారు. ఈ ఘటనలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పేరును ప్రస్తావించడం దుర్మార్గమని అన్నారు. కరీంనగర్ నగర



ప్రజలు అభివృద్ధిపై ఉన్న నమ్మకంతోనే బీజేపీకి అధిక స్థానాలు కట్టబెట్టి మేయర్ పీఠాన్ని అప్పగించారని సునీల్‌రావు పేర్కొన్నారు. బండి సంజయ్‌కుమార్ నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఇందుకు కారణమన్నారు. బీజేపీ పాలకవర్గం ఏర్పడి ఐదు నెలలు కూడా పూర్తికాకముందే అసూయ, అక్కసుతో ఆరోపణలు చేయడం సరికాదన్నారు. బీజేపీకి అభివృద్ధే ప్రధాన ఎజెండా అని, దాడుల సంస్కృతి తమది కాదని స్పష్టం చేశారు. బీజేపీ కానీ, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కానీ దాడులను ప్రోత్సహించే ప్రసక్తే లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన పోలీసు కేసుల వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని జీర్ణించుకోలేక గెలిచిన వారిపై నిందలు వేయడం మంచి పద్ధతి కాదన్నారు. బీజేపీ పాలకవర్గం నగర అభివృద్ధిపై కార్యాచరణ రూపొందిస్తుంటే, వ్యక్తిగత ఘటనలను రాజకీయాలకు ముడిపెట్టడం మానుకోవాలని గంగుల కమలాకర్‌కు హితవు పలికారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బండి సంజయ్‌కుమార్ నాయకత్వంలో నగర అభివృద్ధికి కృషి చేస్తామని సునీల్‌రావు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, ఓంటెల సత్యనారాయణరెడ్డి, చొప్పరి జయశ్రీ, మాసం గణేష్, పొన్నం మొండయ్యగౌడ్, బండారి వేణు, కె. ఏపీపీ చంద్ర (టింకు), దేవసాని సత్యనారాయణ, నాంపల్లి శ్రీనివాస్, కర్రె అనిల్, తోట అనిల్, సహనామినేటెడ్ సభ్యులు కన్న కృష్ణ, చిగురు రవి, నాయకులు పండుగ నాగరాజు, వెంకట్‌రెడ్డి, శివ, చంద్రమౌళి, అనిల్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోకపోతే రాళ్ల దెబ్బలు తప్పవు

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్**

**జమ్మికుంట, ఆగస్టు 11 (సింగిడి):** హుజురాబాద్ అభివృద్ధికి అడ్డంకిగా మారిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే రాళ్ల దెబ్బలు తప్పవని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు అన్నారు. జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలలో సుమారు 11 లక్షల రూపాయల విలువచేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణవ్ బాబు మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో జరిగిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ మంత్రుల సమక్షంలో సజావుగా సాగుతున్న క్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కావాలనే



వివాదాస్పదం చేయడంతో పాటు తన మాటలతో లబ్ధిదారులను సైతం ఇబ్బందులకు గురి చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోషల్ మీడియాలో హల్చల్ సృష్టించడం కోసం సైకోగా మాట్లాడుతూ కార్యక్రమానికి వచ్చిన మంత్రుల ఎదుట ప్రజల గురించి కాకుండా తన వ్యక్తిగత ఇమేజ్ కోసం మాట్లాడడం సరైనది కాదన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే వైఖరి పట్ల నిధులు రాక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి ఓర్వలేకనే మాట్లాడుతున్నారని, బిఆర్ఎస్ హయాంలో అప్పటి మంత్రిగా ఉన్న ఈటల, ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో హుజురాబాద్ జమ్మికుంట ఇల్లందకుంట మండల కేంద్రాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పరుశరాములు, సాయిని రవి పొనగంటి మల్లయ్య, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పుల్లూరి సదానందం, పిడుగు భాగ్యలక్ష్మి రాచపల్లి సాగర్ ఒగ్గు రమేష్ పర్లపల్లి నాగరాజు తో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారు

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్
- సోనియాగాంధీ వచ్చి ప్రచారం చేసినా జగ్గారెడ్డి సంగారెడ్డిలో గెలవడు

**సంగారెడ్డి, ఆగస్టు 13 (సింగిడి):** జగ్గారెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని, అబద్ధాలు చెప్పడంలో ఆయనకు ఆస్కార్ అవార్డు ఇచ్చినా తక్కువేనని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లక్రితం జరిగిన ఓ సమావేశం గురించి ఇప్పటికీ పదేపదే చెప్పుకోవడం జగ్గారెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని చింత ప్రభాకర్ అన్నారు. "చచ్చిన బర్రె పది తూముల పాలు ఇచ్చినట్లు గతంలో జరిగిన విషయాలను పదేపదే చెప్పుకోవడం మానుకోవాలి" అని విమర్శించారు. రాహుల్ గాంధీ సభ కోసం రూ.6.5 కోట్లు అప్పు తెచ్చానని జగ్గారెడ్డి చెబుతున్నారని, తాను ఎన్ని కోట్లు అప్పులు తెచ్చానన్నది సంగారెడ్డి ప్రజలకు ఎందుకు సంబంధమని ప్రశ్నించారు. పార్టీ పెద్దల మెప్పు పొందేందుకే అప్పుల కథలు చెబుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సంగారెడ్డికి వచ్చిన సమయంలో ప్రభుత్వ హోదా లేని జగ్గారెడ్డికి, ఆయన భార్యకు సీఎం వేదికపై చోటు దక్కకపోవడంతో ఏర్పడిన అసంతృప్తిని హరీష్ రావుపై విమర్శల రూపంలో వ్యక్తం చేస్తున్నారని చింత ప్రభాకర్ అన్నారు.

**పాస్‌పోర్ట్ కేసుపై చింత ప్రభాకర్ వ్యాఖ్యలు**

పాస్‌పోర్ట్ బ్రోకర్ కేసులో హరీష్ రావుకు ఎలాంటి సంబంధం లేదని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. మానవ అక్రమ రవాణా కేసు దర్యాప్తులో ఆధారాలు లభించడంతో చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే కేసు నమోదైందని పేర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణలను ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేయవద్దని జగ్గారెడ్డికి సూచించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా జగ్గారెడ్డి ఉన్న సమయంలో అవినీతి జరిగిందని, పలువురు అధికారులు సస్పెండ్ అయ్యారని, కొందరు జైలుకు



వెళ్లారని చింత ప్రభాకర్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో తన నిజాయితీ, పోలీసుల విచారణ గురించి జగ్గారెడ్డి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. లిసంగారెడ్డి మెడికల్ కాలేజీ విషయంలో కూడా జగ్గారెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని చింత ప్రభాకర్ విమర్శించారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తాను ఫైల్ పెట్టానని జగ్గారెడ్డి చెబుతున్నారని, అలాంటప్పుడు అప్పుడే ఎందుకు మెడికల్ కాలేజీ తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. 2018 ఎన్నికల ప్రచార సభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు, మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ మంజూరై, ప్రారంభమైందని చింత ప్రభాకర్ తెలిపారు. కళ్లముందు ఉన్న అభివృద్ధిని కూడా తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తే ప్రజలు నవ్వుకుంటారని అన్నారు.

**తెలంగాణ ఉద్యమంపై తీవ్ర విమర్శలు**

తెలంగాణ ఉద్యమ సమయంలో జగ్గారెడ్డి వైఖరిని కూడా చింత ప్రభాకర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో సమైక్యవాదానికి మద్దతుగా నిలిచిన వ్యక్తి ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్, హరీష్ రావు తెలంగాణ కోసం పోరాడుతుంటే జగ్గారెడ్డి అందుకు భిన్నంగా వ్యవహరించారని ఆరోపించారు. 2018లో కేసు నేపథ్యంలో జైలు నుంచి వచ్చిన తర్వాత ప్రజలను కలిసి క్షమాపణలు కోరుతూ తిరిగారని, ప్రజలు జాలితో అవకాశం ఇచ్చారని చింత ప్రభాకర్ అన్నారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సంగారెడ్డి అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. తాను 2018లో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ సేవ చేశానని, కేసీఆర్, హరీష్ రావు సహకారంతో సంగారెడ్డిలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉన్నానన్నారు. 2023 ఎన్నికల్లో ప్రజలు జగ్గారెడ్డి రాజకీయాలను తిరస్కరించి తనకు అవకాశం ఇచ్చారని చింత ప్రభాకర్ అన్నారు. రాబోయే ఐదేళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. చిల్లర రాజకీయాలు, ప్రతీకార రాజకీయాలు తమకు అవసరం లేదన్నారు.

**"సంగారెడ్డిలో జగ్గారెడ్డి గెలవడం అసాధ్యం"**

జగ్గారెడ్డి ఎన్ని హామీలు ఇచ్చారో చెప్పడానికి మాటలు, రోజులు సరిపోవని చింత ప్రభాకర్ విమర్శించారు. రాహుల్ గాంధీ కాదు కదా, స్వయంగా సోనియా గాంధీ వచ్చి ప్రచారం చేసినా సంగారెడ్డి ప్రజలు జగ్గారెడ్డిని నమ్మే పరిస్థితిలో లేరని వ్యాఖ్యానించారు. సంగారెడ్డి గడ్డపై ఎన్ని రకాల రాజకీయ కార్యక్రమాలు చేసినా తిరిగి గెలిచే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకుని సంగారెడ్డి అభివృద్ధిపై చర్చకు రావాలని జగ్గారెడ్డికి సవాల్ విసిరారు. పదవుల కోసం అవాకులు, చెవాకులు పేలడం మానుకోవాలని హితవు పలికారు.

**కాసాల బుచ్చిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

ఈ సమావేశంలో కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలవకముందు జగ్గారెడ్డి అనేక హామీలు ఇచ్చారని విమర్శించారు. గల్లీకో ఏటీఎం పెడతానంటూ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత "మా ప్రభుత్వం లేదు" అని చెప్పారని ఆరోపించారు. అధికారం లేని సమయంలో మెడికల్ కాలేజీ తానే తీసుకొచ్చానని చెప్పడం జగ్గారెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, ప్రజలను ఇతర అంశాల వైపు మళ్లించడం తప్ప సంగారెడ్డి అభివృద్ధి కోసం జగ్గారెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, కౌన్సిలర్ లు పొన్న రాజేందర్ రెడ్డి , లాడే మల్లేశం, జాఫర్, నాయకులు విష్ణు, కసిని శ్రీకాంత్, లాడే బాలు, అజీమ్ గోవర్ధన్ రెడ్డి వాజిద్ దిలీప్ సంగమేశ్ అఖిల్ తదితరులు ఉన్నారు.

## పాన్‌షాప్‌ల సంఘం అధ్యక్షుడిగా నవీన్



**జమ్మికుంట, ఆగస్టు 11 (సింగిడి) :** జమ్మికుంట పట్టణ పాన్ షాప్ ల సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కృష్ణా పాన్ షాప్ యజమాని శ్రీరాముల నవీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో పాన్ షాప్ యజమానులు అందరు కలిసి నవీన్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా రావుల అనిల్ కోశాధికారిగా ఎండి రఫీక్ సలహాదారుగా కట్కూరి వెంకన్నను సభ్యులు అనుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 38 మంది షాపుల యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పాన్ షాప్ ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్న సహచర మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని భవిష్యత్తులో సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని సంఘం సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## వరుణ్ మోటార్స్‌లో గ్రామీణులకు ఉపాధి

**షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయం**

**మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**



**జమ్మికుంట ఆగస్టు 11 (సింగిడి):** గ్రామీణ ప్రాంతమైన జమ్మికుంటలో పట్టణాలకు దీటుగా వరుణ్ మోటార్స్ ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణులకు ఉపాధి కలగడం జరుగుతుందని షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోవరుణ్ మోటార్స్ లో కొత్త బ్రీజా కారు ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ జమ్మికుంట పట్టణనికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు అనునిత్యం ఏ చిన్న పనికైనా వస్తూ వెళ్తుంటారు. అలాంటి జమ్మికుంటలో జిల్లా స్థాయి పట్టణాలకు దీటుగా ఇలాంటి షోరూమ్స్ పట్టణంలో ఉండడం తో కొందరికి ఈ షోరూం ఉపాధి కల్పిస్తూ మన పట్టణం అభివృద్ధి పథంలో ఉన్నట్టు షోరూమ్స్ వల్ల చుట్టుపక్కల గ్రామాల వారికి , పట్టణవాసులకు జిల్లా స్థాయి పట్టణాలకు వెళ్లకుండా మన జమ్మికుంట లో కొనుగోలు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఫిరోజ్,కొలుగురి సురేష్ ,మాచర్ల రాజు యాట్ల అశోక్, ఎగిత అశోక్ షోరూమ్ మేనేజర్ అశోక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు
- ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ముఖాల్లో సంతోషం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**కమలాపూర్, ఆగస్టు 11 (సింగిడి):** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించి, వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పేదల సంక్షేమానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం వెనకడుగు వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. సోమవారం కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లలో లబ్ధిదారులతో మంత్రులు గృహప్రవేశం చేయించారు. అనంతరం ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మండలంలోని మూడు గ్రామాల్లో సుమారు 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పట్టాలు అందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమని, పేదల కష్టాలు, బాధలు తీర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోంద న్నారు. పేదల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను చేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని పేర్కొన్నారు. సొంతిల్లు అనేది ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవానికి ప్రతీక అని మంత్రి అన్నారు. గతంలో వివిధ దశల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్లను కూడా పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 వేల అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ఇల్లు ఎవరు నిర్మించారన్నది కాకుండా, అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందాలన్నదే ప్రభుత్వ విధానమ న్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లను, రెండో దశలో 2.5 లక్షల ఇళ్లను, ఇప్పటివరకు హైద్రాబాద్ తో కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను మంజూరు చేసేనట్లు మంత్రి తెలిపారు. అనంతరం మూడో, నాలుగో దశల్లోనూ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించే వరకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ పక్షపాతం చూపడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం, మంత్రుల నియోజక వర్గాలతో పాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కూడా అర్హత ఆధారంగా ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదోడు ఏ కులం, ఏ మతం, ఏ పార్టీకి చెందినవాడన్నది కాకుండా, అర్హతే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని దశలవారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. నిర్మాణం ఏ దశలో ఉందో పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి విడత నిధులను విడుదల చేస్తామని తెలిపారు. కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఇళ్ల నిర్మాణంతో పాటు లబ్ధిదారుల కాలనీల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్లతో పాటు అసంపూర్తిగా ఉన్న ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పేదలకు పరిమిత సంఖ్యలో ఇళ్లు అందించిన పరిస్థితికి భిన్నంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు దశలవారీగా సుమారు 8 లక్షల ఇళ్లను మంజూరు చేసి పేదలకు అందించే దిశగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాబోయే దశల్లోనూ అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లు. పేదల ముఖాల్లో సంతోషం చూడటమే ప్రభుత్వ లక్ష్యంఅని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందుకుంటున్న లబ్ధిదారులందరికీ మంత్రి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రజలు, ప్రజాప్రతినిధులు చేస్తున్న సూచనలు, విజ్ఞప్తులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రాంత సమగ్ర అభివృద్ధికి అందరి సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ ద్వారా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. కమలాపూర్ మండలం, గూడూరు గ్రామంలో 50, మనేపల్లి గ్రామంలో కలిపి మొత్తం 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అర్హులైన పేద కుటుంబాల. లబ్ధిదారులు ఇళ్లను పూర్తి స్థాయిలో వినియోగిం చుకునేలా తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతులను త్వరితగతిన కల్పించాలని మంత్రు లను ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ.. కమలాపూర్ మండలంలో మొత్తం 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోల ద్వారా ధ్రువీకరించి ఎంపిక చేశామని తెలిపారు. తప్పుడు సమాచారం ద్వారా అనర్హులు ఎంపికైనట్లు తేలితే కేటాయింపును రద్దు చేస్తామని స్పష్టం చేశారు. లబ్ధిదారులు వారం రోజుల్లోగా ఇళ్లను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. ఇళ్లకు తాగునీరు, రహదారులు తదితర మౌలిక వసతులను త్వరితగతిన కల్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీరవిందర్, సర్పంచ్ లు పబ్బు సతీష్, బండి వనజ కళాధర్, కదురు కవిత తిరుపతి,ఎంపీడీఓ బాబు తహసీల్దార్ సురేష్ ,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ ,ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, , లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**భూపాలపల్లి , ఆగస్టు 11 (సింగిడి):** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో 'బషీర్ కరాటే డూ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన 'షావులీన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ' విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్ కరాటే శ్రీనివాస్ తెలిపారు.

**కాటాస్ విభాగం:**
గోల్డ్ మెడల్స్: విధిష దేవి, గీతిక శ్రీ, టి. హరిణి, తానూశ్రీ, లవన్, ఈ. రిషిత్, హర్షిత్.
**సిల్వర్ మెడల్:** నవ్య శ్రీ.
బ్రాంజ్ మెడల్స్: స్నితిక, ప్రజ్వల్, కృతిక.

**స్పారింగ్ విభాగం:**
గోల్డ్ మెడల్స్: విధ్విన్, రిషిత్, విధిషదేవి, టి. హరిణి, మహిత శ్రీ, తనూశ్రీ.
**సిల్వర్ మెడల్స్:** నవ్యశ్రీ, ప్రజ్వల్.
**బ్రాంజ్ మెడల్స్:** గీతిక శ్రీ, స్నేహజ, కృతిక. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి జిల్లా పేరు నిలబెట్టిన విద్యార్థులతో పాటు, వారికి శిక్షణ అందించిన మాస్టర్ శ్రీనివాస్, సీనియర్ అశోక్, కరాటే మాస్టర్ మొండయ్యతో పాటు మాస్టర్లు రవి, ప్రసాద్, బషీర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

## 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, ఆగస్టు 11 (సింగిడి):** 12వ జాతీయ బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయం ముందు సింగరేణి జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**లేబర్ కోడ్ రద్దు**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా 4 లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాసే ఈ లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**సింగరేణికే బొగ్గు బ్లాకులు**
బొగ్గు బ్లాకులను వేలం వేయడం వల్ల సింగరేణి సంస్థతో పాటు లక్షలాది మంది కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలోని అన్ని బొగ్గు బ్లాకులను వేలం వేయకుండా నేరుగా సింగరేణికే కేటాయించాలని, అలాగే కోయగూడెం ఓసీ-3 బొగ్గు గనిని కూడా సింగరేణికి అప్పగించాలని కోరారు.

**కార్పొరేట్ అనుకూల విధానాలు**
కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలకు ప్రాధాన్యం ఇస్తూ దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెడుతోందని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వ రంగ సంస్థలు బలహీనపడటమే కాకుండా ఉపాధి భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం శ్రమ చట్టాలు, ట్రేడ్ యూనియన్ ఉద్యమాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వెంటనే 12వ వేతన ఒప్పందాన్ని అమలు చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో ఐఎన్టీయూసీ, ఏఐటియుసి, హెచ్ఎంఎస్, తో పాటు వివిధ కార్మిక సంఘాల ముఖ్య నాయకులు, సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ ఆగస్టు 11 (సింగిడి):** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు, చెరువులు నిండి, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్‌లో నిర్వహించిన వరుణ యాగంలో పాల్గొన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. సోమవారం నాగార్జునసాగర్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి , ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, జలాశయాలు, చెరువులు పూర్తిస్థాయిలో నిండి సాగు మరియు తాగునీటి అవసరాలు తీరాలని, రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా ఉండాలని, ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## తలసేమియా చిన్నారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచింది

- మంత్రి పొంగులేటి
- తలసేమియా బాధిత కుటుంబాలకు భరోసా



**హన్మకొండ, ఆగస్టు 11 (సింగిడి):** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు, వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. తలసేమియా బాధిత చిన్నారులకు రక్తం అందిం చడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. హనుమకొండలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొంగులేటి గారు. ఈ సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ప్రస్తావించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్నది చిన్నారులు మాత్రమే కాదని, వారి కుటుంబ సభ్యులు కూడా ఎన్నో ఇబ్బందులుఎదుర్కొంటున్నారని మంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తలసేమియా బాధితుల కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా ఇప్పటికే సుమారు 235 మంది దరఖాస్తు చేసుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేల మందికి పైగా ఈ సహాయం అందే అవకాశం ఉందని మంత్రి వెల్లడించారు. వికలాంగుల కోటాకు సంబంధించి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని తెలిపారు. తలసేమియా చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని మంత్రి మనస్ఫూర్తిగా స్వాగతించారు. గతంలో అనేకసార్లు దరఖాస్తులు చేసినప్పటికీ పరిష్కారం కాని సమస్యలకు ప్రస్తుత ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని పేర్కొన్నారు. రక్తం ఎక్కడ పడితే అక్కడ డబ్బులు చెల్లించి కొనుగోలు చేయలేమని మంత్రి అన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి దాతను రాష్ట్ర ప్రభుత్వం తరఫున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. రక్తదాతలు ముందుకు వచ్చి తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రభుత్వం భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అవసరమైన కుటుంబాలకు ఇళ్ల సౌకర్యం కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ప్రభుత్వ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాల ద్వారా ఇళ్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, తలసేమియా బాధిత చిన్నారుల తల్లిదండ్రులు, రక్తదాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో బాధిత కుటుంబాలకు బీర్ల అనిత పరామర్శ

- కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటాం
- బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్



**ఆలేరు, ఆగస్టు 11 (సింగిడి):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో పలు బాధిత కుటుంబాలను బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన ఎండీ చిన్నబాబు గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా అనారోగ్యంతో మృతి చెందిన కళ్లెం హరిబాబు కుటుంబాన్ని కూడా బీర్ల అనిత పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, కష్టాల్లో ఉన్న ప్రజలకు భరోసా కల్పించడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములుగా ఉంటూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.

## తొలగించిన శిలాఫలకం పునరుద్ధరించాలి




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 11 (సింగిడి):** గత వారంరింగ్ రోడ్డు కోసమని మర్రిగూడ బైపాస్ రోడ్ లో.. బుద్ధవనాన్ని తొలగించే ప్రయత్నం చేయగా స్థానిక బిఆర్ఎస్ దళిత నాయకులు.. ప్రజా సంఘాలు వారు అడ్డుకున్న సంగతి తెలిసిందే.. వారి ఆందోళన ఫలితంగా తొలగించిన బేస్మెంట్ ను యధావిధిగా కాంక్రీట్ తో నిర్మాణం చేశారు కానీ... నాటి మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారు స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు ప్రారంభించిన,బుద్ధవనం ప్రారంభ శిలాఫలకాన్ని తొలగించారు.. అప్పుడే శిలాఫలకాన్ని కూడా యధావిధిగా పునరుద్ధరిస్తామని చెప్పినప్పటికీ... అలానే వదిలేశారు. తిరిగి ఈరోజు వారు అధికారులను... ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే శిరాఫలకాన్ని పునరుద్ధరించాలని లేకుంటే తిరిగి ఆందోళన చేపడతామని తెలియజేయడంతో అధికారులు దిగివచ్చి వెంటనే శిలాఫలకాన్ని యధావిధిగా ఏర్పాటు చేశారు. దీనితో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో పెరిక కరణ్ జయరాజ్, జమాల్ ఖాద్రి కందుల లక్ష్మయ్య, కొండేటి మహేష్, కొప్పోలు అశోక్ తదితరులు వెంటఉన్నారు.

## కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి..

- కార్మికులందరికీ రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి...
- సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు
- సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్



**మోటకొండూరు: ఆగస్టు 11 (సింగిడి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు, రైతులు,వ్యవసాయ కూలీలు,ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. కార్మికులందరికీ నెలకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం మోట కొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు గంటపాటు రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమానికి సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొల్లూరి ఆంజనేయులు మాట్లాడుతూ, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఐక్యంగా ప్రతిఘటిం చాలని పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేయడం దారుణమని, వాటిని వెంటనే పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి,కార్మికుల హక్కులను పరిరక్షించాలని కోరారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం విధానాలను వేగంగా అమలు చేస్తోందని విమర్శిం చారు. ఎందరో పోరాటయోధుల త్యాగాలతో సాధిం చుకున్న స్వాతంత్ర్య ఫలాలను విదేశీ, కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టే విధానాలను వ్యతిరేకించాలని ఆయన అన్నారు. నాడు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు,ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. వీబీజీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎంఎన్ఆర్ఈజీఏ) వెంటనే అమలు చేయాలని,విద్యుత్ సవరణ బిల్లు, ఆహార భద్రత చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ రూ. 26 వేల కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి,బైరపాక సర్వయ్య, కేసగాళ్ల రవి,నల్ల కిష్టయ్య,మారబోయిన అశోక్,గిరిబోయిన పెద్దులు, బొట్ల అరుణ,పానుగంటి లక్ష్మీ,నరసయ్య, బొట్ల మైసయ్య,పల్లె మనమ్మ, మంగళపల్లి చంద్రకళ,గడ్డం అంజయ్య, ఎల్లమ్మ,చంద్రమ్మ, సంజీవ,ఆనందు, నరసింహ,యాదమ్మ,లలిత తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్ లింగాల నర్సవ్వ అకాల మరణం చాలా బాధాకరం

సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



**తొగుట ఆగస్టు 11 (సింగిడి):** తుక్కాపూర్ గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ లింగాల నర్సవ్వ అకాల మరణం చాలా బాధాకరమని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణారెడ్డి అన్నారు. 2020 ఫిబ్రవరిలో జరిగిన సహకార సంఘం ఎన్నికలలో తుక్కాపూర్ గ్రామం నుండి ఏకగ్రీవంగా లింగాల నరసవ్వ డైరెక్టర్గా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. లింగాల నరసవ్వ అకాల మరణం తీవ్రంగా కలిసి వేసిందని ఆమె గత రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగిందన్నారు. తుక్కాపూర్ స్వగృహంలో లింగాల నర్సవ్వ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినట్లు పేర్కొన్నారు. లింగాల నర్సవ్వ కుటుంబానికి పాలకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సొసైటీ డైరెక్టర్గా తమ పాలకవర్గంలో అందరితో కలుపుగోలుగా ఉండేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కురుమ యాదగిరి, డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, సీఈఓ గంగారెడ్డి పాల్గొన్నారు.

## 12న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ జిల్లా పర్యటన

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 11 (సింగిడి):** ఈనెల 12న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ నల్గొండ జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కుష్రుమ్ నీలాదేవి ,రాంబాబు నాయక్, కొంకతి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్ ,రేణిగుంట్ల ప్రవీణ్ లు ఈనెల 12న ఉదయం 10 గంటలకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుంటారని, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, ఎస్సీ ఎస్టీ ల పై దాడులు , ఉద్యోగాల లో రోస్టర్ పాయింట్ అమలు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ అమలు, తదిత అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## మరకత లింగ సోమేశ్వర స్వామిని దర్శించుకున్న విప్ బీర్ల అయిలయ్య




**ఆలేరు, ఆగస్టు 11 (సింగిడి):** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి ప్రాంతంలోని చందిప్ప గ్రామంలో ఉన్న ప్రాచీన శైవ క్షేత్రం శ్రీ మరకత లింగ సోమేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో ఆయనకు స్వాగతం పలికారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యత, భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. పూజల అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై కుమారస్వామి యాదవ్‌కు ఘన సన్మానం



**మోటకొండూరు: ఆగస్టు 11 (సింగిడి):** మోటకొండూరు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి. కుమారస్వామి యాదవ్‌ను నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పీసరి మల్లారెడ్డి, పైళ్ల దయాకర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కుమారస్వామి యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాయామంతో పాటు డైట్ పాటించినా షుగర్ రాకుండా ఆగదా?



*ఈ రోజుల్లో చాలా మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. ముఖ్యంగా టైప్ -2 డయాబెటిస్‌తో సఫర్ అవుతున్నారు. అయితే, రక్తంలో షుగర్ లెవల్స్ అదుపు చేయడానికి వ్యాయామం, సరైన డైట్ ఫాలో అవ్వాలని నిపుణులు చెబుతారు. ఇవి ఇప్పటికీ అత్యంత ముఖ్యమైనవే అయినప్పటికీ, అందరికీ ఒకేలా రక్షణ ఇవ్వలేవని ఒక కొత్త అధ్యయనం చెబుతోంది. ఈ లైఫ్‌స్టైల్ అలవాట్లు పాటిస్తున్నప్పటికీ కొందరిలో టైప్ -2 డయాబెటిస్ వస్తూనే ఉందని పరిశోధకులు కనుగొన్నారు.*

టైప్-2 డయాబెటిస్ అనేది శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోవడం లేదా ఉన్న ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్య. ఇన్నాళ్లూ టైప్-2 డయాబెటిస్‌ను నివారించడానికి సరైన పోషకాహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడమే ఉత్తమ మార్గాలుగా భావిస్తూ వచ్చాం. ఇవి ఇప్పటికీ అత్యంత ముఖ్యమైనవే అయినప్పటికీ, అందరికీ ఒకేలా రక్షణ ఇవ్వలేవని ఒక కొత్త అధ్యయనం చెబుతోంది. ఎంతో కాలంగా జీవనశైలి మార్పులు పాటిస్తూ, బరువు తగ్గినప్పటికీ కొందరిలో టైప్-2 డయాబెటిస్ వస్తూనే ఉందని పరిశోధకులు గుర్తించారు. డయాబెటిస్ రావడానికి కేవలం ఆహారం, వ్యాయామం మాత్రమే కాకుండా జన్యువులు శరీరంలో కొవ్వు నిల్వ ఉండే విధానం వంటి అనేక ఇతర అంశాలు కూడా కారణమవుతాయని ఇది స్పష్టం చేస్తోంది. అయితే, డైట్, వ్యాయామం నిరుపయోగమని ఈ అధ్యయనం చెప్పడం లేదు. ఒకే రకమైన జీవనశైలి మార్పులకు వేర్వేరు వ్యక్తుల శరీరాలు వేర్వేరుగా స్పందిస్తాయని మాత్రమే తెలుపుతోంది. బరువు తగ్గిన తర్వాత చాలామందిలో బ్లడ్ షుగర్ కంట్రోల్, ఇన్సులిన్ సున్నితత్వం బాగా మెరుగుపడగా, మరికొందరిలో జీవక్రియల మార్పులు చాలా తక్కువగా కనిపిస్తాయి. అందువల్ల డయాబెటిస్ నివారణకు అందరికీ ఒకే రకమైన సూచనలు కాకుండా, ప్రతి ఒక్కరి శరీర తత్వాన్ని బట్టి వ్యక్తిగత సంరక్షణ అవసరమని ఈ అధ్యయనం సూచిస్తోంది.

**కొత్త అధ్యయనం ఏం చెప్పింది?**

దీర్ఘకాలిక బరువు తగ్గుదల, జీవనశైలి మార్పులపై వ్యక్తుల స్పందనను పరిశోధకులు అధ్యయనం చేశారు. ప్రతి ఒక్కరిలో జీవక్రియ మార్పులు ఒకేలా లేవని వారు కనుగొన్నారు. కొందరు ఇన్సులిన్ పట్ల ఎక్కువ సెన్సిటివిటీని పొంది, బ్లడ్ షుగర్‌ను సమర్థవంతంగా నియంత్రించగలిగారు. మరికొందరు బరువు తగ్గి, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించినప్పటికీ, వారిలో ఇన్సులిన్ నిరోధకత కొనసాగి, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు తేలింది. 'డయాబెటిస్' జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం కేవలం బరువు తగ్గడం మాత్రమే మెటబాలిక్ ఆరోగ్యాన్ని పూర్తిస్థాయిలో వివరించలేదు.

నిపుణులు ఏమంటున్నారు?

ఈ అధ్యయన ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ నార్బర్ట్ స్టెఫాన్ మాట్లాడుతూ "ప్రమాదకరమైన 'రిస్క్ క్లస్టర్ 5'లో ఉన్న వ్యక్తులు 9 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఏకంగా 8% వరకు బరువు తగ్గి, దానిని అలాగే నిలబెట్టుకున్నప్పటికీ... వారిలో గ్లూకోజ్ స్థాయిలు పెరగడం, ఇన్సులిన్ ఊరే ప్రక్రియ తగ్గడం, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండటం మమ్మల్ని తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది" అని పేర్కొన్నారు.

ఇన్సులిన్ రెసిస్టెన్స్ అంటే ఏంటి?

ఇన్సులిన్ అనేది రక్తంలోని గ్లూకోజ్ (షుగర్)ను శక్తి కోసం శరీర కణాల్లోకి పంపడానికి సాయపడే ఒక హార్మోన్. శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగ్గా స్పందించకపోతే, శరీరం మరింత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. ఈ పరిస్థితినే ఇన్సులిన్ నిరోధకత అంటారు. కాలక్రమేణా, ప్యాంక్రియాస్ (క్లోమం) శరీరం కోరేంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేక సమర్థత కోల్పోతుంది. దీంతో రక్తంలో షుగర్ స్థాయిలు పెరిగి, టైప్-2 డయాబెటిస్‌కు దారితీస్తుంది. బయటికి ఎలాంటి లక్షణాలు కనిపించకుండానే, డయాబెటిస్ నిర్ధారణ కావడానికి కొన్నేళ్ల ముందే ఈ ఇన్సులిన్ నిరోధకత మొదలవుతుంది. ప్రతి ఒక్కరి శరీరం ప్రత్యేకమైంది. జీవనశైలి మార్పుల వల్ల వచ్చే ఫలితాలు వేర్వేరుగా ఉండటానికి కారణాలు:

**జన్యువులు:** వంశపారంపర్యంగా వచ్చే కొన్ని జన్యువులు ఇన్సులిన్ నిరోధకత ప్రమాదాన్ని పెంచుతాయి.


**కొవ్వు వ్యాప్తి:** చర్మం కింద ఉండే కొవ్వు కంటే, అంతర్గత అవయవాల (ఆర్గాన్స్) చుట్టూ పేరుకుపోయే కొవ్వు చాలా ప్రమాదకరం.

**ఇన్సులిన్ ఉత్పత్తి:** వయస్సు పెరిగేకొద్దీ కొందరిలో సహజంగానే ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది.

## వర్షాకాలపు బద్ధకం, నిద్రమత్తును తరిమికొట్టే..

### ఏ ఫుడ్స్ తింటే యాక్టివ్‌గా ఉంటారో తెలుసా?

**వర్షాకాలంలో చాలా మందికి పగటి పూట నిద్రమత్తు ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా చాలా అలసటగా, నీరసంగా అనిపిస్తోంది. ఇలా ఎందుకు జరుగుతుందో చాలా మందికి తెలియదు. శరీరంలో ఏదైనా ఉందా అన్న సందేహం ఉంటుంది. అయితే, దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు డాక్టర్ పూజా పిళ్లై. వర్షాకాలంలో వచ్చే అలసట నిజమైన ఆరోగ్య సమస్యేనా? లేదా అది మానసిక భావన మాత్రమేనా? అని చాలా మందిలో సందేహం ఉంటుంది. అయితే, వర్షాకాలంలో వచ్చే ఈ అలసట కేవలం మానసిక భావన కాదు, ఇది నిజమైన శారీరక సమస్యే. అయితే, దీనిని ఒక ప్రత్యేక వ్యాధిగా పరిగణించరు. వర్షాకాలంలో వాతావరణ మార్పులు, సూర్యకాంతి తగ్గడం, గాలిలో తేమ పెరగడం, ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గుల వల్ల మన శరీరంలో నిద్ర-మెలకువల చక్రం హార్మోన్ల స్థాయిలు దెబ్బతింటాయి.**



దీనివల్ల నీరసం, శక్తి తగ్గడం వంటివి జరుగుతాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, అలర్జీలు, శరీరంలో నీటిశాతం తగ్గడం సరిగ్గా నిద్ర లేకపోవడం, వ్యాయామం తగ్గడం కూడా ఈ అలసటకు కారణమవుతాయి. దీని గురించి మరింత సమాచారాన్ని డాక్టర్ పూజా పిళ్లై అందించారు.

వర్షాకాలంలో ప్రజలు అంతగా అలసిపోయినట్లు, నిద్రమత్తుగా ఎందుకు ఉంటారు? హార్మోన్ల హెచ్చుతగ్గులు: సూర్యకాంతి తగ్గడం వల్ల శరీరంలో ఉత్సాహాన్నిచ్చే 'సెరటోనిన్' తగ్గి, నిద్రను పుట్టించే 'మెలటోనిన్' హార్మోన్ పెరుగుతుంది. దీనివల్ల పగటిపూట కూడా నిద్రమత్తుగా ఉంటుంది.

అధిక తేమ: గాలిలో తేమ వల్ల శరీరం తన ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచుకోవడానికి ఎక్కువ శ్రమపడాల్సి వస్తుంది. దీనివల్ల త్వరగా శక్తి క్షీణిస్తుంది.

లైఫ్‌స్టైల్: వర్షాల వల్ల బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండటం,



వ్యాయామం తగ్గడం, నూనె పదార్థాలు ఎక్కువగా తినడం వల్ల బద్ధకం పెరుగుతుంది. ఇతర కారణాలు: దోమల తాకిడి వల్ల నిద్రకు అంతరాయం కలగడం, దాహం వేయక నీళ్లు సరిగా తాగకపోవడం, తరచూ వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్లు కూడా నీరసానికి కారణమవుతాయి.

**ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి?**

నిరంతరం అలసటగా అనిపించడం, పగటిపూట విపరీతమైన నిద్రమత్తు ఉత్సాహం లేకపోవడం, పనిపై ఏకాగ్రత కుదరకపోవడం, బద్ధకం ఒళ్లు నొప్పులు, తలనొప్పి, చిరాకు, మూడ్ స్వింగ్స్ ఆకలి మందగించడం, తేలికగా తలతిరగడం, శారీరక శ్రమ చేసే శక్తి తగ్గడం వర్షాకాలంలో సాధారణ అలసట సహజమే. కానీ ఈ నీరసం రెండు వారాలకు పైగా ఉంటే లేదా జ్వరం, బరువు తగ్గడం, ఆయాసం, తీవ్రమైన బలహీనత వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. శక్తిని పెంచుకోవడానికి ఎలాంటి ఆహార మార్పులు చేసుకోవాలి? శక్తిని పెంచుకోవడానికి ఎలాంటి ఆహార మార్పులు చేసుకోవాలి?

**సమతుల్య ఆహారం:** తాజాగా వండిన పప్పు ధాన్యాలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. ఐరన్, విటమిన్ బి, విటమిన్ డీ పుష్కలంగా ఉండే ఆహారాలు శక్తినిస్తాయి.

**ద్రవ పదార్థాలు:** దాహం వేయకపోయినా క్రమం తప్పకుండా నీరు, పప్పుచారు, వెచ్చని సూప్‌లు, మజ్జిగ లేదా కొబ్బరిబోండాలు తాగాలి.

ఆరోగ్యకరమైన స్నాక్స్: వేయించిన నూనె పదార్థాలకు బదులుగా గుప్పెడు పప్పులు/నట్స్ (బాదం, జీడిపప్పు, వేయించిన శనగలు) లేదా తాజా పండ్లు తినాలి. ఒకేసారి ఎక్కువగా తినకుండా, తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు తింటే రోజంతా శక్తి స్థిరంగా ఉంటుంది.

**డీప్ ఫ్రై, జంక్ ఫుడ్:** నూనెలో వేయించిన పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనివల్ల కడుపు బరువుగా అనిపించి బద్ధకం పెరుగుతుంది.

చక్కెర పదార్థాలు: ఎక్కువ తీపి పదార్థాలు, కూల్ డ్రింక్స్ వల్ల శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా పెరిగి మళ్లీ అంతే వేగంగా పడిపోతాయి, దీనివల్ల తీవ్రమైన నీరసం వస్తుంది.

**నిల్వ ఉంచిన/స్ట్రీట్ ఫుడ్:** వర్షాకాలంలో బ్యాక్టీరియా వేగంగా వ్యాపిస్తుంది. కాబట్టి బయట కట్ చేసి ఉంచిన పండ్లు, సలాడ్లు, నిల్వ ఉంచిన ఆహారం తినకూడదు.

కాఫీ, టీ, ఆల్కహాల్: పరిమితికి మించి టీ, కాఫీలు తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య వచ్చి నిద్రకు భంగం కలుగుతుంది.

వర్షాకాలపు అలసటను జయించడానికి రోజువారీ చిట్కాలు

వర్షాకాలపు అలసటను జయించడానికి రోజువారీ చిట్కాలు

రోజూ 7 నుంచి 9 గంటల నాణ్యమైన నిద్ర ఉండేలా చూసుకోండి.

బయటకు వెళ్లలేకపోయినా ఇంట్లోనే యోగా, తేలికపాటి వ్యాయామాలు లేదా నడక సాధన చేయండి.

మేఘాలు విడిపోయి ఎండ వచ్చినప్పుడు కాసేపు సహజమైన సూర్యకాంతిలో గడపండి. ఆహార పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత పాటించడం వల్ల ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉండొచ్చు.

## ముఖంపై మొటిమలు , నల్ల మచ్చలు తగ్గడానికి తులసి...

*ముఖంపై మొటిమలు, వాటి తర్వాత మిగిలే నల్లటి మచ్చలు తగ్గించు కోవడానికి ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తుల కోసం వెతుకుతు న్నారా? అయితే మీ ఇంట్లోనే పెరిగే తులసి మొక్కను ఒకసారి గుర్తు చేసుకోండి. భారతీయ సంప్రదా యంలో పవిత్రమైన మొక్కగా భావించే తులసికి ఆరోగ్య ప్రయోజనాలతో పాటు చర్మ సంరక్షణ లోనూ ప్రత్యేక స్థానం ఉంది. మొటిమలు, డార్క్ స్పాట్స్ కోసం తులసితో ఎలాంటి ఫేస్ ప్యాక్‌లు వేసుకో వచ్చు? వాటిని ఎలా ఉపయోగించాలి? అనే విష యాలను ఈ స్టోరీలో తెలుసుకుం దాం...*

తులసిలోని ఔషధ గుణాలు చర్మానికి ఇన్‌స్టెంట్ గ్లో ఇస్తుంది. ముఖ్యంగా మొట మలు, అధిక జిడ్డు, చర్మంపై పేరుకుపోయే మురికి వంటి సమస్యలను నివారించడా నికి తులసి సహాయపడుతుందని అధ్య యనం పేర్కొంది. ముఖ్యంగా మొటిమలు, అధిక జిడ్డు, చర్మంపై పేరుకుపోయే మురికి వంటి సమస్యల కోసం తులసి పొడి లేదా ఆకులతో తయారు చేసే ఫేస్ ప్యాక్‌లు ఇంటి చిట్కాగా చాలామంది ఉపయోగి స్తారు. ఒక బౌల్‌లో టేబుల్ స్పూన్ తులసి పొడి, 2-3 టేబుల్ స్పూన్ల పాలు వేసి పేస్ట్‌లా చేసి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేయిండి. దీన్ని 10 నుంచి



15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి.

ఈ ప్యాక్ మీ ముఖాన్ని కాంతివంతంగా మారుస్తుంది. ఈ ప్యాక్ చర్మ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. జిడ్డు చర్మం ఉన్నవారికి, మొటిమల సమస్యతో బాధపడుతున్న వారికి ఈ ప్యాక్ చాలా బాగా హెల్ప్ అవుతుంది. మీరు నిరంతరం మొటిమలు, మచ్చలు మరియు నిర్జీవమైన చర్మంతో బాధపడుతుంటే తులసి, వేప ఫేస్ ప్యాక్ మీకు ఎంతో సహాయపడుతుంది. ఈ ప్యాక్ మీకు ఖచ్చితంగా కాంతివంతమైన మెరుపును ఇస్తుంది. ముఖం నుంచి అధిక నూనెను తగ్గిస్తుంది. ఒక గిన్నెలో 2 టేబుల్ స్పూన్ల తులసి పొడి తీసుకుని కొన్ని వేప ఆకులను కలపండి. మెత్తని పేస్ట్ లాగా అయ్యేవరకు రెండింటినీ మిక్సీలో వేసి పేస్ట్ చేయిండి. తరువాత 2 లవంగాలను వేసి మళ్లీ పేస్ట్‌లా చేయండి. తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 10-15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేయండి.

**ముల్తానీ మట్టి, తులసి ఫేస్ ప్యాక్**

ఈ ప్యాక్ చర్మంలోని అధిక నూనెను పీల్చుకుంటుంది. ఇది మీ చర్మాన్ని మృదువుగా, సున్నితంగా ఉంచుంది. ఈ మాస్క్ మీ చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. ఒక గిన్నెలో, ఒక టేబుల్ స్పూన్ తులసి పొడి తీసుకుని, దానికి మరో టేబుల్ స్పూన్ ముల్తానీ మట్టి కలపండి. 4-5 చుక్కల రోజ్ వాటర్ సహాయంతో కలపండి.

## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' అతి పెద్ద పరిశోధన కేంద్రం

**హైదరాబద్, బ్యూరో (సింగిడి):** గ్లోబల్ దిగ్గజ బయోటెక్నాలజి సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది. అంతకు ముందు శ్రీధర్ బాబుతో బేటీ అయిన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. సమావేశానంతరం యామ్జెన్ ఇండియా ఎండీ



నవీన్ గుళ్లపల్లి, తెలంగాణా ప్రభుత్వ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జెనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశోధన కేంద్రంలో స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. యామ్జెన్ ఇటీవల 3 వేల మంది ఉద్యోగులతో అతి పెద్ద జిసిసి ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఔషధ రంగ దిగ్గజ కంపెనీలు తెలంగాణా పట్ల అపార విశ్వాసం కనబర్చడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌవరమని ఆయన అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం ఒక ముఖ్యమైన వేదికగా మారడం పట్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు. ఉద్యోగ అవకాశాల్లో ఇక్కడి యువతకు ప్రాధాన్యతనిచ్చి నియామకాలు జరపాలని యామ్జెన్ యాజమాన్యానికి ఆయన సూచించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి చెందిన ఎకోసిస్టమ్ కారణంగా తెలంగాణ ప్రపంచ లైఫ్ సైన్సెస్ సంస్థలకు కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన అన్నారు. దాదాపు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, ఇన్‌ఫ్లమేషన్, శ్వాసకోశ వ్యాధులు, అరుదైన వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు వినూత్న చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. ఎంఓయు కార్యక్రమంలో పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్, యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, ఇడి శ్రీను కొసరాజు, అనుమిత తదితరులు పాల్గొన్నారు.




## ప్లాస్టిక్ నోట్లు వచ్చేస్తున్నాయ్.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

మన దేశంలో ప్లాస్టిక్ నోట్లకు మార్గం సుగమం అయింది. ఫీల్డ్ ట్రయల్స్‌లో భాగంగా చలామణిలోకి రూ. 10, రూ. 20 పాలిమర్ నోట్లను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అతి త్వరలో ఎంపిక చేసిన నగరాల్లో ఈ నోట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ క్రమంలో పాత నోట్లు రద్దు చేస్తారా? అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి దానికి సమాధానం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం రండీ. భారత దేశంలో త్వరలోనే ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు చలామణిలోకి రానున్నాయి. రూ. 10, రూ. 20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను ఫీల్డ్ ట్రయల్స్ (క్షేత్రస్థాయి పరిశీలన) ప్రాతిపదికన ప్రవేశపెట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ప్లాస్టిక్ నోట్లకు సంబంధించిన వివరాలు, పేపర్ నోట్లు రద్దు వంటి అంశాలను తెలుసుకుందాం. దేశంలో కరెన్సీ నోట్లకు సంబంధించి కీలక మార్పులు రానున్నాయి. రూ. 10, రూ. 20 విలువ గల పాలిమర్ నోట్లకు కేంద్రం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఈ రెండు నోట్లను చెరో 100 కోట్ల నోట్ల చొప్పున (2 బిలియన్ నోట్లు) చలామణిలోకి తీసుకురావడానికి ఆమోదం తెలిపినట్లు తెలిపారు.

## సడెన్ షాకిచ్చిన ప్రభుత్వ బ్యాంక్




**దేశంలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా తమ కస్టమర్లకు సడెన్ షాకిచ్చింది. వివిధ రుణాలకు లింక్ అయి ఉండే బెంచ్ మార్క్ వడ్డీ రేట్లు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ లెండింగ్ రేటును ఏకంగా 10 బేసిస్ పాయింట్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 12వ తేదీ నుంచే పెంచిన వడ్డీ రేట్లు అమలులోకి రానున్నాయి. దీంతో ఈఎంఐల భారం పెరగనుంది. ఆ వివరాలు తెలుసుకుందాం.**

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా (ధీఖఅనిూట ధీఖతీశీఖ) తమ రుణ గ్రహీతలకు సడెన్ షాక్ ఇచ్చింది. ఫండ్స్ ఆధారిత మార్జినల్ కాస్ట్ లెండింగ్ రేటును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రత్యేకించి 3 నెలల కాల పరిమితి గల ఎంసీఎల్ఆర్ (వీజూ=) రేటును సవరించింది. 3 నెలల ఎంసీఎల్ఆర్ రేటును 10 బేసిస్ పాయింట్ల మేర పెంచడంతో ఈ రేటు 8.30 శాతానికి పెరిగినట్లు తెలిపింది. పెంచిన ఈ వడ్డీ రేట్లు ఆగస్టు 12, 2026 నుంచి అమలులోకి వస్తాయని బ్యాంక్ తెలిపింది.


కొత్త వడ్డీ రేట్లు ఇవే

బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రస్తుతం కేవలం 3 నెలల ఎంసీఎల్ఆర్ రేటును 8.20 శాతం నుంచి 8.30 శాతానికి పెంచుతున్నట్లు తెలిపింది. మిగిలిన కీ ఎంసీఎల్ఆర్ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు తెలి పింది. దీంతో ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 7.85 శాతం వద్ద స్థిరంగా ఉంది. అలాగే నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 7.95 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.50 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 8.75 శాతం వద్ద ఎలాంటి మార్పు చేయలేదు.

కస్టమర్లపై ప్రభావం

3 నెలల ఎంసీఎల్ఆర్ బెంచ్ మార్క్‌తో ముడిపడి ఉండే గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ఈ వడ్డీ పెంపు ప్రభావం పడనుంది. ఆయా రుణ గ్రహీతల రీసెట్ తేదీ రాగానే వారి నెలవారీ ఈఎంఐ లేదా రుణకాల పరిమితి స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. మీ రుణం ఎంసీఎల్ఆర్ ఆధారిత వడ్డీ రేటుతో లింక్ అయి ఉందోలేక ఆర్‌బీఐ రెపో రేటు ఆధారిత ఈబీఎల్ఆర్/ఆర్ఎల్ఎల్ఆర్ తో లింక్ అయి ఉందో బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్ ద్వారా చెక్ చేసుకోవాలి. దీని ద్వారా ఈ మార్పు మీ లోన్ పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకోవచ్చు. అయితే, ఈ వడ్డీ రేట్ల మార్పు అనేది ఫ్లోటింగ్ రేట్ వడ్డీ ఎంచుకున్న వారికి, కొత్తగా రుణాలు తీసుకునే వారికి వర్తిస్తుంది. ఫిక్స్‌డ్ వడ్డీ రేటుతో తీసుకున్నవారిపై ఎలాంటి ప్రభావం ఉండదని గమనించాలి. ఏదైనా సందేహం ఉంటే వెంటనే రుణం ఇచ్చిన బ్యాంక్ బ్రాంచీకి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకోవచ్చు.

## గుడ్‌న్యూస్.. తగ్గిన బంగారం ధరలు



**పసిడి ప్రియులకు శుభవార్త. దేశీయ మార్కెట్లో బంగా రం ధరలు తగ్గాయి. అయితే, వెండి రేట్లు మాత్రం స్థిరంగానే ఉన్నాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు అంచనాలు, డాలర్ విలువ వంటివి పసిడి రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. రెండు రోజులు స్థిరంగా కొనసాగిన తర్వాత ఇవాళ ధరలు దిగిరావడం గమనార్హం. ఈ క్రమంలో ఆగస్టు 11వ తేదీన హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో గోల్డ్, సిల్వర్ రేట్లు తెలుసుకుందాం.**

బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి అదిరే శుభవార్త. గత వారంలో వరుసగా పెరుగుతూ బెంబేలెత్తించిన పుత్తడి ఈవారం కాస్త ఊరట కల్పిస్తోంది. ఈ వారం ప్రారంభంలోనే పసిడి పరుగులకు బ్రేక్ పడింది. ఈరోజు దేశీయంగా బంగారం ధరలు స్వల్పంగా దిగివచ్చాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరగడం, హోర్ముజ్ జల సంధిపై అనిశ్చితు కొనసాగడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు, డాలర్ విలువ వంటి కీలక అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. డాలర్ విలువ పెరిగి, బాండ్ ఈల్డ్స్ పెరగడంతో ఇన్వెస్టర్లు పసిడి నుంచి అటువైపు మళ్లినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బంగారం ధరలు తగ్గాయి. అయితే వెండి స్థిరంగానే ఉంది. హైదరాబాద్, విజయవాడ బులియన్ మార్కెట్లలో ఆగస్టు 11వ తేదీన బంగారం, వెండి రేట్లు తెలుసుకుందాం.

అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు

అంతర్జాతీయ బులియన్ మార్కెట్ల పసిడి ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగాయి. ఈరోజు స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు ఏకంగా 70 డాలర్లు పెరిగింది. దీంతో ఔన్స్ బంగారం రేటు 4411 డాలర్ల వద్దకు చేరుకుంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 3.65 శాతం మేర పెరిగి 66 డాలర్ల స్థాయికి చేరుకుంది.

## చెవి సమస్యను నిర్లక్ష్యం చేస్తే వినికిడి శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం

**మెడికవర్ హాస్పిటల్స్ ఈఎన్ టీ సర్జన్ డా. అలోక్ ఎన్. రాఠి**



**నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి) :** చెవిలో చీము కారడం, తరచూ చెవి నొప్పి రావడం, వినికిడి తగ్గడం వంటి లక్షణాలను సాధారణ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయ కూడదని మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్‌కు చెందిన ఈ ఎన్ టీ సర్జన్ డా. అలోక్ ఎన్. రాఠి సూచించారు. చెవిలో చీము కారడం వెనుక ఇన్ఫెక్షన్, మధ్య చెవిలో ఇన్ఫెక్షన్, చెవిపొరలో రంధ్రం లేదా ఇతర చెవి సంబంధిత సమస్యలు ఉండవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా సమస్య పదేపదే వస్తున్నా లేదా చాలా కాలంగా కొనసాగుతున్నా తప్పనిసరిగా ఈ ఎన్ టీ నిపుణుడిని సంప్రదించి చెవిని పరీక్షించించుకోవా లని సూచించారు. చెవిలో చీము కారుతున్న సమయంలో వైద్యుల సలహా లేకుండా నూనె, చెవి డ్రాప్స్ లేదా ఇతర పదార్థాలు వేయడం వల్ల సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు. సరైన కారణాన్ని గుర్తించిన తర్వాతే తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్‌లో చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలకు ఆధునిక వైద్య సదుపాయాలతో సమగ్ర సేవలు అందు బాటులో ఉన్నాయని డా. అలోక్ ఎన్. రాఠి తెలిపారు. రోగి సమస్యను బట్టి వివరమైన ఈ ఎన్ టీ పరీక్షలు, వినికిడి పరీక్షలు, ఆధు నిక డయాగ్నస్టిక్ సదుపాయాలు అవ సరమైన శస్త్రచికిత్సా చికిత్సలు అందిస్తు న్నట్లు పేర్కొన్నారు. అవ సరమైన రోగులకు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, ఐ సి యూ, క్రిటికల్ కేర్, 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందు బాటులో ఉండ టం వల్ల సంక్లిష్ట మైన కేసులకు కూడా సమగ్ర వైద్యం అందించే అవకాశం ఉందన్నారు.

చెవిలో చీము కారడం చిన్న విషయం కాదు

చెవిలో చీము కారడం, వినికిడి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా ఈ ఎన్ టీ నిపుణుడిని సంప్రదించాలి. తొలిదశలోనే సమస్యను గుర్తించి చికిత్స అందిస్తే వినికిడి సమస్యలు మరింత తీవ్రం కాకుండా నివారించే అవకాశం ఉంటుంది" అని ఆయన తెలిపారు.

**పిల్లల విషయంలో మరింత అప్రమత్తత అవసరం**

పిల్లలకు తరచుగా చెవి ఇన్ఫెక్షన్లు రావడం, చెవిలో చీము కారడం, పిలిచినా స్పందించకపోవడం, టీవీ లేదా మొబైల్ శబ్దాన్ని ఎక్కువగా పెట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. అలోక్ సూచించారు. పిల్లల వినికిడి సమస్యలను ముందుగానే గుర్తించడం వారి మాట్లాడే సామర్థ్యం, చదువు సాధారణ అభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు.

ప్రభాతవన సింగిడి తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi బుధవారం 12-8-2026

# బోనాల వేడుకల్లో అమ్మవారిని దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్, (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని గురుమూర్తి నగర్, శ్రీరామ్ నగర్, రంగారెడ్డి నగర్, ఐడీఏ జీడిమెట్ల, సూరారం, టు బిహెచ్‌కె కైజర్ నగర్ ప్రాంతాల్లోని శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తిభావానికి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 10న జరిగే జైల్ భరోను జయప్రదం చేయండి

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దాం, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం
బలిసంగారెడ్డిలో 2కె రన్ ప్రారంభంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):** బీజేపీ కార్పొరేట్ అనుకూల రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా "ఆగస్టు 10న జరిగే జైల్ భరో" ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. ఈరోజు సంగారెడ్డిలో సీఐటీయూ యంగ్ వర్కర్స్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరిగే జైల్ భరో జయప్రదానికై 2కె రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చుక్క రాములు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దాం మని, రాజ్యాంగాన్ని రక్షించుకుందామని పిలుపునిచ్చారు. ఎంతో పోరాటయోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్ర్యాన్ని సంపదను సార్వభౌమత్వాన్ని విదేశీ సంస్థలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం తాకట్టు పెడుతోందని ఆయన దుయ్యబట్టారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాడాలని అన్నారు. అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మికులకు కార్మిక చట్టాలను ఒక్క కలం తోటే 29 చట్టాలను రద్దుచేసి వాటిస్థానంలో నాలుగు కోడ్స్ గా తీసుకురావడం అంటే కార్మికులకు వారి మౌలిక హక్కులను పూర్తిగా హరించడమే అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా సుమారు సంఘటిత అసంఘటిత కార్మికులకు నష్టం వాటి విధానాలని అవలంబిస్తున్న బిజెపి మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణకు కార్మికులు కర్షకులు విద్యార్థులు మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున బిజెపి పాలనకు చరమగీతం పాడితే తప్ప ఈ విధానాలను తిప్పి కొట్టలేమన్నారు. అందుకోసం ఆగస్టు 10న జరగనున్న జైలు భరో కార్యక్రమంలో పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి మల్లేశం, జి సాయిలు, ఉపాధ్యక్షులు బాగారెడ్డి, స్టీరింగ్ కమిటీ సభ్యులు నరేష్ మోహన్ రాజు శ్రీధర్ యాదయ్య మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతోషంగా ఉండాలి

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**రాజేంద్రనగర్, (సింగిడి):** నార్సింగి సర్కిల్ నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ మైసమ్మ గుడి వద్ద బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్పీకర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు స్పీకర్ తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కిరణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అఫ్జల్ షా ఖాన్, రాజు, రవికాంత్, నరేందర్, శ్రీనివాస్, ఎర్రోళ్లవేణు, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎలమంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో మురిసిపోయింది.

# సమస్యలకు కేంద్రంగా దుగ్గొండి సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో
ఎక్కడ చూసినా చెత్తాచెదారాలు
వాటర్ ట్యాంక్ ల వద్ద
పేరుకుపోయిన నాచు
గాలికి వదిలేసిన విద్యార్థుల ఆరోగ్యం
విద్యార్థుల బాగోగులు చూడాల్సిన
ఉపాధ్యాయులే
కాంట్రాక్టర్కు సహకరిస్తారు..!
సమయానికి శుభ్రం
చేయని వాటర్ ట్యాంక్..?
ప్రిన్సిపల్ అండతో విధుల
దుర్వినియోగం చేస్తున్న
ఒక మహిళ వర్కర్..?
డ్యూటీకి బదులుగా భర్తతో ఫోర్డర్
సంతకాలు..?



**నర్సంపేట (సింగిడి):** వరంగల్ జిల్లా సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ దుగ్గొండి హాస్టల్ ను ప్రస్తుతం చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రైవేట్ బిల్డింగ్లో నిర్వహిస్తున్నారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో హాస్టల్ లో కలుషిత వాతావరణం కనపడుతుంది. ఎక్కడ చూసినా పేపర్ ప్లేట్స్, వాటర్ గ్లాసులు, చెత్త, చెదారాలతో నిలిచిపోయింది. ఇదేమి అని అడుగుతే నిర్లక్ష్య సమాధానాలు చెప్తు తున్నారు. ఇది ఇలా ఉండగా విద్యార్థులు నిత్యం అవసరాల కోసం వాడుకునే వాటర్ ట్యాప్ ల వద్ద పాకురు పేరుకుపోయి ప్రమాదకరంగా మారాయి దానిని పాటించుకున్న లేదు అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్యాలను, భవిష్యత్తును గాలికి వదిలేస్తు పిల్లలకు పాఠాలు చెప్పడంలో కంటే ఇతర విషయాలపైనే మక్కువ చూపిస్తున్నారు. విద్యార్థులకు సమయానికి అన్ని వసతులు చేకూరేలా చూడాల్సిన ఉపాధ్యాయులు కాంట్రాక్టర్ కు సహకారాలు అందించు కుంటూ విద్యార్థుల ఆరోగ్యాలను భవిష్యత్తును గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అయితే వాటర్ ట్యాంక్ సమయానికి శుభ్రం చేయకపోగా వాటర్ ట్యాంక్ లో ప్రమాదకర స్థాయిలో నాచు పేరుకుపోయి నీళ్ల అశుభ్రంగా మారాయని సమాచారం. ఇద్దరు మహిళా అటెండర్లు, ఇద్దరు మహిళా వాచ్మెన్లు మొత్తం నలుగురు మహిళా వర్కర్లు ఉన్నారు అందులో పై అధికారులకు తెలియకుండా ప్రిన్సిపల్ అండదండలతో మార్చ్ నెల నుండి ఒక వర్కర్ విధులకు హాజరు కాకుండా తన భర్తతో రిజిస్టర్లో నకిలీ సంతకాలు చేస్తున్నట్లు సమాచారం ఈ విషయం గురించి పై అధికారులను వివరణ కోరగా మాకు ఈ విషయం పై ఎటువంటి సమాచారం లేదు అంటు బదులిస్తున్నారు.






# గిరిజన సంక్షేమ గురుకులాల్లో పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల నియామకం

అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం
గిరిజన సంక్షేమ గురుకుల
రీజినల్ కోఆర్డినేటర్ నాగార్జున రావు



**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):** సంగారెడ్డి జిల్లా పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026--27 విద్యా సంవత్సరానికి తాత్కాలిక ప్రాతిపదికన (పార్ట్‌టైమ్) ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా పనిచేయడానికి అర్హత కలిగిన, ఇంగ్లీష్ మీడియంలో బోధించగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ నాగార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు.

**డిగ్రీ లెక్చరర్ పోస్టులు:** సంగారెడ్డి డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, బోటనీ, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

**జూనియర్ లెక్చరర్ పోస్టులు:** ప్రతిభా జూనియర్ కళాశాల (బాలుర)లో కామర్స్, మానూర్ ఎట్ కరస్ గుత్తి పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలికల)లో మ్యాథ్స్, నారాయణఖేడ్ పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలుర)లో జువాలజీ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు.

**పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (పిజిటి) పోస్టులు:** సిర్గాపూర్ పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలికల)లో మ్యాథ్స్, కాంట్రి పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలుర)లో ఫిజికల్ సైన్స్, బయో సైన్స్, సోషల్ స్టడీస్, మానూర్ ఎట్ కరస్ గుత్తి పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలికల)లో సోషల్ స్టడీస్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

**(టీజీటీ) పోస్టులు:** నారాయణఖేడ్ పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలుర)లో ఇంగ్లీష్, కాంట్రి పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలుర)లో ఇంగ్లీష్, సోషల్ స్టడీస్, జిన్నారం పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలుర)లో మ్యాథ్స్, మానూర్ ఎట్ కరస్ గుత్తి పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలికల)లో మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. మానూర్ ఎట్ కరస్ గుత్తి పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలికల)లో సోషల్ స్టడీస్‌లో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా జిన్నారం పాఠశాల ఓ జూనియర్ కళాశాల (బాలుర)లో స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పోస్టు ఒక్కటి ఖాళీగా ఉందని పేర్కొన్నారు.

**విద్యార్హతలు..** డిగ్రీ లెక్చరర్ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి. అదే సబ్జెక్టులో పీహెచ్.డి./ఎన్ ఈ టి/ఎస్ ఈ టి కలిగిన అభ్యర్థులకు వరుసగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి. టిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీతో పాటు బిఈడి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ (PD) పోస్టుకు ఏదైనా డిగ్రీతో పాటు బీపీఈడీ /ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 11న ఉదయం 9.00 గంటలకు రీజనల్ కోఆర్డినేటర్, గిరిజన సంక్షేమ గురుకులాల కార్యాలయం, మానసాహిల్స్, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు జిరాక్స్ సెట్లతో డెమో, ఇంటర్వ్యూకు హాజరు కావాలని రీజనల్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు తెలిపారు. బాలికల విద్యాలయాల్లో కేవలం మహిళా అభ్యర్థులకు మాత్రమే అవకాశం కల్పించబడుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు బి ఓ కె -- సంగారెడ్డి జిల్లా: 9849237238 నంబర్‌లో సంప్రదించాలని గిరిజన సంక్షేమ గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ నాగార్జున రావు సూచించారు.

మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో

# కుక్కల బెడద..

ప్రయాణికుల భయం.. భయం!



**మంచిర్యాల, (సింగిడి):** రైలు ఎక్కేందుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులకు ఇప్పుడు రైలు ప్రయాణం కంటే స్టేషన్ పరిసరాల్లో సంచరిస్తున్న కుక్కలే భయపెడుతున్నాయి. గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు, చిన్నారులతో వచ్చే కుటుంబాలు కుక్కలను చూసి భయపడుతున్నారు. రైలు కోసం వేచి ఉండే సమయంలో కుక్కలు ఒక్కసారిగా వెంటపడటం, మొరగడంతో ప్రయాణికులు ఉలిక్కిపడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం నెలకొంది. అధికారులు స్పందించి మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల్లో కుక్కల బెడదను నియంత్రించి, ప్రయాణికులకు భద్రత కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## కార్మికుల కదనభేరి.. నేడు జైల్‌భరో

కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ సమరశంఖం
రూ.26 వేల కనీస వేతనం కోసం... ఇక సమరమే
సిఐటీయూ కన్వీనర్ తాండ్ర అంజయ్య పిలుపు



**సుల్తానాబాద్, (సింగిడి):** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసనగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు తాండ్ర అంజయ్య, మాతంగి రాజమల్లులు కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పెద్ద సంఖ్యలో కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై తమ నిరసనను చాటాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, వీసీ రాంజీ పేరున రద్దు చేయాలని, 2023 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతు వ్యతిరేక విదేశీ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను హరించే విధానాలను కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని కార్మి కులు స్పష్టం చేశారు. జైల్‌భరో కార్యక్రమంలో కార్మికవర్గం ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, కో-కన్వీనర్ మాతంగి రాజమల్లు, రైస్‌మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నోపు ల బ్రహ్మచారితో పాటు ప్రసాద్, కిరణ్, హరికిషన్, శంకర్, తిరుపతి, స్వామి, మహేందర్, అశోక్, రమేష్, సురేష్, వెంకటేష్, శీను, లారీ డ్రైవర్లు తిరుపతి, మంజూర్, కిరణ్‌దాస్ పాల్గొన్నారు.

# పాపం పసివాడు.. మానవీయ కోణం..

పిల్లి కోసం అట్ట గూడు కట్టాడు..
తన మట్టి గూడు వదిలి వెళ్ళిపోయాడు

**నారాయణపేట మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో జరిగిన ఈ విషాద ఘటన ప్రతి ఒక్కరి గుండెను పిండివేస్తోంది. అమాయకత్వం, జంతువులపై అపరిమితమైన ప్రేమ కలిగిన ఒక ఎనిమిదేళ్ల పసివాడి ఆశలు, ఆకాంక్షలు ఆ నిమిషంలో మునిగిపోవడం తీరని శోకం. ఆ మూడవ తరగతి చిన్నారి రంజిత్ అమర ప్రేమను, అతడు మనకు వదిలివెళ్లిన టీపీ జ్ఞాపకాలను మానవీయ కోణంలో ఆవిష్కరించే కథనం మీ ముందుంచుతుంది "నిజం ప్రతిక".**

**- నారాయణపేట ప్రతినిధి, (సింగిడి)**



యకపు మూడవ తరగతి విద్యార్థి రంజిత్ లోకాన్ని విడిచివెళ్లిన తీరు ఎక్లాస్పూర్ గ్రామాన్ని కంటతడి పెట్టించింది.

**పిల్లి కోసం అట్టగూడు కట్టిన చిన్నారి... కాలం తీరి పైలోకానికెళ్లాడు!**

పేరులో 'రంజిత్'... పరుగులో 'విజయం' సాధించాలని ఆ తల్లిదండ్రులు ఆశగా పేరు పెట్టుకున్నారు. తమ పేదరికం తీరి, కష్టాలు తప్పుతాయని, కంటికి రెప్పలా పెంచుకుంటున్న కొడుకు పెద్ద చదువులు చదివి ఊరికే వెలుగు తెస్తాడని గురునాథ్, సంగీత దంపతులు కలలు కన్నారు. కానీ, ఆ విధాత రాసిన రాత ముందు ఆ కన్నుల వెలుగు ఆరిపోయింది. పాముకాటుకు గురై అమా

**ఆ చిన్నారి హృదయం ఎంత విశాలమైనదో...**

రంజిత్ ది మట్టి ఇల్లే కావచ్చు, కానీ ఆ చిన్నారి మనసు బంగారం. ఇంటి ఆవరణలో ఆడుకునే ఒక చిన్న పిల్లిపిల్లను దత్తత తీసుకున్నాడు. దానికి వర్షం తగలకూడదు, చలి తగలకుండా ఉండేందుకు తన చేతులతో ఒక అట్టపెట్టెను సేకరించి దానికి రెండు ముచ్చటైన కిటికీలు, రెండు చిన్న తలుపులు తయారు చేశాడు. ఉదయం పాఠశాలకు వెళ్లే ముందు ఆ పిల్లిపిల్లను భద్రంగా ఆ గూటిలో ఉంచి, బడి నుంచి రాగానే దానికి అన్నం పెట్టి, దానితోనే తన లోకాన్ని మరచిపోయి ఆడుకునేవాడు. స్కూలు నుండి వచ్చి (హోమ్‌వర్క్) పూర్తికాగానే ఆ పిల్లితో కాలక్షేపం చేస్తూ, దానికి ఆప్యాయతను పంచడం రంజిత్ కు అలవాటు. ఊరిలోని ప్రతి చిన్నారికీ రంజిత్, ఆ పిల్లిపిల్లల మధ్య ఉన్న అనుబంధం బాగా తెలుసు.



**కన్నీళ్లు పెట్టిస్తున్న తల్లిదండ్రుల ఆవేదన**

"వాడు కట్టిన అట్టగూటిలో ఆ పిల్లి భద్రంగానే ఉంది నాయనా... కానీ మట్టి ఇంట్లో మా బిడ్డే లేడయ్యా!" అంటూ ఆ తల్లిదండ్రులు గుండెలు విలవిలలాడేలా ఏడుస్తుంటే, ఓదార్చడం ఎవరి తరమూ కావడం లేదు. పిల్లికి నీడ ఇచ్చిన ఆ చిన్ని చేతులు... ఈ రోజు కాలం చేసిన కాటుకు మట్టిలో కలిసిపోయాడు. రంజిత్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, జంతువులపై అతడు చూపించిన కల్మషం లేని ప్రేమ, ఆ చిన్నారి జ్ఞాపకాలు ఆ గ్రామంలో ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి. అమాయకత్వానికి, అపరిమితమైన ప్రేమకు నిలువెత్తు రూపం... చిన్నారి రంజిత్‌కి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిద్దాం.



## బోనాల వేడుకల్లో నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి

**కుత్బుల్లాపూర్, (సింగిడి):** బోనాల పండుగ సందర్భంగా భౌరంపేట్‌లో ప్రత్యేకంగా ఎద్దులతో అలంకరించిన బోనాల బండి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రంగురంగుల అలంకరణలతో సిద్ధం చేసిన బోనాల బండికి భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి బోనాల బండి ఊరేగింపును ఆరంభించారు.




## సంచార జాతుల సొంతింటి కల సాకారం.. లబ్ధిదారుల హర్షం



**కోదాడ, (సింగిడి):** కోదాడ పట్టణంలోని 30వ వార్డులో నివసిస్తున్న సంచార జాతుల కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. పట్టణ ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న తమ సమస్యను పరిష్కరించి పట్టాలు అందించేందుకు చొరవ చూపిన స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ఎమ్మెల్యే, కౌన్సిలర్ ప్రత్యేక శ్రద్ధ చూపారని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు అందడంతో తమ కుటుంబాలకు స్థిరమైన భరోసా లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## 52 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు





**జమ్మికుంట, (సింగిడి):** చిన్ననాటి మధురస్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ 52సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని ఆప్యాయ ఆలింగనం చేసుకోవడంతో పాటు సంతోషంగా గడిపారు. హుజురాబాద్ లోని కాలేశ్వరం లోగల ముక్తేశ్వర స్వామి దేవాలయ డైరెక్టర్ తాటిపల్లి రాజన్న నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయికలో చిన్ననాటి మిత్రులు ఒకే చోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 30 మంది తమ తమ అనుభవాలను కుటుంబ పరిస్థితులను తెలియజేయ డంతో పాటు చిన్నతనంలో అందరూ కలిసి చేసిన చిలిపి పనులను గుర్తుకు తెచ్చుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. చాలా సంవత్సరాల తర్వాత చిన్ననాటి మిత్రులు ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం తాటిపల్లి రాజన్న మాట్లాడుతూ, 1974 సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న మిత్రులు ఒకే చోట కలుసుకోవాలని చేసిన ప్రయత్నం విజయవంతం కావడం సంతోషంగా ఉందని తెలిపారు. 52 సంవత్సరాల తరువాత అందరం కలుసుకొని ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారి అనుభవాలను పంచుకుంటూ ఆనందంగా గడిపామని ఇలాంటి అవకాశం మళ్ళీ రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ పనకంటి చందు ధనుంజయ్ రాధా కిషన్ గంగా శంకర్ రాధా కిషన్ రంగి సత్యనారాయణ ఉమాశంకర్ గట్టు సత్యనారాయణ సుధాకర్ దేవేందర్ బాపురెడ్డి సూర్య ప్రకాష్ అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం సంక్షేమంపై గళమెత్తిన ఎమ్మెల్యే

## ఇసుక కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
## ఇసుకపై నిషేధాజ్ఞలు ఎత్తు వేయాలి..
## ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట,(సింగిడి):** హుజురాబాద్ నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని మంత్రుల దృష్టికి తీసుకువెళ్ళిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దృష్టికి వీణవంక మండలంలోని కల్వల ప్రాజెక్టుకు 70 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని దానితోపాటు తనుగుల చెక్ డాం వెంటనే మరమ్మత్తులు చేపట్టి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎల్నీనో ప్రభావం వల్ల వం-షపాతం తక్కువ ఉంటుందని అధికారులు అధికారులు చెబుతున్నారని వెంటనే కన్నేపల్లి పంపులు ఆన్ చేసి హుజురాబాద్ ప్రజలకు తాగునీరు సాగునీరు అందించాలని కోరారు. కరీంనగర్ కొత్త జిల్లాలోని ప్రముఖ రామాలయంగా ఉన్న ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ అభివృద్ధికి 30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కమలాపూర్ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి 25 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినవక మండలంలోని డబుల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలకు గతంలో మంజూరు చేసిన పదుకొను కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించాలని కోరారు. జమ్మికుంట పట్టణంలో వెజ్ నాన్ వెజ్ మార్కెట్లో 80 శాతం పనులు పూర్తిగా రెండు పట్టణాలకు రెండు కోట్ల నిధులు కావాలని జమ్మికుంట పట్టణంలో 100% టాక్స్ కలెక్ట్ చేయగా ఇన్సెంటివ్ గా రావాల్సిన మూడు కోట్ల రూపాయలు ఇవ్వాలని కోరారు.

**ఇసుక దొరకక ప్రజల ఇబ్బందులు..**

నియోజకవర్గంలో ఇసుక రవాణా కారణంగా రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఉన్నప్పటికీ 1500 రూపాయలకు దొరకాల్సిన ఇసుక 7500 వరకు విక్రయిస్తున్నారని మంత్రులను దృష్టికి తీసుకువెళ్లారు. పెద్దపల్లి మానకొండూరు నియోజకవర్గం మాదిరిగా హుజురాబాద్ నియోజకవర్గంలోనూ ట్రాక్టర్లు ఆన్లైన్ విధానం లేకుండా ఇసుక తరలింపుకు అనుమతులు కల్పించాలని కోరారు. నియోజకవర్గంలోని మానేరు పరివాహక ప్రాంతాల నుండి నియోజకవర్గం పరిధి లోపల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక రవాణా చేసేందుకు అధికారులు అనుమతించాలని చెక్పోస్టులు ఎత్తేసి ఇసుకను చౌక ధరకు అందేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇసుక దొరకక ఇందిరమ్మ ఇండ్లకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని 7500 రూపాయలు పెట్టి ఇసుకను కొనలేక లబ్ధిదారులు ఇబ్బం దులు పడుతున్నారని నియోజకవర్గం దాటి ఇసుక రవాణా జరిగితే కేసులు నమోదు చేయాలని నియోజక వర్గం పరిధి లోపల ఇసుకకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

**దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలి..**

హుజురాబాద్ నియోజకవర్గంలో పెండింగులో ఉన్న దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయాలని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు సైదాబాద్ జిల్లా పట్టాలను తిరిగి ఇవ్వాలని హుజురాబాద్ మీడియా మిత్రులకు గతంలో ఇచ్చిన పట్టాలను రద్దు చేశారని వాటిని తిరిగి ఇవ్వాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రద్దు చేసిన కొన్ని ప్రొసీడింగ్స్ కూడా పునరుద్ధరించాలని కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కలెక్టర్లు అధికా రులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**జమ్మికుంట, (సింగిడి):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదివారం రోజున పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులచే తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక పండగ అయిన బోనాల పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలాగా ప్రతి గ్రామశీలో బోనాల పండుగ చాలా ప్రాచుర్యం పొందిందని అలాగే పట్టణాలలో కూడా అందరూ చాలా ఘనంగా నిర్వహించు కుంటున్నారని అందులో భాగంగా ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ఉపాధ్యాయ బృందం బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు బోనం ఏర్పాటుచేసి అ బోనాన్ని నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా విద్యార్థులు ఉపాధ్యాయులు చక్కగా నిర్వహించడం జరిగినది. ఈనాటి విద్యార్థులకు తెలంగాణ సాంప్రదాయం తెలంగాణ సంస్కృతి ప్రాచీన పండుగలు వాటి ప్రాశస్త్యం తెలియజేయాలని ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థులకు చక్కగా దోహద పడుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ ఆషాడ మాసంలో విద్యార్థులందరూ గోరింటాకును వారి చేతులకు అలంకరించుకొని మెహందీ పండుగను కూడా చాలా సంతోష భరితమైన విధానంలో నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. జయప్రకాష్, యం. సమ్మిరెడ్డి, సిహెచ్. కౌసల్య, జి. అన్నపూర్ణ, కే. సత్యం, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, జె. రాధిక రాణి, ఎం. సుధాకర్, డి. ఉమాదేవి, ఎం. స్రవంతి, యు. లక్ష్మణ చారి, ఆర్ దేవేందర్, డి. పరమేశ్వర్, వనిత, విశ్వతేజ మరియు పాఠశాల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్‌లో ఘనంగా బోనాల సంబరాలు

## సంప్రదాయ వేషధారణలతో విద్యార్థుల సందడి..
## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**కరీంనగర్, (సింగిడి):** పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆషాఢ మాస బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. హన్మంతరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యా ర్థినీ, విద్యార్థులు సంప్రదాయ బద్ధంగా బోనాలు ఎత్తుకుని, పులివేషా లు, పోతురాజుల వేషధారణతో డప్పుల మోత మధ్య ఉత్సాహంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు హన్మంతరావు ఆషాఢ మాస బోనాల చరిత్ర, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకొని వాటిని భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు కృషి చేయడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పారమిత విద్యా సంస్థల డైరెక్టర్లు రశ్మిత, వినోదరావు, వియు. ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని, నిఖిత, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో నేడే డబుల్ ఇళ్లకు శ్రీకారం

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతున్న సొంతింటి కల..
## మంత్రుల చేతుల మీదుగా పంపిణీ ఇండ్ల పట్టాలు



**జమ్మికుంట (సింగిడి)::** సొంతింటి కల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కల నెరవేరే సమయం ఆసన్నమయింది. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా పేదలకు డబుల్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కుడా మాజీ చైర్మెన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రాం రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. ఆదివారం రోజున మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించే కార్యక్రమ ఏర్పాట్లను వారు స్వయంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలు కలలు కన్న సొంతింటి స్వప్నం నేరేవేర బోయే సమయం ఇదిఅని, కమలాపూర్, మర్రిపల్లి గూడెం, గూడూరు గ్రామాల పరిధిలోని లబ్ధిదారులకు డబుల్ ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని, వాటితో పాటు ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు నియోజక వర్గానికి 3500 ఇచ్చామని, రెండవ విడతలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి అర్హులైన పేదవారిని ఆదుకుంటా మని తెలిపారు. అనంతరం కమలాపూర్ మండల కేంద్రంలో పార్టీ జెండా గద్దె ఆవిష్కరణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కమలాపూర్ మండల అధ్యక్షుడు, భీంపల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఝాన్సీ, కమలాపూర్ ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతోనే అభివృద్ధి.. కాంగ్రెస్ గొప్పలు విడ్డూరం

## నగరానికి ప్రత్యేక పథకం ద్వారా రూ.1,000-2,000 కోట్లు తీసుకురావాలి,
## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ యాదగిరి సునీల్ రావు




**కరీంనగర్, (సింగిడి):** కేంద్ర ప్రభుత్వ పథకాలు, నిధులతో జరుగు తున్న కరీంనగర్ నగర అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా చెప్పుకుంటూ కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్ప దంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించా రు. ఆదివారం కరీంనగర్‌లోని ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు అవుతున్నా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు నగర, జిల్లా అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని ఆరోపిం చారు. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లించడాన్ని మినహాయించి, కరీంనగర్ కోసం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పథకాన్ని అమలు చేయలేదన్నారు. స్మార్ట్ సిటీ, అమృత్-1, అమృత్-2, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధి, రైల్వే వంతెన, కేంద్ర రహదారి నిధులు, పట్టణ సవాల్ నిధి వంటి పథకాల ద్వారా కరీంనగర్‌కు నిధులు కేంద్రం నుంచే వచ్చాయని తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో కేంద్రం, రాష్ట్రం చెరో 50 శాతం నిధులు సమకూర్చాల్సి ఉండగా, 46 అభివృద్ధి పనుల్లో 41 పూర్తయ్యాయని పేర్కొన్నారు. అమృత్ పథకం రెండు విడతల్లో రూ. 274 కోట్లు, మూడో విడతలో మరో రూ. 80 కోట్లు వచ్చాయని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో పట్టణ సవాల్ నిధి కింద కరీంనగర్ అభివృద్ధికి రూ. 840 కోట్లు సమకూరా యని సునీల్ రావు తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ హామీతో బ్యాంకు రుణాలు, హడ్కో ద్వారా నిధులు సమకూరుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించడాన్ని గొప్పగా చెప్పుకోవడం సరికాదన్నారు. రైల్వే వంతెన నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించినప్పటికీ భూసేకరణ పూర్తికాక పనులు ఆలస్యమవుతున్నాయని ఆరోపిం చారు. సేతుబంధన్ పథకం కింద కేంద్రం రూ. 156 కోట్లు మంజూరు చేసినా పనులు ముందుకు సాగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా వాటిని వినియోగించి పనులు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవు తోందని విమర్శించారు. కరీంనగర్ నగరానికి ప్రత్యేక పథకం రూపొందించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 1,000--2,000 కోట్లు తీసుకురావాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు సవాల్ విసిరారు. అలా నిధులు తీసుకొస్తే తమ పాలకవర్గం తరఫున ఘనంగా సన్మానిస్తామని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయకుండా, నగర అభివృద్ధికి వాస్తవంగా నిధులు తీసుకురావడంపై కాంగ్రెస్ నాయకులు దృష్టి సారిం చాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రామశివరాం, 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్, 53వ డివిజన్ కార్పొరేటర్ కొంపెల్లి శ్వేత రమణ్, 43వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం లక్ష్మి మొండయ్య గౌడ్, 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్య శ్రీనివాస్, కుంభం అనిల్, పండుగ నాగరాజ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేన



**కరీంనగర్, (సింగిడి)::** నగరంలోని వాసర గార్డెన్స్‌లో ఆదివారం జనసేన కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచ రణపై నాయకులు, కార్యకర్తలు చర్చించారు. మొదట మంచిర్యాల చౌరస్తా నుండి, బైక్ ర్యాలీ జరిగింది ర్యాలీ ప్రారంభించిన జనసేన నాయకులు డా బండారి రాజకుమార్ ర్యాలీ కోర్టు నుండి తెలంగాణ చౌక్ వరకు సాగింది చౌక్ లో అమర వీరులకు నివాళులు అర్పించిన అనంతరం కమాన్ నుండి వాసర గార్డెన్ వరకు కొనసాగింది. అనంతరం. పార్లమెంట్ స్థాయి సమావేశం ప్రారంభమైంది, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన కరీంనగర్‌లో జనసేనను మరింత బలోపేతం చేసి, తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, యువతను పెద్ద ఎత్తున పార్టీతో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య నాయకులు నేమూరి శంకర్ గౌడ్, రామ్ తల్లూరి, ఆర్.కే. సాగర్, మచ్చ సుధాకర్, కరీంనగర్ పార్లమెంటరీ సమన్వయకర్త డాక్టర్ బండారి రాజ్‌కుమార్, డాక్టర్ కృష్ణప్రియతో పాటు సీనియర్ నాయకులు కందుల రాజిరెడ్డి, కాస రాజు పటేల్, అజయ్ బబ్లు, పెంటల మహేష్, మొగిలిపాలెం రమేష్, సంజీవ్, చల్ల శివారెడ్డి, చిట్టి ఉదయ్‌కుమార్ రెడ్డి, తగరపు శ్రీనివాస్, వీర్ల శ్రీనివాస్ రావు, పొన్నాల తిరుపతి, పాతూరి వేణుగోపాల్ రెడ్డి, జంగ మహేష్, కందికట్ల స్వరూప, గుండ శకుంతల, మహదేవ్ రాజ్‌కుమార్, రేగుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై యువత అక్షర యుద్ధం చేయాలి

## కవుల కలాలు సమాజాన్ని మేల్కొలిపే అస్త్రాలుగా మారాలి : నగర మేయర్ కోలగాని శ్రీనివాస్



**కరీంనగర్, (సింగిడి):** కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన యువ కవి సమ్మేళనానికి నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కరీంనగర్ సాహిత్య చరిత్రలో తొలిసారిగా యువ కవులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వ్యసనాలకు వ్యతిరేకంగా 'యుద్ధం మొదలైంది' అనే అంశాన్ని ఎంచుకోవడం యువ కవుల సామాజిక బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. యువత అనంతమైన శక్తిసామర్థ్యాలకు ప్రతీక అని, స్నేహితుల ఒత్తిడి, క్షణికావేశం వంటి కారణాలతో మాదకద్రవ్యాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే మత్తు తాత్కాలికమైనప్పటికీ, వాటి ప్రభావం జీవితంపై శాశ్వతంగా ఉంటుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు నగరపాలక సంస్థ, పోలీసు శాఖ సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. అయితే చట్టపరమైన చర్యలతో పాటు యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడం ఎంతో అవసరమన్నారు. కత్తి కంటే కలం గొప్పదని, కవులు తమ రచనల ద్వారా యువతను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. కవిత్వం సమాజాన్ని మేల్కొలిపే శక్తివంతమైన సాధనంగా మారాలని ఆకాంక్షించారు. యువత తమ శక్తిని విద్య, క్రీడలు, కళలు, విజ్ఞానం, ఉపాధి, భవిష్యత్ నిర్మాణంపై కేంద్రీకరించాలని సూచించారు. మాదకద్రవ్య రహిత కరీంనగర్ నిర్మాణం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు కొత్త అనిల్ కుమార్, కార్యదర్శి దొమ్మాటి శంకర్, కందూరి వెంకటేశ్వర్లు, కె.ఎస్. అనంతాచార్య, బి.వి.ఎన్. స్వామి, నీలగిరి అనిత, సాయి చరణ్‌తో పాటు యువ కవులు, సాహితీవేత్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అశోక్‌నగర్‌లో ఘనంగా బోనాల వేడుకలు

### అమ్మవారికి బోనం సమర్పించిన కార్పొరేటర్ గొట్టెముక్కల ఉమారాణి వెంకటరమణ

**కరీంనగర్, (సింగిడి):** అశోక్‌నగర్‌లో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ గొట్టెముక్కల ఉమారాణి వెంకటరమణ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. డప్పుల మోత, కళాకారుల ప్రదర్శనలు, పోతురాజుల నృత్యాలతో వీధులు సందడిగా మారాయి. కార్పొరేటర్ ఉమారాణి వెంకటరమణ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా పండుగను జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. మహాకాళీ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, కాలనీ ప్రజలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దర్గా కమిటీ నూతన ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ కరీం



**జమ్మికుంట, (సింగిడి):** బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా ఆలై దర్గా కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ కు గత నెల 12వ తేదీనాడు దర్గా ముజావర్లు ఎన్నుకోగా ఆదివారం పూర్తిస్థాయి దర్గా కమిటీని నియమించడం జరిగిన ది. దర్గా కమిటీ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యదర్శిగా మొహమ్మద్ ఇమ్రాన్ హుస్సేన్, కోశాధికారిగా మహమ్మద్ సర్వర్, సంయుక్త కార్యదర్శిగా మొహమ్మద్ నయీముద్దీన్, జాఫర్, షా హుస్సేన్, జబ్బర్ సభ్యులుగా మొహమ్మద్ అల్తాఫ్ ఇమ్రాన్, ఫరీద్ బాబా, సల్మాన్, జలీల్, అలీ షరీఫ్, తాజ్, మసూద్, సమీర్, సర్వర్, గౌస్, ఖాజా పాషా, అక్రమ్ అబ్దుల్ అశు పూర్తిస్థాయి కమిటీని ఆదివారం నియమించినట్లు ఈ కమిటీ మూడేళ్ల పాటు ఉంటుందని దర్గా ముత్తవల్లి మొహమ్మద్ అక్బర్అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ తెలిపినారు. ఈ సందర్భంగా దర్గా ముతవల్లి మొహమ్మద్ అక్బర్ అలీ మాట్లాడుతూ దర్గాకు వచ్చే భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు దర్గా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని నిరంతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన నూతన కమిటీకి పిలుపునిచ్చారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి

## డీసీసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్



**కరీంనగర్, (సింగిడి): :** క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఆదివారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీ నేతృత్వంలో ప్రారంభమైన 'భారత్ ఛోడో' ఉద్యమం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక మలుపుగా నిలిచిందన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఈ ఉద్యమం ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను మరింత బలపరిచిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఉద్యమ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మాజీ జిల్లా సేవాదళ్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, అహమ్మద్ అలీ, మూల కృష్ణారెడ్డి, వంగల విద్యాసాగర్, చర్ల పద్మ, బొబ్బిలి విక్టర్, అంజయ్య గౌడ్, శ్రీకాంత్, నిహాల్, జువ్వాడి అమరేందర్ రావు, అమీర్, కుంభాల రాజ్‌కుమార్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# రెండు దశాబ్దాలైనా చెదరని స్నేహబంధం!

**ఒక్కచోట చేరిన జ్ఞాపకాలు.. వెల్లి విరిసిన ఆత్మీయత**




**మంచిర్యాల,(సింగిడి):** పాఠశాల చదువు ముగుస్తుంది.. జీవితంలో ప్రతి ఒక్కరూ ఒక్కో దారిలో పయనిస్తారు. కానీ పాఠశాల రోజుల్లో ఏర్పడిన స్నేహబంధం, గురువులతో పెనవేసుకున్న అనుబంధం మాత్రం కాలంతో చెరిగిపోదని నస్పూర్‌లోని ఎస్ఆర్ఆర్ విద్యార్థులు మరోసారి చాటిచెప్పారు. 2005 06 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో కలిసి ప్రెస్‌క్లబ్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనం గా నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వా త ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్న నాటి జ్ఞాపకాల్లోకి వెళ్లిపోయారు. అప్పటి తరగతి గది, స్నేహితులతో కలిసి చేసిన అల్లరి, ఉపాధ్యాయుల మందలింపులు, పరీక్షల సమయం లో ఎదురైన అనుభవాలు, పాఠశాల లో గడిపిన మధుర క్షణాలను ఒకరితో ఒకరు పంచు కుంటూ ఆనందంగా గడిపారు. జీవితంలో ఎంత ఎదిగినా.. పాఠశాల రోజుల జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమేనని ఈ కలయిక నిరూపించింది.

**గురువుల ఆశీస్సులు.. శిష్యుల ఆత్మీయత**

ఈ ఆత్మీయ సమ్మేళనానికి అప్పటి ఉపాధ్యాయులు మల్లయ్య, కృష్ణారెడ్డి, స్వరూప , వెంకట్ రాజాం తదితరులు హాజరై పూర్వ విద్యార్థులను ఆశీం-ర్వదించారు. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు ఇన్నేళ్ల తర్వాత కూడా తమను గుర్తు పెట్టుకుని ఆత్మీయంగా కలుసుకోవడం పట్ల గురువులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయాలు, వారి జీవిత ప్రస్థానం గురించి తెలుసుకుంటూ నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఒకే బెంచ్‌పై కూర్చున్న స్నేహితులు.. నేడు వేర్వేరు రంగాల్లో ఉన్నప్పటికీ మనసులు మాత్రం అదే పాఠశాల రోజుల దగ్గరే ఉన్నాయని భావోద్వేగంగా పంచుకున్నారు. జీవితంలో ఎన్నో బాధ్యతలు, ఎన్నో మార్పులు వచ్చినా.. పాఠశాల స్నేహం మాత్రం ఎప్పటికీ మనసులో నిలిచిపోతుందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. గురువులు–శిష్యులు ఒకే వేదికపై నవ్వులు పంచుకుంటూ, పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ గడిపిన ఈ వేడుక ప్రతి ఒక్కరి మనసులో చెరగని జ్ఞాపకంగా మిగిలిపోయింది.

# భక్తి.. బోనం.. బంధం!

**ఆదిపరాశక్తి ఆలయంలో ఘనంగా బోనాల జాతర మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు**



**మంచిర్యాల, (సింగిడి):** భక్తి భావం వెల్లివిరిసింది.. సంప్రదాయ సంస్కృతి పరిమళిం చింది.. అమ్మవారి నామస్మరణతో నస్పూర్ మార్మోగింది. నస్పూర్ లోని ఆదిపరాశక్తి ఆల యంలో బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధు కర్ దంపతులు, మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడం తో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంత రించుకున్నాయి. పోటెత్తిన భక్తజనం, కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు మోసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. డప్పుల మోత, అమ్మ వారి నామస్మరణ, భక్తుల ఆలయ ప్రాంగణం మా ర్మోగింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**సంప్రదాయానికి ప్రతీకగా బోనం**

బోనం సమర్పించడం కేవలం ఆచారం మాత్రమే కాకుండా తరతరాలుగా వస్తున్న విశ్వాసానికి, కుటుంబ క్షేమాన్ని కోరుకునే భక్తి భావానికి ప్రతీ కగా భక్తులు భావిస్తారు. ఆధునిక జీవనశైలి లోనూ యువత, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొనడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిదర్శనంగా నిలిచింది.

**మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు..**

బోనాల జాతర సందర్భంగా మేయర్ మధుకర్ దంపతులు ఆలయానికి చేరుకుని ఆదిపరాశక్తి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ నిర్వాహకులు వారికి స్వాగతం పలికారు. మేయర్ ఆధ్వర్యంలో జాతర సందర్భంగా భక్తులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పా ట్లు చేపట్టారు. భక్తుల రాకపోకలు, ఆలయ పరిస రాల్లో సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

# సుల్తానాబాద్‌లో సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్‌డే వేడుకలు

**జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి సత్యనారాయణ**



**సుల్తానాబాద్, (సింగిడి):** సూపర్‌స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు సుల్తా నాబాద్ పట్టణంలో అభిమానుల సందడి మధ్య ఘనంగా నిర్వహించారు. జిల్లా కృష్ణ పుత్ర మహేష్ బాబు అధ్యక్షుడు ఎల్లంకి సత్యనారాయ ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహేష్ బా బు అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహేష్ బాబుకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమా నులు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో జిల్లా మహేష్ బాబు యువసేన అధ్యక్షు డు కోట సురేందర్, వడ్లూరి శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు, రాజశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. మహేష్ బాబు సేవా స్ఫూర్తిని ఆదర్శం గా తీసుకుని అభిమానులు సామాజిక సేవా కా ర్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని నా యకులు ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే రామారావు పటేల్ ని సన్మానించిన గంగ పుత్రులు



**నిర్మల్ ప్రతినిధి, (సింగిడి):** లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామం లో గంగా మాత ఆలయానికి ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సరఫరా లేకపోవడం, పలు సమస్యలు ఉండడంతో సమస్యను పరిష్కరించినందుకు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భైంసా లో ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ ను శాలువా తో సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఆలయ ప్రహరీ గోడకు విధులు మంజూరు చేయిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, నాయకులు గంగారెడ్డి, పృథ్వి పటేల్, వెంగల్ రావ్ గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీరామ నామస్మరణతో మార్మోగిన రాముని పల్లి–కనుకుల..

**శ్రీరామ హృదయ కలశానికి ఘన స్వాగతం భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన**



**సుల్తానాబాద్, (సింగిడి):** పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి దివ్య సంకల్పంతో ము చ్చింతల్‌లోని శ్రీరామానుజ సహస్రాబ్ది సమతా వి గ్రహ క్షేత్రం నుంచి పంపి న శ్రీరామ హృదయకల శానికి సుల్తానాబాద్ మండలంలోని రామునిపల్లి, కనుకుల గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో ఘన స్వాగతం లభించింది. రామునిపల్లిలోని సీతారామచంద్రస్వా మి ఆలయంలో కలశానికి ప్ర త్యేక పూజలు నిర్వ హించి, అనంతరం భక్తులు నగర సంకీర్తన చేపట్టా రు. శ్రీరామ నామ స్మరణ, భజనలు, భక్తిగీతాలతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. క నుకులలోని ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వర్తించారు. అనంతరం కలశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లగా మహిళలు, భక్తులు ఐదు సార్లు "శ్రీరామ... శ్రీరామ..." అంటూ నామస్మరణ చేసి బియ్యం గింజలను కలశంలో సమర్పించారు. కుటుంబ క్షేమం, సమాజ శాంతి, ప్రజల సౌభాగ్యం, ప్రకృతి వైపరీత్యాల నివారణ కోసం ఈ కార్య క్ర మాన్ని చేపట్టినట్లు సదానందిని పది మండలాల కన్వీనర్ సాదుల సుగుణాకర్ తెలిపారు. భక్తులు సమర్పించిన బియ్యంతో కూడిన కలశాలతో చిన్న జీయర్ స్వామి వారు శ్రీరామచంద్రునికి అభిషేకం చేయను న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాజ్ఞి కులు ప్రసాదాచార్యులు, అర్చకులు కాందూరి వా సు, సర్పంచులు సబ్బన్ని రాయమల్లు, అనసూ య, కర్రె కవిత, కుమార్, రమేష్, తిరుపతి రెడ్డి, గ రిగంటి కుమార్, జిల్లా ప్రతినిధులు జువ్వాడి భా స్కరరావు, సుజాతతో పాటు పెద్ద సంఖ్యలో మ హిళలు, యువత, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొ న్నారు.

# ఆదివాసీ అభ్యున్నతికి అండగా ఉంటాం

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, (సింగిడి):** ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివాసీలు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఐబీ చౌరస్తా నుంచి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు సాగిన ర్యాలీని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. సంప్రదాయ వేషధారణలు, నినాదాలతో ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన డంతో నగరంలో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీ సమాజ సంక్షేమం, అభ్యున్నతికి అండగా ఉంటామని తెలిపారు. వారి సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలకు సమాన అవకాశాలు, గౌరవం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, కార్పొరేటర్లు, ఆదివాసీ నాయకులు, సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీ సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు





**నిర్మల్ ప్రతినిధి,(సింగిడి):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సంద ర్భంగా పట్టణంలోని టిఎన్జీవో భవనంలో ఉత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయా లు ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశా రు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఆదివాసీల ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, అస్తిత్వం, హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఆదివాసీ యువత విద్య, ఉపాధి, విభిన్న రంగాల్లో ముందుకు సాగేందుకు తగిన అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ నిహారిక, నిర్మల్ గ్రామీణ మండల తహసిల్దార్ ప్రభాకర్, నాయకులు మంద మల్లేష్, నైతం భీమ్ రావు, తొడసం శంభు, తొడసం గోవర్ధన్, ముసలి చిన్నయ్య, సాకి లక్ష్మణ్, సంచు శ్రీనివాస్, పెందోర్ మాధవ్ రావు, పి. శంకర్, సంఘపు నరసయ్య, ఈశ్వర్, సురేశ్, వివిధ సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతు లతో వెల్లివిరియాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్**

**మున్సిపల్ వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత**

**గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ బోనాలు**



**సుల్తానాబాద్, (సింగిడి):** అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు వెల్లి విరియాలని పెద్దపల్లి జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ము న్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత లు అమ్మవార్లను కోరారు. ఆషాఢ మాసాన్ని పురస్క రించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, గ్రామదేవత పోచమ్మ తల్లి బోనాల పండుగను స్థానిక గౌడ అడక్ కమిటీ ఆ ధ్వర్యంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. మహిళలు సంప్రదాయ బద్ధంగా బోనా లను నెత్తిన ఎత్తుకుని అమ్మవార్లకు సమర్పించ డంతో ఆలయ పరిస రాలు భక్తి పారవశ్యం తో మా ర్మోగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అ మ్మవార్లను దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజ లందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపం టలతో వర్ధిల్లాలని ఎల్లమ్మ–పోచమ్మ తల్లులను వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తి, ఆధ్యాత్మి కత, సంప్రదాయాల మేళవింపుగా సాగి న ఈ వే డుకలు స్థానికంగా పండుగ వాతావరణాన్ని నిం పాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ని ర్వాహకులు బోనాల వేడుకలను విజ యవంతంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో గౌడ అడక్ కమిటీ సభ్యులు పొన్నం తిరుపతి గౌడ్, కెక్కర్ల శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, సతీష్ గౌడ్, కరుణాక ర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తో పా టు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**కాగజ్ నగర్, (సింగిడి):** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని కాగజ్ నగర్ పట్టణంలో ఆదివాసీ సంఘాల నాయకులు గిరిజన పెద్దలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ఆదివాసీ నాయకులు పాల్గొని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని వారి హక్కులు చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు పోరాటయోధుల త్యాగాలను స్మరించుకుంటూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరియు హక్కుల సాధనకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ మహిళా నాయకురాలు హారిక పలువురు ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, యోధులు, గిరిజన యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మాదిగ జాతిని కించపరిచిన మాజీ ఏఎంసి ఛైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్**



**కాగజ్ నగర్, (సింగిడి):** : మాదిగ సామా జిక వర్గాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మాజీ ఏఎంసి ఛైర్మన్ గార వేణు మల్లేష్ యాదవ్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రోజున కాగజ్‌నగర్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కి ఎమ్మార్పీఎస్ బృందం వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ (ఆగస్టు 7) శుక్రవారం రోజున మాజీ ఏఎంసీ ఛైర్మన్ గార వేణు మల్లేష్ యాదవ్ తన మిత్రునితో ఫోన్ సంభాషణలో మాట్లాడుతూ మాదిగలు మనకు ఓట్లు వేయలేదు, వాళ్ళు ఏం చేసుకుంటారో చేసుకోని అంటూ మాదిగ జాతిని సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు మాదిగ వర్గం ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని, తక్షణమే ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నిట్టూరి శ్రీశైలం మాదిగ, సిర్పూ ర్ తాలూకా ఇంచార్జ్ నక్క విజయ్ మాదిగ కాగజ్‌నగర్ మండల ఇంచార్జ్ పిట్టల సత్యనారాయణ మాదిగ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి రవీందర్ మాదిగ, సిర్పూర్ మండల ఇంచార్జ్ జిల్లపల్లి మహేష్‌మాదిగ, దహేగాం మండల ఇంచార్జ్ పెంటపర్తి మధుకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ప్రజల గొంతుక.. మాకు రెండో పోలీస్ స్టేషన్ కావాలి!

**జనం పెరిగారు..నేరాలు పెరిగాయి పోలీస్ స్టేషన్ మాత్రం ఒక్కటే! పోలీసులపై భారం తగ్గాలి.. ప్రజలకు భద్రత పెరగాలి**




**మంచిర్యాల, (సింగిడి):** మంచిర్యాల పట్టణం రోజురోజుకూ విస్తరిస్తోంది. జనాభా పెరుగుతోంది.. కొత్త కాలనీలు వెలుస్తున్నాయి.. వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకుంటున్నాయి.. ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. పట్టణ శివారు ప్రాంతాలు కూడా క్రమంగా ప్రధాన పట్ట ణంలో కలిసిపోతున్నాయి. ఇంతటి విస్తరణకు అనుగుణంగా మౌలిక వసతులు పెరుగుతున్న ప్పటికీ పోలీసింగ్ వ్యవస్థ మాత్రం అదే స్థాయిలో ఉండటంపై ప్రజల్లో చర్చ మొదలైంది. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న భౌగోళిక పరిధి, నిత్యం ఎదురయ్యే ట్రాఫిక్, శాంతిభద్ర తల సమస్యలు, వివిధ రకాల ఫిర్యాదులతో పోలీసులపై పని భారం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మంచిర్యాల పట్టణానికి మరో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనే డిమాండ్ బలపడుతోంది.

**ఒక్క స్టేషన్‌పై పెరుగుతున్న భారం..**

మంచిర్యాల పట్టణ పరిధి పెరుగుతున్న కొద్దీ పోలీసుల బాధ్యతలు కూడా విస్తరిస్తున్నాయి. ఒకవైపు శాంతిభద్రతల పరిరక్షణ, మరోవైపు నేరాల నియంత్రణ, రాత్రి గస్తీ, ట్రాఫిక్ నియంత్రణ, వివిధ కార్యక్రమాలకు బందోబస్తు, కేసుల దర్యాప్తు, కోర్టు వ్యవహారాలు, ఫిర్యాదుల స్వీకరణ.. ఇలా పోలీసులకు అనేక రకాల విధులు ఉన్నాయి. ఒక్క పోలీస్‌స్టేషన్ పరిధిలోనే ఈ బాధ్యతలను నిర్వహించాల్సి రావడం వల్ల సిబ్బం దిపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో దూర ప్రాం తాలకు పోలీసులు చేరుకోవడానికి కూడా సమ యం పడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో స్పంద న సమయం మరింత కీలకంగా మారుతుంది.

**పట్టణ విస్తరణకు తగ్గట్టుగా పోలీసింగ్ అవసరం**

మంచిర్యాల ఇప్పుడు కేవలం పాత పట్టణ ప్రాంతానికే పరిమితమైన నగరం కాదు. కొత్త కాలనీలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సముదాయా లు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రధాన రహ దారుల వెంట అభివృద్ధి చెందుతున్న ప్రాంతా లతో పట్టణ పరిధి విస్తరిస్తోంది. పట్టణ విస్తరణ కు అనుగుణంగా మున్సిపల్ సేవలు, రహదా రులు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులు పెంచుతున్నట్లే శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ వ్యవస్థను కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

**నేరాల నియంత్రణకు దగ్గరలోనే పోలీస్ స్టేషన్**

ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరగాలంటే పోలీస్ వ్యవస్థ అందుబాటులో ఉండటం చాలా ముఖ్యం. సమస్య ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించగలగడం, ఫిర్యాదులను వేగంగా నమోదు చేయడం, సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం వంటి అంశాల్లో స్థానికంగా పోలీస్‌స్టేషన్ ఉండటం ఎంతో ఉపయోగకరం.

**రెండో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే..**

ప్రస్తుతం ఉన్న పోలీస్‌స్టేషన్‌పై పని భారం కొంత మేర తగ్గడంతో పాటు కొత్త స్టేషన్ పరిధిలోని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం ఉంటుంది.

**మహిళలు, వృద్ధులు, పిల్లలకు మరింత భద్రత**

పట్టణంలో మహిళలు, వృద్ధులు, పిల్లలు, ఒంటరిగా నివసించే కుటుంబాల భద్రత కూడా ముఖ్యమైన అంశం. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిర్మానుష్య ప్రాంతాలు, శివారు కాలనీలు, ప్రధాన రహదారుల నుంచి దూరంగా ఉన్న ప్రాంతాల్లో పోలీసుల గస్తీ పెరగాల్సిన అవసరం ఉంది. రెండో పోలీస్‌స్టేషన్‌తో పాటు తగినంత సిబ్బంది, పెట్రోలింగ్ వాహనాలు, రాత్రి గస్తీ బృందాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు భద్రతా భావన మరింత పెరుగుతుంది.

**ట్రాఫిక్ సమస్యకూ ఉపశమనం**

మంచిర్యాల పట్టణంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో ట్రాఫిక్ సమస్య కూడా ప్రధానంగా మారుతోంది. ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, వాణిజ్య కేంద్రాలు, విద్యాసంస్థల పరిసరాల్లో రద్దీ పెరుగుతోంది. ట్రాఫిక్ నియం త్రణతో పాటు శాంతిభద్రతల విధులు కూడా పోలీసులకే ఉండటంతో

**సిబ్బందిపై అదనపు భారం పడుతోంది..**

పోలీస్‌స్టేషన్ల విభజన జరిగితే లా అండ్ ఆర్డర్, క్రైమ్, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం ఏర్పడుతుంది.

**అత్యవసర స్పందనలో వేగం అవసరం**

ఘటన జరిగిన తర్వాత పోలీసులు ఎంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకుంటారన్నది కీలకం. ప్రమాదాలు, గొడవలు, దొంగతనాలు, మహిళల భద్రతకు సంబంధించిన ఫిర్యాదులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం విలువైనదే. పట్టణాన్ని భౌగోళికంగా రెండు ప్రధాన పోలీస్‌స్టేషన్ పరిధులుగా విభజిస్తే సిబ్బంది తమ పరిధిలోని ప్రాంతాలపై మరింత అవగాహన పెంచుకునే అవకాశం ఉంటుంది. దీంతో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టడం కూడా సులభమవుతుంది.

**సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గాలి**

పోలీసులపై పని భారం పెరగడం అనేది ప్రజల భద్రతతో నేరుగా ముడిపడి ఉన్న అంశం. ఎక్కువ పరిధి.. ఎక్కువ కేసులు.. ఎక్కువ బందోబస్తు.. పరిమిత సిబ్బంది ఉంటే ప్రతి అంశంపై సమాన స్థాయిలో దృష్టి పెట్టడం కష్టమవుతుంది.
రెండో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసి అవసరమైన స్థాయిలో సిబ్బందిని నియమిస్తే ప్రస్తుతం ఉన్న పోలీసులకు కూడా కొంత ఉపశమనం లభిస్తుంది. కేసుల దర్యాప్తు, బీట్ పోలీసింగ్, పెట్రోలింగ్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాల్లో నాణ్యత పెరిగే అవకాశం ఉంటుంది.

**కేవలం స్టేషన్ కాదు.. పూర్తి స్థాయి పోలీసింగ్ కావాలి..**

రెండో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ కేవలం కొత్త భవనం నిర్మించడానికే పరిమితం కాకూడదు. కొత్త స్టేషన్‌కు తగినంత మంది సిబ్బంది, అధికారులు, వాహనాలు, సాంకేతిక పరికరాలు, సీసీ కెమెరాల అనుసంధానం, మహిళా పోలీస్ సిబ్బంది, రాత్రి పెట్రోలింగ్ బృందాలు కూడా అందుబాటులో ఉండాలి.
అప్పుడే రెండో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరుతుంది.

**ప్రజల డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి..**

మంచిర్యాల పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్‌శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాల్సిన అవసరం ఉంది. జనాభా, పట్టణ విస్తీర్ణం, నేరాల స్వరూపం, ట్రాఫిక్ రద్దీ, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలు, పోలీస్‌స్టేషన్‌కు ఉన్న దూరం తదితర అంశాల ఆధారంగా సమగ్ర అధ్యయనం చేయాలి.
అవసరం ఉన్నట్లు తేలితే మంచిర్యాల పట్టణానికి రెండో పోలీస్‌స్టేషన్ మంజూరు చేసి, తగిన సిబ్బందిని నియమించాలి అన్నది ప్రజల అభిప్రాయం.

కార్పొరేట్ సంస్థలకి వాతస్తూ పలుకుతున్న

# నరేంద్ర మోడీ ప్రభుత్వం

-విదేశీ కంపెనీలకి తాకట్టు పెడుతున్న వ్యవసాయం
-10న జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
-రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల నాయకుల పిలుపు



**అమరచింత,(సింగిడి) :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయం భవన్ లో సిఐటియు, టి యు సి ఐ, ఏఐటీయూసీ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ప్రగతి శిలా రైతు సంఘం, ఆధ్వర్యంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మండ్ల రాజు, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ,తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొడ్ల బాల్ రెడ్డి, పరమేశ్వరచారి,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుూ అజయ్, మేకల ఆంజనేయులు, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య మాట్లాడుతూ ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈనెల 10న వనపర్తి జిల్లా కేంద్రలో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. 29 లేబర్ చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి ఏప్రిల్ ఒకటి నుంచి దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నారు , 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటలకు పని దినాన్ని తీసుకురావడం, కార్మికులకు తీరని నష్టం చేసే విధంగా ఉన్నాయని వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి 29 కార్మిక చట్టాలని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుపేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసి వీబీ రాంజీ పేరుతో ఉపాధి హామీని నీరుగార్చే విధంగా రాష్ట్రం వాటా 40% ఇస్తే కేంద్రం వాట 60% జమ చేస్తామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని గత ప్రభుత్వాలు 90% కేంద్రం నుంచి నిధులు ఇచ్చే వాళ్ళని వెంటనే విబి రాంజీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఎంఎస్పి చట్టాన్ని అమలు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. భారతదేశానికి స్వతంత్రం రాకముందు ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమని రగిలించి భారత దేశ ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వాళ్ళని ఈ దేశం నుంచి తరిమేసినరు, కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకి కారు చౌకగా ప్రభుత్వ రంగ సంస్థలను భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపాన్ని ధ్వంసం చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు ఇతర దేశాలకు చౌకగా అమ్మేయడం జరుగుతుందని అందులో భాగంగానే భారతదేశ కార్మిక వర్గాన్ని వ్యవసాయ కూలీలను రైతాంగాని పరోక్షంగా బడా కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలు తీసుకురావడం సరి అయినది కాదని ఈనెల 10న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఖండించాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో భారతదేశ ప్రజల యొక్క మౌలిక హక్కులని కాపాడడం కోసం కార్మిక వర్గాన్ని నిలబెట్టడం కోసం ఎంతటి త్యాగానికైనా కార్మిక వర్గం ముందుండి పోరాడుతుందని ఇలాంటి మోడీలను ఎంతోమందిని ఇంటికి పంపిందని అలాంటి నరేంద్ర మోడీ కార్మికులతో చెలగాటమాడుతు న్నాడని రాబోయే కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కార్మికులు కర్షకులు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యుసి ఐ జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్,ఉపాధ్యక్షులు సునిత, కవిత, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, జిల్లా కార్యదర్శి గణేష్, వ్య. కా. సా జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, జిల్లా నాయకు లు నందిమాళ్ళ రాములు, మద్దిలేటి ,తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయంతో రైతుల ఆందోళన

## సబ్‌స్టేషన్ ముట్టడి

**పాలకవీడు,(సింగిడి) :** నాగిరెడ్డిగూడెం ఫీడర్ పరిధిలో నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు గురువారం పాలకవీడు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఫీడర్ లైన్ లోపం కారణంగా విద్యుత్ తరచూ ట్రిప్ అవుతోందని ఏఈ దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఏఈ, మరమ్మతులు చేపట్టి త్వరలోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

- మిషన్ భగీరథలో లోపాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- వీబీజీ-రామ్‌జీ పనులు, జలసిరి
- కార్యక్రమాన్ని నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలి
- సమావేశంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని (సింగిడి) :**
ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని క్షేత్ర స్థాయిలో పని చేస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, ఐ.సి.డి. ఎస్,పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, నీటిపారుదల, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, ఆర్ అండ్ బీ, వీబీజీ--రామ్‌జీ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర ప్రజాప్రతినిధులు సమావేశంలో లేవనెత్తిన సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా పైప్‌లైన్ వ్యవస్థలో ఉన్న లోపాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి, అవసరమైన నిధుల మంజూరుకు కార్యాచరణ ప్రణాళిక అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్న వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైతే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, యూరియా సరఫరా పకడ్బందీగా జరిగేలా చూడాలని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, వైద్యులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని ఆయన ఆదేశించారు. వీబీజీ--రామ్‌జీ పథకం కింద చేపడుతున్న జలసిరి కార్యక్రమంలోని ఇంకుడు గుంతలు, పంటకుంటలు, ఇతర అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఎం. రవీందర్, ఎంపీడీవో ఐ. ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మంథని నియోజకవర్గ సమీక్ష సమావేశం



**మంథని, (సింగిడి) :** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గ సమీక్షసమావేశం బుధవారం నిర్వహించారు. మంథని అసెంబ్లీ ఇన్చార్జి జనగామ రవికుమార్ అధ్యక్షతన మంథని ప్రెస్ క్లబ్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎస్పీ జోన్ ఇన్‌చార్జి వరికిల్ల మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు నియోజకవర్గంలో సెక్టార్ కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. అలాగే అక్టోబర్ 9న నిర్వహించే బీఎస్పీ వ్యవస్థాపక నేత కాన్షీరాం వర్ధంతి సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి బాల కళ్యాణ్, పంజా పార్లమెంట్ ఇన్‌చార్జి కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ఇరికిల్ల రాజనర్సయ్య, జిల్లా కార్యదర్శి నక్క తిరుపతి, జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు, మంథని నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, ఉపాధ్యక్షుడు ఏట సంపత్, ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్, కార్యదర్శి కోటప్పర్తి చంద్రశేఖర్, రామగిరి మండల అధ్యక్షుడు వేణుకుంట్ల, ఇరుగురాల సదానందం, గజ్జల సురేష్, పేగ నరేష్, బూడిద గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టుని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

-బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి



**యైటింక్లయిన్ కాలనీ, (సింగిడి) :**
రాష్ట్రంలో ప్రముఖ జలవనరుగా పేరొందిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ కనీస మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఓ.వి. రమేష్‌బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలకు తాగునీరు, సాగునీటిని అందిస్తున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడిగా నిలిచిందన్నారు. అలాంటి కీలక ప్రాజెక్టు వద్ద కనీస మౌలిక వసతులు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రతి ఏడాది వేలాది మంది పర్యాటకులు ప్రాజెక్టును సందర్శించేందుకు వస్తున్నప్పటికీ, సరైన రహదారి, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రాజెక్టు వద్ద విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బంది కూడా విద్యుత్ వెలుతురు లేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. నీటి వనరు మధ్యలో ఉన్నప్పటికీ తాగునీటి సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉండటంతో ఎల్లంపల్లి, ముర్మూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీల గుండా మట్టి రహదారిలో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రాజెక్టు వరకు నాణ్యమైన రహదారి నిర్మించి, స్పిల్‌వేతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆధునిక లైటింగ్ ఏర్పాటు చేస్తే గేట్లు ఎత్తిన సమయంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు మరింత సుందరంగా కనిపించడమే కాకుండా, రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునే అవకాశముందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమైన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద ప్రధాన రహదారి, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ అలంకరణ వంటి మౌలిక వసతులను అత్యవసరంగా కల్పించాలని ఇంజినీరింగ్ ఇన్ చీఫ్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షుడు బోడుకుంటి సుభాష్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ గౌడ్, జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, జక్కుల పద్మ, యేసులత, సిలారపు కళ్యాణ్, తరుణ్, నాగరాజు, సంతోష్, అరవింద్, తిరుపతి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలనపై సిపిఐ పోరు

-బందు మహేందర్ మండల కార్యదర్శి



**తొర్రూర్, (సింగిడి) :**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా 6 నుండి14వరకు సిపిఐ చేసే ప్రచార జాత 10,11 తొర్రూర్ మండల కేంద్రంలో జరిగే ప్రజాచైతన్య ప్రచార పాదయాత్ర ప్రారంభం కానున్నది తొర్రూర్ మండల కార్యదర్శిబందు మహేందర్ పిలుపునిచ్చారు. తొర్రూర్ మండల కేంద్రం లోని విశ్రాంతి భవనంలో పేరబోయిన కిరణ్ కుమార్అధ్యక్షతన జరిగిన తొర్రూరు మండల ముఖ్య నాయకుల సమావేశంలో బంధు మహేందర్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా బిజెపి పాలనలో దేశం మునుపెన్నడూ లేని విధంగా నిరుద్యోగిత పెరిగిందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నింటి సామాన్యుడికి పెను భారమైందని, మోదీ కార్పొరేట్ అనుకూల విధానాల వలన దేశ సంపద కేవలం గుప్పెడు మంది చేతిలో కేంద్రీకృతమై, చదిక శాతం ప్రజల దగ్గర కేవలం కొద్ది సంపద మాత్రమే ఉండడంతో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగిపోయి ఆకలి, దారిద్రం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రూపాయి విలువ పతనం కావడశీ, విదేశి మార్గ ద్రవ్య నిల్వలు పడిపోతున్న ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతున్నామని గొప్పలు చెప్పుకోవడం మోడీకి ఆనవాయితీగా మారిందని విమర్శించారు. లక్షలాది మంది రైతులు సుదీర్ఘ పోరాటాలు చేసిన కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ కల్పించాలని డిమాండ్ పరిష్కారం కాలేదని, పేదలకు విద్యా, వైద్యం అందని ద్రాక్షగా మారిందని, సంఘటిత రంగ కార్మికులకు పని భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాలు, నిరసనలు, ఆందోళనలతోనే నియంతత్వ విధానాల అవలంబిస్తున్నా మోదీ ప్రభుత్వ మెడలు వంచడానికి ఈనెల 6 నుండి 14 వరకు జరిగే దేశవ్యాప్త ప్రచార జాతాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ తొర్రూరు మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులుబూరుగు యాదగిరి, మందపురి శ్యాంసుందర్, వల్లపు వెంకన్న, అజ్మీర వీరన్న, పసుల యాకయ్య, కోటగిరి కృష్ణ మూర్తి. తదితరులు పాల్గొన్నారు

పెద్దగాని సోమన్న కుటుంబాన్ని

## పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, (సింగిడి) :**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దగాని సోమన్న తల్లి, ఆరో వార్డు కౌన్సిలర్ పెద్దగాని కళావతి అత్తమ్మ మరణించిన విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి హుటాహుటిన వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి పార్థివదేహానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని మెరుగు పరచాలి

విద్యారంగ సమస్యలు పరిష్కరించి
ప్రభుత్వ విద్యారంగాన్ని మెరుగు పరచాలి



**అమరచింత, (సింగిడి) :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ స్కూటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అమరచింత మండలం ఈర్లదిన్నె హై స్కూల్ ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్కూల్ ను సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్ గోపి మండల కార్యదర్శివర్గ సభ్యులు బి .వెంకటేష్ టీ. రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల ఎంత నిబద్ధతతో పని చేస్తుందో ప్రజలకు స్పష్టంగా కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రాథమిక పాఠశాలకి మూత్రశాలలు అవసరం ఉన్నవని విద్యార్థులకు టీచర్స్ కు ఇబ్బంది ఉన్న కూడా చదువులు కొనసాగించడం జరుగుతుదని వెంటనే జిల్లా కలెక్టర్ గౌరవ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి స్పందించి అమరచింత మండల విద్యారంగాని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధిలో సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకం





**యైటింక్లయిన్ కాలనీ, (సింగిడి) :**
తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ప్రతి ఉద్యోగి ఆచరణలో పెట్టి సంస్థాభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రగతికి కృషి చేయాలని సింగరేణి రామగుండం రీజియన్-2 ఏరియా జనరల్ మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ పిలుపునిచ్చారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం తొలి దశ నుంచి రాష్ట్ర సాధన వరకు ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని తెలంగాణకే అంకితం చేశారని అన్నారు. మలిదశ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గదర్శకుడిగా నిలిచిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి విశిష్ట స్థానాన్ని సంపాదించిందని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి కేటాయించిన లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేసి సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచాలని, అదే ఆచార్య జయశంకర్ సార్ కు ఘనమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అర్జీ-2 బ్రాంచి కార్యదర్శి గంధం సాంబశివరావు, అధికార ప్రతినిధి, పర్సనల్ హెచ్‌వోడీ సునీల్ ప్రసాద్, సీఎంఓఏఐ బ్రాంచి కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్, డీజీఎం (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్) వెంకటరామచంద్ర, సివిల్ ఎస్ఈ బాలరాజు, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ సునీత, ఐటీ మేనేజర్ అశ్విని, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో నాగ దుర్గ పూజలు...

ఆ కుర్ర హీరోతో కలిసి !



రాజు వెడ్స్ రాంబాయి సినిమా ఫేమ్ అఖిల్ రాజు, ప్రముఖ జానపద డాన్సర్, నటి నాగదుర్గ కొమరవెల్లిలో సందడి చేశారు. సిద్ధిపేట జిల్లాలోని ప్రముఖ క్షేత్రమైన కొమరవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయాన్ని నాగ దుర్గ, అఖిల్ రాజ్ కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సినీ నటులు కావడంతో ఆలయ అర్చకులు కూడా వీరికి ఘన స్వాగతం పలికి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అటు కొమరవెల్లి కొండపై వెలసిన నాగదేవత గుడిని కూడా దర్శించుకొని పూజలు చేశారు. ఇక ఈ ఇద్దరు కలిసి కొమరవెల్లిలో మెరిసిన నేపథ్యంలో ఆసక్తి కర చర్చ మొదలైంది. ఇద్దరూ కలిసి ఎందుకు గుడికి వెళ్లారు ? ఇద్దరి మధ్య ఏం జరుగుతోంది ? అంటూ నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ఈ ఇద్దరి కాంబినేషన్ లో కొత్త సినిమా రాబో తుందని.. అందుకే కలిసి గుడికి వెళ్లినట్లు కొంతమంది ప్రచారం చేస్తున్నారు. కాగా నాగ దుర్గ ప్రస్తుతం ప్రియదర్శితో ఇడుపు కాయితం సినిమా చేస్తున్నారు.

singidinews@gmail.com

# మోహన్ లాల్ కుమార్తె విస్మయ

## తుడక్కం మూవీతో అరంగేట్రం



మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 6. 8 కోట్లు వసూలు చేసింది.

భారత్‌లో 1100ల థియేటర్‌లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ. 2. 55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ. 6. 63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



# ఇండస్ట్రీలో ఎదగాలంటే ..

## కెరీర్ పాఠాలు వెల్లడించిన రెజీనా

తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ బ్యూటీ రెజీనా కాసాండ్రా. ఇటీవల 'మరీచిక' అనే క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్‌తో ఆకట్టుకున్న ఈ భామ, త్వరలో 'సెక్షన్-108', చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.



తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రెజీనా, తన కెరీర్ తొలిరోజుల్లో అనుభవించిన కొన్ని విచిత్రమైన, మరచిపోలేని సంఘటనలను పంచుకున్నారు. తన మొదటి తెలుగు చిత్రం 'శివ మనసులో శ్రుతి' (2012) సమయానికి నటన గురించి, ఇండస్ట్రీ రూల్స్ గురించి తనకు ఏమీ తెలియదని రెజీనా చెప్పారు. "ఆ సమయంలో షూటింగ్ కోసం స్కూల్‌కు వారాల తరబడి సెలవులు పెట్టాల్సి వచ్చేది. నా పాఠాలు మిస్ కాకుండా మా అమ్మ సెట్‌లోనే కూర్చుని నా కోసం నోట్స్ రాసేది.

ప్రొడక్షన్ ఫుడ్ కాకుండా బయటి నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకోవచ్చని మేకప్ ఆర్టిస్ట్ చెప్పినా పర్వాలేదని అవే తినేదాన్ని" అని గుర్తుచేసుకున్నారు. అలాగే ఒకసారి రేడియో మిర్చి ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు సాధారణ సల్వార్, జీన్స్ వేసుకుని, తల కూడా సరిగ్గా ఆరబెట్టుకోకుండా వెళ్లానని, అక్కడ ఫోటోలు తీసి వెబ్‌సైట్‌లో పెట్టేసరికి చాలా డల్లుగా కనిపించానని నవ్వుతూ చెప్పారు. ఆ తర్వాతే ఒక నటిగా సొంత టీమ్‌ను, ఒక ప్రత్యేక ఇమేజ్‌ను ఏర్పాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో అర్థమైందని తెలిపారు. ఈ రోజుల్లో చూస్తున్న పర్సెప్షన్ ఇంజనీరింగ్ లాంటిది కాకపోయినా, మంచి పాత్రలు రావాలన్నా, కెరీర్‌లో ఎదగాలన్నా సమాజంలో మన గురించి ఒక మంచి ఇమేజ్ ఉండటం అవసరమని ఆ అనుభవాల ద్వారా తెలుసుకున్నానని రెజీనా వెల్లడించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

Prisha Singh

Regina



### రంభ, ఊర్వశి, మేనక

## ట్రైలర్ రిలీజ్...

## నవ్వులు పూయించిన అల్లరోడు

అల్లరి నరేష్.. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఓ మార్క్ హీరోగా ఎదిగాడు. కామెడీ కింగ్ గా ఎదిగిన అల్లరి నరేష్.. అప్పట్లో అందరిని కడుపుబ్బా నవ్వించేవాడు. ఈ మధ్యకాలంలో రూట్ మార్చిన నరేష్... సెంటిమెంట్ మూవీలతో కూడా అందరికీ కన్నీళ్లు తెప్పిస్తున్నాడు. ఇలా రెండు యాంగిల్స్ లో దూసుకు వెళ్తున్న అల్లరోడు... మళ్లీ జనాలను కడుపుబ్బా నవ్వించేందుకు సిద్ధమయ్యాడు. అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా సినిమా 'రంభ, ఊర్వశి, మేనక'. చంద్రమోహన్ చింతాడ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో ఏకంగా ముగ్గురు హీరోయిన్లు సందడి చేయనున్నారు. వచ్చే నెలలో రిలీజ్ కాబోతున్న ఈ సినిమా టీజర్ ను తాజాగా రిలీజ్ చేసింది చిత్రం బృందం. ఇందులో అల్లరి నరేష్ చేసిన కామెడీ అందరినీ ఆకట్టుకుంది. హీరోకు చిన్నతనంలో ఓ ప్రత్యేకమైన పుస్తకం దొరుకుతుంది. అందులో సూచించిన విధంగా ముగ్గు వేసి, 'రంభ, ఊర్వశి, మేనక' లను పూజిస్తే.. వారు భూలోకానికి వచ్చి కోరుకున్న కోరికలు నెరవేరుస్తారని అతడికి తెలుస్తుంది. ఈ క్రమంలో ఆ ముగ్గురిని నరేష్ భూలోకానికి తీసుకువస్తాడా ? తీసుకు వస్తే అతనికి ఎలాంటి సమస్యలు తలెత్తుతాయి? ఈ క్రమంలో జరిగే ఫన్నీ సన్నివేశాలు టీజర్ లో సోది లేకుండా చూపించేశారు. మొత్తానికి ఈ టీజర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఈ టీజర్ ప్రకారం రంభ పాత్రలో రాశి సింగ్, ఊర్వశి గా విష్ణు ప్రియ, మేనకగా ప్రిషా సింగ్ మెరిశారు. ఇది ఇలా ఉండగా సెప్టెంబర్ 4వ తేదీన ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది.



సినిమా సింగిడి
Cinma Singidi

బుధవారం
12-8-2026

Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090